అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 5-7-2023 సమగ్ర తెలుగు దినపత్రిక www.navatelangana.com

సంపుటి : 9 సంచిక : 185 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 12 పేజీలు వెల : 6.50



పీడిత వర్గాల పక్షాన పోరాడటమే

అల్లూరికి నిజమైన నివాళి

- రాబోయే తరాలకు ఆయన ఓ స్ఫూర్తి : 125వ జయంతి ముగింపు వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- త్యాగానికి మారు పేరు : గవర్నర్ తమిళిసై
- గడ్డిపరకలను గడ్డపారలుగా మార్చారు : సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

పీడిత వర్గాల హక్కుల కోసం, వారి పక్షాన పోరాడటమే స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజుకు మనమిచ్చే నిజమైన నివాళి అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మంగళవారం హైదరాబాద్ లో క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు 125వ జయంతోత్సవ ముగింపు వేడుకల్లో ...11లో

వాణిజ్య గ్యాస్‌పై బాదుడు



- రెండు నెలలు తగ్గించి.. ఇపుడు రూ.7 పెంపు
- హైదరాబాద్‌లో ప్రస్తుత ధర..రూ.2325

వివరాలు 11లో..

కాంపిటేటివ్ అథారిటీ సీట్లన్నీ తెలంగాణ విద్యార్థులకే

- స్టేట్ మెడికల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్‌కు సవరణ
- ఉత్తర్వులు జారిచేసిన రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 11లో..

కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

4 లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలి

- జీపు జాతా ప్రారంభోత్సవంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో కార్మికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నా వారికి కనీస వేతనాలు అమలు కావడం లేదని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య అన్నారు. షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు సవరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన జీపుజాతాను.. రంగారెడ్డి జిల్లా కాటేదాన్ చౌరస్తాలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య జెండా ఊపి మంగళవారం ప్రారంభించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో రాష్ట్ర బృందం ఈ జీపుజాతాకు నాయకత్వం వహిస్తోంది. కాటేదాన్ నుంచి కొత్తూరు, షాద్‌నగర్ మీదుగా తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల వరకు మొదటి రోజు జీపుజాతా కొనసాగింది. ఈ సందర్భంగా కాటేదాన్‌లో నిర్వహించిన సభలో వీరయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు 15 ఏండ్ల నుంచి వేతనాలు సవరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఐదేండ్లకోకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా చట్టబద్ధంగా ప్రభుత్వం వేతనాలు సవరించాల్సి ఉన్నా.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం పెంచకపోవడం బాధాకరం అన్నారు. 2021 జూన్‌లో ఐదు రంగాలకు కనీస వేతనం రూ.18వేలు నిర్ణయించినా ఉన్నత అధికారులు ఇచ్చిన ఫైనల్ నోటిఫికేషన్లను కూడా యాజమాన్యాల ఒత్తిడికి లొంగి గెజిట్ చేయకుండా ముఖ్యమంత్రి కార్యాలయం అడ్డుకుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు కనీస వేతన సలహా మండలి ఏర్పాటు చేసి కాలయాపన చేస్తుందే తప్పా కార్మికులకు ఎలాంటి న్యాయం చేయడం లేదన్నారు. కార్మికులు పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలనూ మోడీ ప్రభుత్వం ...11లో

బజార్న పడిన బీజేపీ





'శభాష్... మేరా చోటా భాయ్' అంటూ అనేక బహిరంగ సభల్లో భుజం చరిచిమరీ ప్రశంసించిన ప్రధాని మోడీ, కేంద్రమంత్రి అమిత్‌షాల ద్వయం ఈసారికి బండికి 'సారీ' చెప్పేసింది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి రాష్ట్రంలో పార్టీ సారధ్య బాధ్యతలు అప్పగించింది. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నమ్మకమైన మిత్రుడిగా పేరున్న కిషన్‌రెడ్డిని ఆ సీట్లో కూర్చోబెట్టడంపై రాష్ట్ర బీజేపీలో ముసలం ప్రారంభమైంది. పార్టీ సీనియర్లు బీజేపీ అధిష్టానం నిర్ణయంపై గుర్రుగా ఉన్నారు. కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో తెలంగాణలో అధికారంలోకి రావడం అనే అంశంపై బీజేపీ యూటర్న్ తీసుకున్నదనే ప్రచారం ప్రారంభమైంది. ఈ మార్పును గమనించిన బీజేపీ సీనియర్లు ఇప్పుడు పక్కచూపులు చూసేందుకు లైన్ క్లియర్ చేసుకుంటున్నట్టు ప్రచారం. పార్టీ అధిష్టానంపై ఇప్పటికే దుబ్బాక ఎమ్మెల్యే రఘునందనరావు ఫైర్ అయ్యారు. ఈటల రాజేందర్ సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయనకు పార్టీలో ఇచ్చిన పదవి కూడా 'జారిపోకుండా' పట్టుకునేందుకే అని ఆపార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. బండి హిందూ అతివాద 'ఓవర్ యాక్షనే' ఆయన కొంప ముంచిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికల నాటికి కమలంలో మరిన్ని కుదుపులు తప్పేలా లేవు!!

బండిని కాదని కిషన్‌రెడ్డికి అధ్యక్ష పీఠం

- నేతలు, కార్యకర్తలు పార్టీ వీడకుండా చూడటమే పెద్దటాస్క్
- బండిని తొలగించడంపై పార్టీ శ్రేణుల ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

అధికారం కోసం పార్టీల్లో చీలికలు తేవడం, సామదానదండోపాయాలతో భయపెట్టి నేతలను చేర్చుకోవటం ద్వారా ముందుకెళ్తున్న బీజేపీకి తెలంగాణలో మాత్రం గట్టి స్ట్రోక్ తగిలింది. నిర్మాణపరంగా తలెత్తిన లోపాలతో కమలం పువ్వు రెక్కలు రాలిపోవడం మొదలైంది. ఆధిపత్యపోరు రూపంలో పట్టిన చెదలు రానున్నకాలంలో దేశవ్యాప్తంగానూ విస్తరించే అవకాశముంది. ఒక్కోనాయకుడిది ఒక్కో మాట.. ఒకరిపై మరొకరు ఫిర్యాదులు..మీడియా సాక్షిగా ప్రత్యారోపణలతో ఆ పార్టీకి రాజకీయంగా ఉన్న పరువు కాస్తా పోతున్నది. తెలంగాణలో నేతలపోరుతో నాయకత్వంలో మార్పులు, చేర్పులకు మొగ్గుచూపిన జాతీయ నాయకత్వం తప్పులో కాలేసినట్టే కనిపిస్తున్నది. ఈటల రాజేందర్‌తో పాటు ఇతర వలస నేతలు హస్తం గూటికి చేరకుండా అడ్డుకట్ట వేసేందుకు వేసిన నాయకత్వ మార్పు ఎత్తుగడ కాస్తా బెడిసికొట్టే అవకాశాలున్నాయి. ఈ నిర్ణయంతో తెలంగాణలో ఆ పార్టీ మరింత బలహీనం కాబోతున్నదా? అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. సౌమ్యుడనే ముద్ర ఉన్న కిషన్‌రెడ్డిని అధ్యక్ష పీఠం మీద కూర్చోబెట్టినా అది ఆయనకు ముండ్ల పీఠంగా మారే సూచనలే కనిపిస్తున్నాయి. బండి సంజయ్‌ని కాపాడేందుకు ఆర్ఎస్ఎస్ ఎంత ప్రయత్నించినా త్రిమూర్తుల (మోడీ, అమిత్‌షా, నడ్డా) ముందు అది తేలిపోయింది. ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న బండి సంజయ్ రానున్న కాలంలో ...5లో



ఐ పాయే...

బండి సంజయ్‌ని పదవి నుంచి తప్పించడాన్ని ఆ పార్టీలోని మెజార్టీ కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. 'తెలంగాణలో బీజేపీ నడ్డి విరిచిన నడ్డా', 'బీజేపీ కొత్త అధ్యక్షుడు వచ్చిన వేళ బీఆర్ఎస్‌కు అభినందనలు', 'ఒక బీసీ పదవి పోయిన తర్వాత మీ కండ్లు చల్లబడ్డాయా?', 'ఐపాయే.. ఆ ఊపు ఉండదిక', 'గులాబీ ప్రభుత్వం పట్ల ఎన్నికల ముందు కమలం పువ్వు మరోమారు మానవత్వం ...5లో

బీజేపీలో జంపింగ్‌లకే అందలం

- ఏపీ, పంజాబ్ అధ్యక్షులు కాంగ్రెస్ వాళ్లే..



- బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన ఈటలకు తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మెన్ పదవి
- జాతీయ ఎగ్జిక్యూటివ్‌గా కాంగ్రెస్ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి
- తెలంగాణ అధ్యక్షుడిగా జి.కిషన్ రెడ్డి, ఏపీకి పురందేశ్వరి



వివరాలు 5లో..



ప్రభుత్వాలు స్పందించకుంటే ఉద్యమం ఉధృతం

వివరాలు 5లో..

పౌర సమాజం మద్దతివ్వాలి

- బీజేపీ విద్రోహంపై నిలదీయాలి : 'పోలవరం నిర్వాసితుల పోరు కేక' పాదయాత్ర ముగింపు ధర్నాలో వక్తలు

హైదరాబాద్‌కు మరో భారీ పెట్టుబడి

- రూ.330 కోట్లతో బయో మ్యానుఫ్యాక్చరింగ్ తయారీ యూనిట్



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ సంస్థ భారీ పెట్టుబడి పెట్టనుంది. రూ.330 కోట్లతో ప్రపంచ స్థాయి బయో మ్యానుఫ్యాక్చరింగ్ తయారీ యూనిట్‌ని ఏర్పాటు చేయాలని ఆరిజిన్ ఫార్మాస్యూటికల్ కంపెనీ నిర్ణయించింది. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ రంగంలో మరో భారీ ...11లో

దొడ్డి కొమురయ్య బలిదానం వృథా కాదు

ఆయన ఆశయ సాధనకు పాటుపడదాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మంత్రి జగదీశ్‌రెడ్డి

- రాష్ట్ర వ్యాప్తంగా దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి కార్యక్రమం



నవతెలంగాణ– విలేకరులు

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య బలిదానం వృథాకాదని, అతని ఆశయ సాధన కోసం పాటుపడుదామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన కృషి కొనియాడారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలోని పెద్దబండ ఎఫ్‌సీఐ ఫంక్షన్‌హాల్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ...11లో

లాభాల్లో లేం...నష్టాలు తగ్గిస్తున్నాం

జీతాల పెంపునకు సీఎం సానుకూలం

- త్వరలో నిర్ణయం
- 'ప్రగతి చక్రం వార్షిక పురస్కారాలు' కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్థన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) లాభాల్లో లేదనీ, నష్టాలను మాత్రమే తగ్గిస్తున్నామని ఆ సంస్థ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్థన్ అన్నారు. గతంలో రోజుకు రూ.8 కోట్ల నుంచి రూ.9 కోట్లు వచ్చే ఆదాయం ఇప్పుడు రూ.14 కోట్ల నుంచి రూ.15 కోట్లకు పెరిగిందని తెలిపారు. ఉద్యోగులకు ఏడు డీఏలు చెల్లించామనీ, ఇంకో డీఏ బకాయి ఉన్నదనీ, త్వరలో దాన్నీ ఇస్తామన్నారు. ఆర్టీసీ కార్మికులు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న విషయం తమకు తెలుసనీ, వారికి జీతాలు పెంచాల్సి ఉన్న విషయాన్ని మంత్రులు టీ హరీశ్‌రావు, కే తారకరామారావుతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారనీ, త్వరలో నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ ఒక్కటీ పూర్తయితే తమకు సంపూర్ణ తృప్తి లభిస్తుందని చెప్పారు. మంగళవారంనాడిక్కడి టీఎస్‌ఆర్టీసీ కళాభవనంలో 'ప్రగతి చక్రం వార్షిక పురస్కారాలు' పేరుతో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు అవార్డులు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమానికి బాజిరెడ్డి గోవర్థన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఆర్టీసీ సిబ్బంది కచ్చితంగా ఉంటారనీ, దీనివల్ల రాష్ట్రం మొత్తం తమ కుటుంబంలాగే కనిపిస్తుందని అన్నారు. ప్రయివేటు రవాణాకు ధీటుగా ఆర్టీసీ పనిచేస్తున్నదని తెలిపారు. పోటీ వద్దంటూ ప్రయివేటు ఆపరేటర్లు తనవద్దకు వచ్చి చెప్తుంటారనీ, కానీ రాష్ట్రంలో విద్య వైద్యరంగాల్లో ఎలాగైతే ప్రయివేటుతో పడుతున్నామో అలాగే ప్రజారవాణాలో కూడా పోటీ ఉండాలని తాము భావిస్తామన్నారు. దానికోసం కొత్త బస్సులు కొంటున్నామనీ, బస్టాండ్లను ఆధునీకరిస్తున్నామనీ చెప్పారు. ప్రస్తుతం రూ.37 కోట్లతో నిర్మల్ బస్టాండు, రూ.80 కోట్లతో వరంగల్ బస్టాండ్లలో షాపింగ్ కాంప్లెక్సులు నిర్మిస్తూ అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. తమిళనాడులోని అరుణాచలం గిరి ప్రదక్షిణ ప్రత్యేక బస్సులకు అనూహ్య స్పందన లభించిందనీ, ఇదే తరహాలో మహారాష్ట్రలోని పండరీపూర్, తుల్జాపూర్ యాత్రా స్థలాలకు కూడా పర్యాటక టూర్ ప్యాకేజీలు నడపాలని సూచించారు. టీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.2వేల కోట్లు ఉన్న సంస్థ నష్టాలను రూ.600 కోట్లకు తగ్గించామన్నారు. ఇది కచ్చితంగా సంస్థ ఉద్యోగులు, అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగు లు రకరకాల ఛాలెంజ్‌లు స్వీకరించి, విజేతలుగా నిలిచారని కొనియాడారు. దేశంలోనే టీఎస్‌ఆర్టీసీ ఉత్తమ ప్రజా రవాణా సంస్థగా పనిచేస్తున్నదనీ, ఉద్యోగుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో రోజూ 1,500 మంది ఔట్ పేషెంట్లకు సేవలు అందిస్తూ, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా మార్చామని తెలిపారు. సంస్థ స్వావలంబన స్థితికి వెళ్తున్నదనీ, భవిష్యత్‌లోనూ దీన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. రోల్ ఆఫ్ హానర్, ఎక్స్‌ట్రామైల్, ఇన్నోవేషన్, బెస్ట్ ఎంప్లాయ్, ఉత్తమ డిపో, ఉత్తమ రీజియన్ వంటి వివిధ కేటగిరీల కింద 573 మందికి అవార్డులు అందచేశారు. అవార్డు గ్రహీతల్లో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, హెల్పర్లు, శ్రామిక్‌లు, సూపర్‌వైజర్లు, డిపో మేనేజర్లు, డిప్యూటీ, రీజినల్ మేనేజర్లు ఉన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన డిపోలకు నగదు ప్రోత్సాహకాలను అంద చేశారు. కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్, జాయింట్ డైరెక్టర్ (వి అండ్ ఎస్) సంగ్రామ్ సింగ్ జి.పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, వినోద్ పాల్గొన్నారు.



37వ సెయిలింగ్ పోటీలు షురూ

జెండా ఊపి ప్రారంభించిన లెఫ్టినెంట్ జనరల్ జేఎస్ సిడాన





నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 37వ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ సెయిలింగ్‌క్లబ్‌లో ఈఎంఈ సెయిలింగ్ అసోషియేషన్(ఈఎంఈఎస్‌ఏ), లేజర్ క్లాస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలను మంగళవారం లెఫ్టినెంట్ జనరల్, లేజర్ క్లాస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ జేఎస్ సిడాన జెండాఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెయిలింగ్ పోటీలకు హైదరాబాద్ ముఖ్య కేంద్రంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 89.మంది అను భవజ్ఞులైన సీనియర్ సెయిలర్స్ పాల్గొంటున్నారని, ఆ క్రమంలో కలర్‌ఫుల్ బోట్లతో హుస్సేన్‌సాగర్ కనువిందు చేయనుందన్నారు. ఈ పోటీలు ఈనెల 9 వరకు జరగను న్నాయని చెప్పారు. తెలంగాణ స్పోర్ట్స్ అసోసియేషన్ ఇలాం టి ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో పాల్గొనేవిధంగా యువతను ప్రోత్సహిస్తున్నదని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొనేందుకు హుస్సేన్‌సాగర్ సెయిలింగ్ క్లబ్ ఒక వేదిక అని అన్నారు. ఏసియన్ గేమ్స్‌కు నేషనల్ లేజర్ ఛాంపియన్‌షిప్ ఈవెంట్ ట్రయిల్ లాంటిదన్నారు. ఈ పోటీల్లో 11క్లబ్‌లకు సంబంధించిన సెయిలర్స్ తమ పేర్లను నమోదు చేసుకున్నారని, 11 మంది మహిళలు, 17 మంది తెలంగాణ సెయిలర్స్ ఉన్నారని తెలిపారు. 72ఏండ్ల సెయిలర్ మురళీకానూరి కూడా పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. ఈ పోటీలకు యాచింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (వైఏఐ) గుర్తింపు కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్ అధ్యక్షులు రఘురామ్‌రెడ్డి, మేజర్ జనరల్ అజయ్‌శర్మ, అధికారులు పాల్గొన్నారు.

మా సమస్యలను పరిష్కరించండి

ఎస్టీవోల ద్వారా సీఎస్‌కు పెన్షనర్ల వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమస్యలు పరిష్కరించాలంటూ ఉప ఖజానాధికారి (ఎస్టీవో)ని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ల అసోసియేషన్ (టీఏపీఆర్‌పీఏ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని అన్ని ఎస్టీవో కార్యాలయాధిపతుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కు వినతి పత్రాన్ని పంపించారు. మంగళవారం హైదరాబాద్ లోని మోతీగల్లీలో టీఏపీఆర్‌పీఏ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనను నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి క్రిష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతినెల మొదటి తేదీనే పెన్షన్లు చెల్లించాలనీ, ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను బ్యాంకు ఖాతాలకు జమచేయాలని డిమాండ్ చేశారు. వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ)ని నియమించాలనీ, ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఈహెచ్ఎస్ కార్డులు అన్ని కార్పొరేట్, ప్రయివేటు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో చెల్లుబాటయ్యేలా నగదు రహిత వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఏపీఆర్‌పీఏ నాయకులు ఎం నరహరి, నీలం రమేశ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 చోట్ల మంగళవారం నిరసన ప్రదర్శనలను నిర్వహించి ఎస్టీవో, ఎంఆర్‌వోల ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రాలను సమర్పించారు.



పొంగులేటితో రాజగోపాల్‌రెడ్డి భేటీ

- తాజా పరిణామాలపై చర్చ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీజేపీలో మార్పులు, చేర్పుల నేపథ్యంలో ఆ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డితో భేటీ అయ్యారు. మంగళవారం హైదరా బాద్ లోని పొంగులేటి నివాసంలో ఆయన్ను రాజగోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. కాంగ్రెస్‌లో చేరికపై పొంగులేటితో రాజగోపాల్ రెడ్డి సంప్రదింపులు జరిపారని సమాచారం. ఇప్పటికే రాజగోపాల్ రెడ్డిని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన విషయం తెలిసిందే. దీంతో రాజగోపాల్ సొంతగూటికి చేరబోతున్నారా? అనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. కమలం పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలతో ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

అందరికీ ధన్యవాదాలు.. బాధపెడితే క్షమించండి

ట్వీట్ చేసిన ఎంపీ బండి సంజయ్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'అధ్యక్ష పదవిలో ఉన్న సమయంలో ఎవరినైనా బాధపెడితే క్షమించండి. సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. అధ్యక్షులుగా నియమితులైన కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డికి అభినందనలు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాను' అని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ట్వీట్ చేశారు. సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు ఎంపీగా, రాష్ట్ర అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్‌షా, జేపీ నడ్డాలకు కృతజ్ఞతలు తెలిపారు.

హైకమాండ్ అంచనాలను అందుకున్నానని తాను భావిస్తున్నానన్నారు. కార్యకర్తలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కిషన్‌రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు బండి సంజయ్ సేవలను జాతీయ నాయకత్వం ఉపయోగించుకోవాలని చూస్తున్నదని ప్రచారం జరుగుతున్నది.

కారును బీజేపీ కార్యాలయానికి పంపిన బండి

రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో తాను వాడిన ఫార్చ్యూనర్ కారును బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బండి సంజయ్ పంపించారు. తనకు రాష్ట్ర కార్యాలయంలో కేటాయించిన ఛాంబర్‌ను ఖాళీ చేసి ఆఫీస్ కార్యదర్శికి అప్పగించారు.

కాంగ్రెస్‌లో విలీనమే సరా?

అంతర్మథనంలో పార్టీ శ్రేణులు

- కాంగ్రెస్‌లో ఇమడలేమన్న అనుమానాలు
- ఏ దిక్కుకు వెళ్లాల్నో తెలియని దైన్యం
- ఇన్నేండ్ల శ్రమంతా వృథానేనా?అంటూ అసహనం
- రెండు నెల్లుగా విలీన తంతు నడుస్తుందని గుసగుసలు
- షర్మిల తెలంగాణలోనా? ఆంధ్రలోనా?



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వైఎస్‌ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల తమ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయబోతున్నారా?ఇందుకు ఆ పార్టీ రెండో శ్రేణి నేతలంతా సుముఖంగా ఉన్నారా? రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాల్లో పోటీచేయించాలన్నా తగిన అభ్యర్థులు దొరికే పరిస్థితి లేనప్పుడు ఆ పార్టీని నడిపించడం సాధ్యమా? షర్మిలమ్మ వన్‌మెన్ షోతో ఆ పార్టీ మనుగడ ఎంత కాలం ఉంటుంది? ఇత్యాది ప్రశ్నలు ఆ పార్టీ శ్రేణుల్లో వెల్లువెత్తుతున్నాయి. మరి కొందరు పార్టీని నడపడమంటే ఆశామాషి కాదు సుమీ అంటూ..వైఎస్ ఆశయాలు నెరవేరాలంటే.. విలీనమే కరెక్టు అంటూ కుండబద్దలు కొడుతున్నారు. మరో వైపు రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. దీంతో ఆయా పార్టీల్లోని నేతలు అటునుంచి ఇటు..ఇటు నుంచి అటు దూకుతున్నారు. నిన్న వైరి వర్గంగా ఉన్నవారు..నేడు ఆలింగనాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో షర్మిల నేతృత్వంలోని వైఎస్‌ఆర్‌టీపీ దారెటు? అంటూ నెల రోజులుగా విస్తృతంగా చర్చ సాగుతున్న విషయం తెలిసిందే.

షర్మిల ఎక్కడంటూ చర్చ..

పరిస్థితులు మారినప్పుడు వారు వీరవుతారు, వీరు వారవుతారన్నట్టు షర్మిల పార్టీ పరిస్థితి కనిపిస్తున్నది. విలీనమైతే షర్మిల తెలంగాణలోనా? ఆంధ్రలోనా? అంటూ ముమ్మరంగా చర్చ సాగుతోంది. ముందు విలీనమైన తర్వాత...వైఎస్‌ఆర్ కూతురుగా పార్టీకి ఎక్కడ అవసరముంటే అక్కడ పనిచేస్తారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. తెలంగాణలో అధికారంలోకి రాబోయేది వైఎస్సార్‌టీపీయేననీ, సీఎం కాబోయేది కూడా తానేనని షర్మిల పలుమార్లు బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఇతర పార్టీల లీడర్లు తమకు అక్కర్లేదనీ, తామే నాయకులను సృష్టించుకుంటామని ప్రస్తావించారు.



అయితే పార్టీలోనే గుర్తింపు ఉన్న నేతలెవరూ లేకపో వడంతో కేడర్ క్రమంగా తగ్గుతూ వస్తున్నది. పార్టీ ఇలాగే ఉంటే ఉనికికే ప్రమాదమని భావించినందునే ఆమె కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది. కర్నాటక ఫలితాలు సాకుగా అక్కడి కాంగ్రెస్ నేత డీకే శివ కుమార్‌తో నేరుగా భేటీ అయిందని ద్వితీయ శ్రేణి నేతలు చెవులు కొరుక్కుంటున్నారు.

పార్టీ శ్రేణుల్లో ఆందోళన..

వైఎస్‌ఆర్‌టీపీ ఏర్పాటు నుంచి ఆ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న వారూ ఉన్నారు. మధ్యలో వెళ్లిన, వచ్చిన వారూ ఉన్నారు. ముఖ్యంగా వైఎస్‌ఆర్ అభిమానులు కాంగ్రెస్ పార్టీని కాదని వైఎస్‌ఆర్ టీపీలో పని చేస్తున్న వారూ లేకపోలేదు. వీరంతా కాంగ్రెస్‌లో ఇమడగలరా? అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

మరి కొందరు పార్టీ నేతలైతే..'గుర్తింపు' గురించి ఆందోళన చెందుతున్నారు.మరి కొందరైతే.. ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాల్లో పార్టీని 'హస్తం'లో విలీనం చేయడం ఒక్కటే ఆమెకు దారిగా కనిపిస్తున్నదని చెబుతున్నారు. పార్టీకి సరైన కేడర్ లేకపోవడం, ఒంటరిగా ఎన్నికలకు వెళ్తే ఓట్లు పడవని, డిపాజిట్లు గల్లంతవు తాయనే భయంతో విలీనం వైపే ఆమె మొగ్గుచూపుతున్నట్టు తెలుస్తున్నది.

ఈ విషయంపై ఇప్పటికే కాంగ్రెస్ నేత కర్నాటక ఉపముఖ్యమంత్రి పార్టీ అధిష్టానంతో డీకే శివకుమార్‌తో జరిపిన చర్చలు పూర్తి కావొచ్చాయనీ, సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేవీపీ చేసిన వ్యాఖ్యలు కూడా ఇదే రూఢీ చేస్తున్నాయని ప్రజల్లో చర్చ జరుగుతోంది.

ఒంటరి పోరాటం..

తెలంగాణలో సంక్షేమ పాలన లేకుండా పోయిందని 2021 ఫిబ్రవరి 9న షర్మిల వైఎస్సార్‌టీపీని స్థాపించారు. నాటి నుండి రెండేండ్లుగా ఒంటరిగానే పోరాడుతున్నారు. నిరుద్యోగుల ఆత్మహత్యలు మొదలు, టీఎస్‌పీఎస్ పేపరు లీకేజీల వరకు, పాదయాత్రలు, ధర్నాలు, దీక్షలు ఇలా అనేక రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో కేసులు, అరెస్టులను ఎదుర్కొంది. రాష్ట్రంలో రాజన్న రాజ్య స్థాపనే లక్ష్యంగా ప్రచారం సాగించింది. కానీ.. ఇప్పుడు ఒక్కసారిగా విలీన వార్తలు లీకులవ్వటంతో ఎవరికి తోచిన రీతిలో వారు విశ్లేషించుకుంటున్నారు. వైఎస్‌ఆర్ సంక్షేమ పాలన్ను కాంగ్రెస్ ద్వారానే సాధ్యమని ఆమె భావించి ఉంటారని ముక్తాయించుకుంటున్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధంకండి

- వర్సిటీల నిర్వహణలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కృషి కీలకం: సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- ఓయూ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సదస్సు



నవతెలంగాణ- ఓయూ

యూనివర్సిటీలలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ న్యూ సెమినార్ హాల్లో మంగళవారం ఓయూ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో పాలడుగు భాస్కర్ మాట్లాడారు. రాష్ట్రంలో 18 యూనివర్సిటీలలో సుమారు పదివేల మంది సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. విశ్వవిద్యాలయాల కార్యకలాపాల నిర్వహణలో సిబ్బంది కృషి చాలా కీలకమని రాష్ట్ర ప్రభుత్వం అనేకసార్లు ప్రశంసించింది కానీ వారి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు చేయలేదన్నారు. ఇప్పటికైనా హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు, ఉద్యోగులు అందరూ ఐక్యంగా పోరాడితే మన హక్కులు సాధించుకోవచ్చని సూచించారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జులై 7న ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్జీవో అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. యూనివర్సిటీలో ఉన్న కార్మికులందరం ఐక్యంగా పోరాడాలని, మీ పోరాటాలకి ఎన్జీవో ఆర్గనైజేషన్ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు.

ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జె.వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్రం వచ్చి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా కార్మికులను ఇప్పటికీ పర్మినెంట్ చేయకపోవడం దుర్మార్గం అన్నారు. ఓయూ కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ.. యూనివర్సిటీలలో కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలలో ఏజెన్సీల ద్వారా అవుట్‌సోర్సింగ్ కార్మికుల నియామకాలు జరిపి వారి వేతనాలలో కోత విధిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. కార్మికులకు బస్ పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయిన సిబ్బందికి రూ. 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని కోరారు. ఈ సదస్సులో కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ విట్టల్‌గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటయ్య, గోవింద్, టెక్నికల్ అధ్యక్షులు నాగరాజు, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శివశంకర్, ఓయూ కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ జనరల్ సెక్రెటరీ సీతారాం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షులు అనసూయ, నాయకులు పుష్పలత, రాణి, మహేందర్ మక్బూడ్, యాదగిరి, సీతయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు మృతి

- భారత్ కళాశాలకు చెందిన విద్యార్థులుగా గుర్తింపు
- ఇబ్రహీంపట్నం రాయపోలు వద్ద ఘటన



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపోలు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు. ఇబ్రహీంపట్నం పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరుకు చెందిన ఎస్.నారాయణరెడ్డి (19), లంగర్ హౌస్ డిఫెన్స్ కాలనీకి చెందిన ఈ.భాను ప్రసాద్ (19), హస్తినాపూర్‌కు చెందిన కె.నవీన్(19) ముగ్గురు విద్యార్థులు ఇబ్రహీంపట్నం సమీపంలోని భారత్ ఇంజినీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. వీరు ముగ్గురూ ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోలు నుంచి ఇబ్రహీంపట్నం వైపు బైకుపై వస్తున్నారు. కాగా ఇబ్రహీంపట్నం నుంచి రాయపోలు వైపు వెళ్తున్న ఓ కారు.. జనహర్ష దాటిన తర్వాత హెచ్‌పీ పెట్రోల్ పంప్ వద్దకు రాగానే కారు, బైక్ ఒక్కసారిగా ఢీకొన్నాయి. కారు, బైక్ ఇరువురూ అతివేగంతో ఉండటంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను ఇబ్రహీంపట్నం ఆస్పత్రికి తరలించారు. కారులో రెండు హెయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో కారులో ప్రయాణిస్తున్న వారికి పెను ప్రమాదం తప్పింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఇబ్రహీంపట్నం సీఐ రామకృష్ణ తెలిపారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

- సీఎం కేసీఆర్‌కు జూలకంటి లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామపంచాయతీల్లో వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావుకు మంగళవారం ఆయన లేఖ రాశారు.రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామపంచాయతీల్లో 50 వేల మంది సిబ్బంది పారిశుధ్యయ కార్మికులు, స్వీపర్లు పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లుగా వివిధ కేటగిరీల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. పంచాయతీల్లో జీవోనెంబర్ 51 ద్వారా మల్టీ పర్పస్ విధానాన్ని తెచ్చి కేటగిరీలను రద్దు చేసి నైపుణ్యం రకరకాల పనులు చేయించడం వల్ల కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారనీ, ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నష్టపోయిన కుటుంబాలకు కనీసం పరిహారమైనా ఇవ్వడం లేదని తెలిపారు. దీంతో కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

వంచా యతీలకు జనాభాను బట్టి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామనీ, కొత్త చట్టం రూపొందించి పటిష్టం చేస్తామని వేతనాలు పెంచి వారికి ప్రత్యేక తరహాలో నిర్ణయాత్మకమైన ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. జీవోనెంబర్ 60 ప్రకారం నిర్ణయించిన వేతనాలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. పంచాయతీల్లో పెరుగుతున్న జనా భాకు అనుగుణంగా కొత్త నియామకాలు చేసు కుంటూ పాత కార్మికుల వేతనాలే కొత్తవారికి పంపకాలు చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వానికి, అధికారులకు అనేక విజ్ఞప్తుల తర్వాత కూడా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గురువారం నుంచి సమ్మెలోకి వెళ్తున్నారని తెలిపారు.

కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకుని గ్రామాలను శుభ్రం చేసి అద్దంలా తీర్చిదిద్ది ప్రజల ఆరోగ్యాలను కాపాడు తుంటే ప్రభుత్వం వారిపట్ల వివక్షత చూపడం తగదని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

డిమాండ్లు...

- జీవోనెంబర్ 60 ప్రకారం నెలకు స్వీపర్లకు రూ.15,600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19,500 వేతనంగా నిర్ణయించాలి. లేదా పీఆర్సీ మినిమం బేసిక్‌పేను రూ.19 వేలు చెల్లించాలి. ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలివ్వాలి. సిబ్బందిని పర్మినెంట్ చేయాలి.
- జీవోనెంబర్ 51ని సవరించాలి. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి.
- పంచాయతీల్లో అవసరాన్ని బట్టి డీపీవో అనుమతి ప్రకారం కొత్త నియామకాలు చేసి, వేతనాలు పెంచాలి. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా, గ్రాట్యూటీ, వారాంతపు సెలవులు వంటి సౌకర్యాలు కల్పించాలి. గుర్తింపు కార్డులివ్వాలి. ఎనిమిది గంటల పనివిధానాన్ని అమలు చేయాలి.
- ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం రూ.10 లక్షలివ్వాలి. ఇన్సూరెన్స్ రూ.5 లక్షలతోపాటు ఒకరికి ఉద్యోగమివ్వాలి.
- అక్రమ తొలగింపులు ఆపాలి. యూనిఫారం, చెప్పులు, సబ్బులు, గ్లౌజులు, మాస్కులు తదితర సౌకర్యాలు కల్పించాలి.

సన్‌సిటీ వద్ద కారు బీభత్సం

- వాకింగ్‌కు వెళ్లిన తల్లీకూతురిని ఢీకొట్టిన కారు
- అక్కడికక్కడే ఇద్దరు మృతి
- మరో ఏడుగురికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ సన్‌సిటీ వద్ద కారు బీభత్సం సృష్టించింది. కారు డ్రైవర్ నిద్రమత్తులో అతివేగంగా డ్రైవ్ చేయడంతో మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లిన తల్లీకూతుళ్లను కారు బలంగా ఢీకొట్టింది. దాంతో వారు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. నార్సింగి ఎస్ఐ సతీష్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్షాకోట్‌లోని శాంతినగర్‌కు చెందిన తల్లీ కూతుళ్లు అనురాధ (48), మమత (26) ఇద్దరూ మంగళవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లారు. లంగర్‌హౌజ్ నుంచి ఆప్పా వైపు వెళ్తున్న కారు.. అప్పా రేడియల్ రోడ్డుపై టర్నింగ్ వద్ద అదుపు తప్పి వాకింగ్ చేస్తున్న తల్లీకూతుళ్లను ఢీకొట్టింది. ఈ ఘటనలో తల్లీకూతురు అక్కడికక్కడే మృతిచెందారు. ఏడుగురు గాయపడగా వారిని స్థానిక ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉండటంతో ఈ ఘటన జరిగినట్టు పోలీసులు గుర్తించారు. మృతుల్లో అనురాధ గృహిణి కాగా ఆమె కూతురు మమత బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. ఘటనా స్థలం నుంచి పరారైన కారు డ్రైవర్‌ను పోలీసులు సాయంత్రం పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మైదానాలు

మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, గంగుల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రాష్ట్రంలో క్రీడా మైదానాలను సిద్ధం చేస్తు న్నామని మంత్రులు వి శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో 1988 ఒలంపిక్స్ క్రీడల సందర్భంగా నిర్మించిన క్రీడా మైదానాలను పరిశీలించినట్టు వారు తెలిపారు. భవిష్యత్తులో ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్ లాంటి అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించేందుకు దేశానికి అవకాశం వస్తే ఆ క్రీడలను రాష్ట్రంలో నిర్వహించేందుకు మైదానాలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇక్కడి నుంచి దేశానికి ఎక్కువ మంది అంతర్జాతీయ క్రీడాకారులను అందించడమే లక్ష్యంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 17వేల గ్రామీణ క్రీడా ప్రాంగణాలను నిర్మించామని పేర్కొన్నారు. మహబూబ్ నగర్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం లాంటి పట్టణాల్లో అంతర్జాతీయ స్థాయి క్రీడా ప్రాంగణాలను నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించామని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో గోల్ఫ్ కోర్టు పేరుతో షామీర్ పెట్ లో 230 ఎకరాల భూమి లీజుకు తీసుకున్న సంస్థపై నిబంధనలు పాటించని కారణంగా న్యాయ పోరాటం చేసి లీజును రద్దు చేసి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రపంచంలోనే అత్యుత్తమ క్రీడా విధానాన్ని అమలు చేయబోతున్నామని తెలిపారు. ఈ పర్యటనలో తెలంగాణ పర్యాటక శాఖ ఎమ్‌డీ మనోహర్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ పాల్గొన్నారు.

గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలివ్వాలి

- ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలి : జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రజా సంఘాల ధర్నా, భారీ ర్యాలీ

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని, ఇండ్లు లేని వారికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక రాష్ట్ర నాయకులు సూడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం పేదలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అంతకు ముందు డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి కలెక్టరేట్ వరకు జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు.తీశారు. అనంతరం కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు ఎండీ అమ్జద్ పాషా అధ్యక్షతన జరిగిన ధర్నాలో సూడి కష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామన్న ప్రభుత్వ వాగ్దానం అమలుకు నోచుకోలేదన్నారు. సొంత ఇంటి స్థలం లేని నిరుపేదలు ప్రభుత్వంపై ఆశతో ఏండ్ల తరబడి ఎదురు చూసి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్నారని తెలిపారు.



రాష్ట్రంలో 65 కేంద్రాల్లో సుమారు లక్ష మందికి పైగా పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా పస్రాలో వందలాది మంది పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, వారికి ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు.. భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అధికార పార్టీ అండదండతో అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకునే నాథుడే లేడన్నారు.

కానీ పేదలు 100 గజాల స్థలం ఆక్రమిస్తే పోలీసులు వారి ఇండ్లను కూలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో భవిష్యత్తులో విస్తృత పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ధర్నాలో రైతు సంఘం జిల్లా నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ గఫూర్ పాషా, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఐద్వా జిల్లా నాయకులు కవిత, కారం రజిత, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొచ్చు సంజీవ, రత్నం ప్రవీణ్, గుడిసెవాసులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ వ్యతిరేకశక్తులను కేసీఆర్ విడదీసే ప్రయత్నం

- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయం
- ఒక్క ఎకరాకూ నీళ్లివ్వకుండా రూ.80వేలకోట్లు ఖర్చు
- ప్రజాభిమానం ముందు తోకముడిచారు
- జనగర్జన సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు : సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-ఖమ్మం

పాట్నాలో జరిగిన బీజేపీ వ్యతిరేక పార్టీల కూటమి సమావేశానికి వచ్చిన అఖిలేష్‌యాదవ్‌తో సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో విడిగా మంతనాలు జరుపుతూ ఐక్యమవుతున్న కూటమి పక్షాలను విడదీసే ప్రయత్నం చేస్తున్నారని సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఇలా బీజేపీకి మేలు చేయడానికి బీఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు వేసిన ప్రతి ఓటూ బీజేపీకే చెందుతుంది కాబట్టి ప్రజలు ఆలోచించాలని కోరారు. ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవనం)లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతున్నట్టు మూడు నెలల నుండే జిల్లా, మండల కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించినట్టు తెలిపారు. ఇది జిల్లా అధికార యంత్రాంగానికి కూడా తెలిసి కూడా ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవాలని, విశ్వ ప్రయత్నాలు చేశారన్నారు. అయినా ప్రజా అభిమానం ముందు వారి ప్రయత్నాలు విఫలం చెందాయని తెలిపారు. తండోపతండాలుగా ప్రజలు హాజరై సభను విజయవంతం చేశారన్నారు. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా అదనంగా ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రచార ఆర్భాటాలతో 45 లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాగ్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టు విధానాలను తప్పు పట్టిందని గుర్తుచేశారు. ఒక్క ఎకరానికి నీరు ఇవ్వకుండా రూ.80 వేల కోట్లు ఖర్చు పెట్టామని చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ నీళ్ళ కోసం అయితే రాష్ట్రం తెచ్చుకున్నామో ఆ నీళ్ల రాకుండా చేస్తున్నారని అన్నారు. అనంతరం ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ మడుపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్కను ఘనంగా సన్మానించారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, వడ్డే నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు దాసరి దానియల్, పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కన్వీనర్ బుల్లెట్ బాబు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య పాల్గొన్నారు.



పాత వాటర్ బాటిల్ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం

- మైలార్‌దేవ్‌పల్లి పరిధిలో ఘటన



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాత వాటర్ బాటిల్ గోదాంలో సోమవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అర్ధరాత్రి దాటిన తర్వాత టాటానగర్‌లోని ప్లాస్టిక్ వాటర్ బాటిల్ గోదాంలో నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయి. గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. ఆ గోదాంలో ప్లాస్టిక్ పెద్ద ఎత్తున నిల్వ ఉండటంతో భారీగా మంటలు ఎగిసిపడి పక్క గోదాంకి వ్యాపించాయి. ఆ ప్రాంతం మొత్తం దట్టమైన పొగలు వ్యాపించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఐదు ఫైర్ ఇంజన్లు నాలుగు గంటలు తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. ప్రమాద సమయంలో గోదాంలో కార్మికులు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం సంభవించిందని యాజమాని పోలీసులకు తెలిపారు. ఈ ఘటనకు షార్ట్ సర్క్యూట్ కారణమని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సంపాదకీయం

బీజేపీ బండారం

'మేడిపండుచూడు మేలిమై ఉండు... పొట్టవిప్పిచూడు పురుగులుండు' అనే నానుడి రాష్ట్ర బీజేపీకి సరిగ్గా సరిపోతుంది. శుద్ధపుష్పంగా భావించే ఆ పార్టీ బురద బండారం బట్టబయలైంది. ఒక్కొక్కటిగా అసంతృప్త గళాలు విచ్చుకుంటున్నాయి. ఎన్నికల

> ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి బదులు, నేతలకు పదవుల పంపకాలు చేస్తే సరిపోతుందని భావించిన 'మోషా'లకు ఇప్పుడు తెలంగాణ పార్టీలో నెలకొన్న పరిణామాలు దిమ్మె తిరిగేలా చేస్తున్నాయి. త్వరలో జరగనున్న ప్రధాని రాష్ట్ర పర్యటన నేపథ్యంలో, ఆ పార్టీలోని గొడవలు అగ్రనాయకత్వానికి సవాలే. రాజకీయాలు ప్రజలకోసమే గానీ, పదవులు కోసం కాదు. కాకూడదు. ఇప్పుడు తెలంగాణలో తాను తవ్విన గోతిలో తానే పడుతుండటం బీజేపీ వక్ర బుద్ధికి, కుత్సిత రాజకీయాలకు తార్కాణం.

వాతావరణం దగ్గర పడుతున్న కొద్దీ ఆ పార్టీపై మబ్బులు కమ్ముకుంటున్నాయి. లుకలుకల తెప్పలు తరుముకొస్తున్నాయి. చివరకు ఆ పార్టీ అధ్యక్షుడినే తొలగించాల్సిన పరిస్థితి తెచ్చాయి. ఉన్న ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలది తలోదారి. పదవుల కోసం వెంపర్లాట. ముఠాల పోరు, ట్వీట్ల వార్ నడుస్తున్నది. తాజా పరిణామాలే ఇందుకు సాక్ష్యం. నివురు గప్పిన నిప్పులా ఉన్న అసంతృప్తి కాస్తా, ఎమ్మెల్యే రఘునందన్‌రావు రూపంలో పెల్లుబుకింది. 'దుబ్బాకలో గెలుపు నా స్వయం కృషే తప్ప, కమలానిది కాదనడంతోనే' బీజేపీ డొల్లతనం తేటతెల్లమైంది. అలాగే పార్టీ గురించి ఉన్నది ఉన్నట్టు కక్కేశాడాయన. బండి సంజయ్ అవినీతిపరుడనీ, తన కులమే తన ఎదుగుదలకు పెద్ద అడ్డంకి అంటూ చెప్పుకొచ్చాడు. భార్య పుస్తెలతాడమ్మి నామినేషన్ వేసిన బండికి, వందల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలంటూ ప్రశ్నించడం కూడా ఊరువాడా కోడై కూస్తున్నది. ఇకపోతే ఆ పార్టీ అగ్రనేతలు అమిత్‌షా, నడ్డాతోపాటు ఇతర నేతలపైనా ప్రధాని మోడీ కోర్టులో వకాల్తా వేస్తానని విరుచుకు పడటం గమనార్హం. ఇది ఆ పార్టీలోని అంతర్గత కుమ్ములాటలను కండ్లకు కట్టింది. మరి దీనిపై కమలనాథులు 'చింతన్‌బైటక్' చేస్తారో ? లేదో ? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సారథ్య బాధ్యతలు అప్పగించినా, ఆయనా అసంతృప్తితోనే అంగీకరించాడని వార్తలు. తమది క్రమశిక్షణ గల పార్టీ అంటూ గొప్పలు చెప్పుకునే బీజేపీ, తాజా ఘటనలతో ఇరుకున పడుతున్నది. ఇక కాంట్రాక్టులు, పదవుల ఆశతో కాషాయ కండువా కప్పుకున్న ఇతర పార్టీ నేతలంతా తిరుగు ప్రయాణానికి మూటాముల్లే సర్దేస్తున్నారు. తొలి నుంచీ ఈటల బీజేపీలోకి రావడం బండికి ససేమిరా ఇష్టం లేదు. అసంతృప్తితో ఆయన చేసిన ఢిల్లీ టూర్లు, ఆయనకు ఎన్నికల నిర్వహణ అధ్యక్ష పదవీ వచ్చేలా చేయడమేగాక బండి కొంపకు నిప్పుపెట్టాయి. కర్నాటక ఎన్నికలకు ముందు నుంచే రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ పడిపోతున్నదనే సంగతిని కేంద్ర నిఘా సంస్థ ఎప్పుడో హెచ్చరించిదట. మతమనే ఇంధనంతో మంటకాచుకోవడమే తప్ప, రాష్ట్రానికి బీజేపీ ఏం వెలగబెట్టిందో ఇప్పటికీ చెప్పలేకపోతున్నారు.

సాగునీటి ప్రాజెక్టులకు నిధులిమ్మంటే పక్కనున్న కర్నాటక, మహారాష్ట్రతోపాటు గుజరాత్‌కు తప్ప మరే రాష్ట్రం కేంద్రానికి గుర్తేరాదు. పేదల ఉపాధి నిధులను రూ. 85 వేల కోట్ల నుంచి రూ 35 వేల కోట్లకు తగ్గించిన ఘనత బీజేపీది. ఇప్పుడు ఆయా రాష్ట్రాల్లో ఇతర పార్టీలను చీలుస్తూ దుష్ట రాజకీయాలు చేస్తున్నది. సుపరిపాలన, సుస్థిర ప్రభుత్వాలంటూ గప్పాలు కొడుతూ కాంగ్రెస్ మాదిరిగానే తరచూ ముఖ్యమంత్రులను మార్చడం, ఆయా రాష్ట్రాల అధ్యక్షులను ఇంటికి పంపడం చేస్తూనే ఉంది. అధికారమే పరమావధిగా దుశ్చర్యలన్నీ చేస్తూనే, కార్పొరేట్ల అడుగులకు మడుగులొత్తుతున్నది.

కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి, రెచ్చగొట్టి పబ్బం గడుపుకునేందుకు బీజేపీ చేసే కుట్రలు, కుతంత్రాలు అన్నీ ఇన్నీ కావు. రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకునే ప్రయత్నంలో విలువల వలువలూడగొడుతున్నది. ఆయా రాజకీయ పార్టీల నేతలకు వలవేయడం, ఆనక పట్టించుకోకపోవడమే ఆపార్టీ నైజం. దాన్నే విధానంగా పాటిస్తూ సాగుతున్నది. కలహాల కమలంలో ఇప్పుడు జరుగుతున్న గొడవలు ఆ పార్టీ సంస్కృతిని తెలియజేస్తున్నవి. కాగా పొంగులేటి, జూపల్లిని లాగి తమ గంపకింద కమ్మేసుకుందామనుకున్న ఆ పార్టీ ఆశలు అడియాశలే అయ్యాయి. ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి బదులు, నేతలకు పదవుల పంపకాలు చేస్తే సరిపోతుందని భావించిన 'మోషా'లకు ఇప్పుడు తెలంగాణ పార్టీలో నెలకొన్న పరిణామాలు దిమ్మె తిరిగేలా చేస్తున్నాయి. త్వరలో జరగనున్న ప్రధాని రాష్ట్ర పర్యటన నేపథ్యంలో, ఆ పార్టీలోని గొడవలు అగ్రనాయకత్వానికి సవాలే. రాజకీయాలు ప్రజలకోసమే గానీ, పదవులు కోసం కాదు. కాకూడదు. ఇప్పుడు తెలంగాణలో తాను తవ్విన గోతిలో తానే పడుతుండటం బీజేపీ వక్ర బుద్ధికి, కుత్సిత రాజకీయాలకు తార్కాణం.



పీక్ డిమాండ్ పేరుతో 'కరెంట్ షాక్'!

బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలెవరినీ వదిలేలా లేదు. భారాల మీద భారాలు వేస్తూనే ఉన్నది. తాజాగా విద్యుత్ చార్జీల బాదుడుకు రంగం సిద్ధం చేసుకుంది. పీక్ డిమాండ్ పేరుతో అధిక చార్జీల జీఓ అమలుకు ఆదేశాలు జారీచేసింది. దీన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నది. అయితే ఇప్పటికే కేంద్రం తీసుకున్న నిర్ణయాలతో ప్రజలు నానాయాతన పడుతున్నారు. ఉదాహరణకు పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలు వల్ల అనేక కష్టనష్టాలు సంభవించాయి. ఇవి చాలవన్నట్టుగా విద్యుత్ చార్జీలు పెంచి కార్పొరేట్ శక్తులకు కడుపునింపే ప్రయత్నం శరవేగంగా అమలు చేస్తున్నది. ప్రతిరోజూ ఉదయం 6గంటల నుండి 10గంటల సమయంలో విద్యుత్తు చాలామందికి వినియోగిస్తారు. ఎందుకంటే ఆఫీసులకు, పాఠశాలలకు వెళ్లే సమయమది. సాయంత్రం ఇంటికి వచ్చిన వాళ్లు అదే సమయంలో పడుకునేముందు వరకూ విద్యుత్‌ను ఎక్కువ వాడుతారు. ఈ సమయాలని అదునుగా తీసుకొని విద్యుత్ ఉదయం, సాయంత్రం వాడకంపై అధిక చార్జీలు వసూలు చేయాలంటూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ఎంతవరకు సమంజసం? మోడీ చెప్పే అచ్చేదిన్ ఇదేనా? పర్యావరణం, సాంప్రదాయ ఇంధన వనరులు, జలవిద్యుత్, వాటిని ప్రోత్సహించేందుకు అంటూ దీనిపై కుంటిసాకులు చెబుతోంది.

సంప్రదాయ వనరుల ఇంధనం ఇప్పటికే ప్రయివేటు కార్పొరేటు సంస్థల చేతుల్లోనే ఉన్నాయనేది వాస్తవం. వారికి లబ్ధి చేకూర్చడం, వారికి అధిక ధనం కట్టబెట్టడం కోసమే పీక్ అవర్ పేరుతో జనాన్ని బాదేందుకు సిద్ధమైంది బీజేపీ సర్కార్. ఇప్పటికే గ్యాస్ బండ సబ్సిడీ ఎత్తేసి రూ.1200లు చేశారు. ఇప్పుడు విద్యుత్ సంస్కరణల పేరుతో అధిక చార్జీలు వసూలు చేసే చర్యలకు పూనుకుంటున్నారు. పీక్ అవర్‌లో కరెంటు వాడితే అధిక చార్జీలు చెల్లించాలని, తర్వాత వాడే కరెంటు చార్జీలు 20శాతం రాయితీ అంటూ బంగారం, బట్టల దుకాణాలలో వ్యాపారస్తులు ఇచ్చే డిస్కౌంట్ రూపంలో ప్రకటనలు చేస్తున్నారు. ముందు గానే టారిఫ్ రేట్లు పెంచి దానిలో 20శాతం రాయితీ అంటూ మరో మోసపూరిత వ్యాపారానికి కేంద్రం తెరలేపిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ కొత్త విధానాన్ని తొలుత వాణిజ్య పారిశ్రామిక వినియోగ దారులకు అమలుపరిచి, అనంతరం గృహ వినియోగదారుల కరెంటు కలెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించి అమలు పరుస్తామని చెపుతున్నారు. 30రోజులకు తీయవలసిన విద్యుత్ బిల్లులు గడువు దాటిన అనంతరం తీస్తున్నారు. నెలలో 100యూనిట్లు వినియోగిస్తే ఒక యూనిట్‌కు రూ.3.60 పైసలు చొప్పున చెల్లించాలి. అదే కనుక రెండు మూడు రోజులు ఆలస్యంగా బిల్లులు తీస్తే 106యూనిట్లు బిల్లు వస్తే యూనిట్ ధర రూ.6.90పైసలు చొప్పున మొత్తం 106యూనిట్లకు డబ్బులు చెల్లించాలి. ఒక్కొక్క యూనిట్‌కి రూ.3 చొప్పున అదనపు బిల్లు చెల్లించాలి. మనకు తెలియకుండానే మన జేబులకు చిల్లులు పెడుతున్నారు. ఈ రీతిగా పై అధికారుల ఆదేశాలు అనుసరించి బిల్లులు ఆలస్యంగా తీస్తూ మనలను దోపిడీ చేస్తున్నారు.

> ఆత్మనిర్భర భారత్‌లో భాగంగా కేంద్రం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అనుమతినిచ్చింది. రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణల అమలు జరపాలని విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రయివేటుకరించాలని కేంద్రం, తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నది. దీనిపై సమగ్ర అధ్యాయనం చేసి ప్రజలకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి కేసీఆర్‌పైన ఉన్నది.

ఇవి కాక ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, విద్యుత్ డ్యూటీ, ట్రూ ఆఫ్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలు, అంటూ పలు రకాల చార్జీల పేరుతో ప్రజలను బాదుడే బాదుతున్నారు. ప్రయివేట్ విద్యుత్ జనరేషన్ కంపెనీలు, బొగ్గు సరఫరా కంపెనీల ధనదాహానికి రాష్ట్ర ప్రజలను బలి చేస్తున్నారు. వాస్తవానికి అఖిల భారత స్థాయిలో గ్రిడ్డు ఏర్పరచిన తర్వాత జల విద్యుత్ వాటా పెరిగింది. విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గినప్పటికీ ప్రయి వేటీకరణ వల్ల, పెట్టుబడిదారులకు విపరీతంగా లాభాలు కట్ట బెట్టడం కోసమే విద్యుత్ తయారీ వ్యయాన్ని ఎక్కువ చేసి చూపించి ప్రజలపై అధిక భారాలు మోపుతున్నారు. ప్రస్తుతం నడుస్తున్న మీటర్లు తొలగించి వాటి స్థానంలో స్మార్ట్ మీటర్లు బిగించబోతున్నారు. ఈ మీటర్ల ధర సుమారు రూ.7 వేల నుండి 13 వేల వరకు ఉంటుందని, మీటర్ చార్జీల ఖరీదును మన నుండి వసూలు చేయబోతున్నారు. స్మార్ట్ మీటర్లు తయారు చేసే ఆదానీ లాంటి ప్రయివేట్ కంపెనీల పెరుగుదల కోసమే మోడీ సర్కార్ పనిచేస్తుంది. ఆ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఆత్మనిర్భర భారత్‌లో భాగంగా కేంద్రం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అనుమతినిచ్చింది, రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణల అమలు జరపాలని విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రయివేటుకరించాలని కేంద్రం, తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నది. దీనిపై సమగ్ర ఆధ్యాయనం చేసి ప్రజలకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి కేసీఆర్‌పైన ఉన్నది.

- తోట సాంబశివరావు

పోలీసు దురాగతం : రెండో వారంలోకి ఫ్రెంచి నిరసనలు!



ఎం. కోటేశ్వరరావు

అల్జీరియా-మొరాకో సంతతికి చెందిన 17సంవత్సరాల నహేల్ అనే కుర్రవాడు ట్రాఫిక్ సిగ్నల్ నిబంధనలను ఉల్లంఘించాడంటూ పోలీసులు గుండెల మీద కాల్చి చంపిన దురంతం ప్రస్తుతం ఫ్రాన్స్‌ను ఊపివేస్తున్నది. జూన్ 27న పారిస్ శివార్లలోని నాన్‌తెరేలో ఈ దారుణం జరిగింది. ఇరవై తొమ్మిదవ తేదీన అంత్యక్రియల సందర్భంగా దేశమంతటా ఆగ్రహించినవారి తీవ్ర నిరసనలు, దాడులు కొనసాగుతున్నాయి. మధ్యేవాద, వామపక్ష పార్టీలు, శక్తులు ఈ ఉదంతాన్ని ఖండించాయి, నిరసనలో పాల్గొన్నాయి. జాత్యహంకారి, హంతకుడైన పోలీసు అధికారికి మద్దతుగా విరాళాలు ఇవ్వాలని పచ్చిమితవాద నేషనల్ ఫ్రంట్ పార్టీ నేత మేరీనె లీపెన్ ఇచ్చిన పిలుపు మేరకు కొద్ది గంటల్లోనే మిలియన్ డాలర్లకు పైగా వసూలైంది. నాలుగు సంవత్సరాల క్రితం "పసుపు చొక్కాల" ఆందోళన జరిగినప్పుడు పోలీసుల మీద దాడి చేసిన మాజీ బాక్సర్‌కు మద్దతుగా నిధుల సేకరణకు పిలుపు ఇచ్చినప్పుడు వెంటనే ఆ నిధి సేకరణను ప్రభుత్వం నిలిపివేసింది. ఇప్పుడు అలా జరగలేదు. అరబ్బులను చంపండి మీరు మిలియనీర్లు కావచ్చు అని ఈ నిధి సేకరణ సందేశం ఇస్తున్నదని వామపక్ష నేత డేవిడ్ గుయిరాడ్ ఒక ట్వీట్‌లో పేర్కొన్నాడు. ఈ చర్య అన్యాయం జరుగుతున్నదనే మనోభావాలను రగిలించటంతో పాటు ఉద్రిక్తతలు మరింతగా పెరిగేందుకు దోహదం చేస్తుందని స్లీపింగ్ జైంట్స్ అనే సంస్థ పేర్కొన్నది. ఒక మేయరు ఇంటి మీద తగులబడుతున్న కారును తోలి దాడికి పాల్పడ్డారంటే జాతి వివక్ష ఎలాంటి

> ఫ్రాన్స్‌లో అధికారాన్ని నెట్టుకువస్తున్న మక్రాన్ ప్రభుత్వానికి తాజా ఆందోళనతో ఎదురైన సవాలు ఎంత తీవ్రమైనదంటే బ్రసెల్స్‌లో జరుగుతున్న ఒక సమావేశం నుంచి ముందుగానే స్వదేశానికి చేరుకోవటం, జర్మనీ పర్యటన వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. పెన్షన్ సంస్కరణలకు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్న సమయంలో బ్రిటన్ రాజు చార్లెస్ కూడా ఈ ఏడాది ప్రారంభంలో ఫ్రెంచి టూర్‌ను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. మన దేశంలోని మణిపూర్‌లో పరిస్థితి ఎంతగా దిగజారిందో తెలిసిందే. శాంతిగా ఉండాలని కనీసం ప్రధాని నరేంద్రమోడీ నోటి వెంట ఒక్క ముక్కరాలేదు, స్వయంగా పరిస్థితిని తెలుసుకొనేందుకు అక్కడకు వెళ్లలేదు.

పరిస్థితికి దారి తీస్తుందో వెల్లడించింది. దేశంలో తలెత్తిన ఉద్రిక్తత కారణంగా అధ్యక్షుడు మక్రాన్ జర్మనీ పర్యటనను రద్దు చేసుకున్నాడు. మైనారిటీల పట్ల దేశంలో ఉన్న జాతివివక్ష గురించి మరోసారి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఆందోళన రెండో వారంలో ప్రవేశించింది.

ఉదయం ఎనిమిది గంటలపుడు మెర్సిడెజ్ కారు నడుపుతున్న నహేల్ దురుసుగా ఒక స్టాప్ వద్ద ఉన్న ఇద్దరు పోలీసుల మీద దురుసుగా కారును పోనిచ్చేందుకు చూసాడనే కథనాలు వెలువడ్డాయి. అది వాస్తవం కాదని, వారిద్దరూ కారు పక్కనే ఉన్నట్లు, కారు కదలక ముందే ఒక పోలీసు కారులో ఉన్న నహేల్ మీద తుపాకి గురిపెట్టినట్లు కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమంలో దర్శనమిచ్చాయి. కాల్పులు జరిపిన తరువాత అదుపుతప్పిన కారు సమీపంలోని ఒక స్తంభాన్ని ఢీకొట్టి ఆగింది. 'నీ తలలో బుల్లెట్ దిగుతోంది' అన్న మాటలు వినిపించినట్లు ఒక టీవీ ఛానల్ పేర్కొన్నది. కాల్పులు జరిపినపుడు నహేల్‌తో పాటు కారులో మరో ఇద్దరు ఉన్నారని వారిలో ఒకడు పోలీసులతో మాట్లాడినట్లు, మరొకడు కారు దిగి పారిపోయినట్లు చూసిన వారు చెబుతున్నారు. కాల్పులు జరపటానికి ముందు బస్సులు వెళ్లే మార్గంలో వెళుతున్న కారును ఇద్దరు పోలీసులు మోటారు సైకిళ్ల మీద వెంబడించి ఆపేందుకు చూడగా నహేల్ కారును ఆపలేదు, కొంత దూరం వెళ్లిన తరువాత ట్రాఫిక్ కారణంగా నిలపాల్సి వచ్చింది. వెనుకనే వచ్చిన పోలీసుల్లో ఒకడు కారు పక్కకు వచ్చి కాల్పులు జరిపాడు. ఈ తీరుతో జనంలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. చైనా పర్యాటకులు వెళుతున్న బస్‌పై జరిగిన దాడి తరువాత అనేక దేశాలు తమ పౌరులను హెచ్చరిస్తూ ఫ్రాన్స్ వెళ్లవద్దని సలహా ఇచ్చాయి.

గతవారం రోజులుగా దేశమంతటా వేలాది మంది సాయుధ పోలీసులను మోహరించి హింసాకాండను ఆపేందుకు పూనుకున్నారు. వేలాది మందిని అరెస్టు చేశారు. హింసాకాండకు పాల్పడుతున్న వారు తన మనవడి మరణాన్ని సాకుగా చూపుతున్నారని అమ్మమ్మ నాదియా ఒక టీవీలో చెప్పింది. ఆందోళనలు విరమించాలని కోరింది. నహేల్ ఉదంతం ఇలాంటి పరిస్థితిని ఎందుకు సృష్టించిందన్నది ప్రశ్న. 2020లో అమెరికాలోని మినియాపోలిస్ పట్టణంలో పోలీసులు జార్జి ఫ్లాయిడ్ అనే నల్లజాతి యువకుడిని ఊపిరాడకుండా చేసి చంపిన తీరును చుట్టుపక్కల ఉన్నవారు తీసిన వీడియో సంచలనంగా మారి ఆందోళనకు దారితీసింది. నహేల్‌ను కాల్చి చంపుతున్న వీడియో కూడా అలాంటి ప్రతిస్పందననే కలిగించింది. 2005లో పోలీసులు వెంటాడినప్పుడు ప్రమాదానికి గురై ఇద్దరు మరణించినప్పుడు దేశమంతటా మూడు వారాల పాటు తీవ్ర ఆందోళనలు జరిగాయి. ఆ తరువాత ఇప్పుడు అదే మాదిరి ఫ్రాన్సులోని మైనారిటీలు ఆందోళనకు పూనుకున్నారు. ఫ్రెంచి పోలీసుల దుర్మార్గపూరిత వైఖరి, జాతి వివక్ష తీరుతెన్నులకు ఈ ఉదంతాలు నిదర్శనం.

నెలల తరబడి సాగిన పెన్షన్ సమ్మెలు, ఇతర ఆందోళనలతో అట్టుడికిన ఫ్రాన్స్‌లో అధికారాన్ని నెట్టుకువస్తున్న మక్రాన్ ప్రభుత్వానికి తాజా ఆందోళనతో ఎదురైన సవాలు ఎంత తీవ్రమైనదంటే బ్రసెల్స్‌లో జరుగుతున్న ఒక సమావేశం నుంచి ముందుగానే స్వదేశానికి చేరుకోవటం, జర్మనీ పర్యటన వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. పెన్షన్ సంస్కరణలకు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్న సమయంలో బ్రిటన్ రాజు చార్లెస్ కూడా ఈ ఏడాది ప్రారంభంలో ఫ్రెంచి టూర్‌ను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. మన దేశంలోని మణిపూర్‌లో పరిస్థితి ఎంతగా దిగజారిందో తెలిసిందే. శాంతిగా ఉండాలని కనీసం ప్రధాని నరేంద్రమోడీ నోటి వెంట ఒక్క ముక్కరాలేదు, స్వయంగా పరిస్థితిని తెలుసుకొనేందుకు అక్కడకు వెళ్లలేదు. తమ రాష్ట్రంలో శాంతినెలకొల్పాలని కోరుతూ ఢిల్లీ వచ్చిన ఆ రాష్ట్రానికి చెందిన వివిధ పార్టీల ప్రతినిధులను కూడా కలుసుకొనేందుకు అవకాశం ఇవ్వలేదు. అమెరికా, ఈజిప్టు వెళ్లి సుభాషితాలు చెప్పివచ్చారు. సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించేందుకు ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ మంగళవారంనాడు దేశంలోని 220మంది మేయర్లతో(స్థానిక సంస్థల అధిపతులు) సమావేశం కానున్నట్లు వార్తలు వచ్చాయి.

అల్జీరియా ఫ్రెంచి వలసగా ఉన్న కాలంలో ఫ్రెంచి దళాలు జరిపిన దారుణమారణకాండలు ఇప్పటికీ గుర్తుకు వస్తాయి. అనేక మంది అల్జీరియన్స్ ఫ్రాన్స్‌లో స్థిరపడ్డారు. అలాంటి కుటుంబానికి చెందిన వాడే గత నెలలో పోలీసుల చేతిలో మరణించిన నహేల్. వలస వచ్చిన ఆఫ్రికా అరబ్బులు, ఇతరులు అంటే ఫ్రెంచి అధికార యంత్రాంగానికి చిన్న చూపు, నేరగాండ్లుగా చూస్తారు. వారితో మమేకం కావటానికి బదులు దమనకాండ ప్రదర్శిస్తారు. అందుకే వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో తరచూ వివాదాలు జరుగుతుంటాయి. పశ్చిమ దేశాలలో అమెరికా తరువాత ఫ్రాన్స్‌లోనే పోలీసుల చేతుల్లో ఎక్కువ మంది మరణిస్తున్నారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఆర్థిక దిగజారుడు పరిణామాలు, వలసదారుల అంశాల మీద ఐరోపా దేశాల్లో పరిస్థితి దిగజారుతోంది.ఇటువంటి స్థితిలో జనంలో ఉన్న అసంతృప్తి ఇలాంటి ఉదంతాలు జరిగినపుడు ఊహించని రీతిలో వెల్లడవుతుంది. ఫ్రాన్స్ ఆందోళనకు పూర్వరంగమిదే. నహేల్ హత్య ఊహించని ఉదంతమైనా దానికి ప్రతికూల స్పందన గూడు కట్టుకున్న అసంతృప్తికి నిదర్శనం. ఇటీవలి కాలంలో ఫ్రెంచి అధినేత మక్రాన్ తమకు మరింత వ్యూహాత్మక స్వయం నిర్ణయాధికారం ఉండాలని, ప్రపంచ వ్యవస్థలో బహుళనాయకత్వం ఉండాలని గట్టిగా



చెబుతున్నారు. ఇది అమెరికా గురించే అన్నది స్పష్టం. మక్రాన్‌ను దారిలోకి తెచ్చుకొనేందుకు పెత్తందారీ ఏకఛత్రాధిపత్యం చెలాయించాలని చూస్తున్న శక్తుల హస్తం కూడా తాజా కొట్లాటల వెనుక ఉండవచ్చని కొందరు అనుమానిస్తున్నారు. అమెరికాకు నచ్చని వైఖరిని తీసుకున్నప్పుడల్లా ఫ్రాన్స్‌లో కొట్లాటలు జరగటాన్ని బట్టి ఇలా అనుమానించాల్సి వస్తోందని చెబుతున్నారు. అందువలన ఇది ఒక్క ఫ్రాన్స్‌కే కాదు, ఐరోపా సమాఖ్యకు, దేశాలకు ఒక హెచ్చరిక అని చెప్పవచ్చు.

ఐరోపాలో ఇటీవలి కాలంలో ముస్లిం వ్యతిరేక వైఖరితో ఉన్న పచ్చిమితవాద శక్తులు రెచ్చిపోతున్నారు. ఫ్రాన్స్ కొట్లాటల్లో పాల్గొన్నది వలస వచ్చిన లేదా ఎప్పటి నుంచో అక్కడ స్థిరపడిన ముస్లింలు, అరబిక్ లేదా ఆఫ్రికన్ దేశాల నుంచి వలస వచ్చిన వారని చెబుతున్నారు. తాజా పరిణామాల గురించి మీడియాలో చర్చ జరుగుతున్నది.

> గడచిన ఐదు దశాబ్దాల్లో ప్రపంచీకరణ తెచ్చిన మార్పు ఫ్రాన్సులోనూ ఇతర పశ్చిమ దేశాల్లోనూ అనేక పరిణామాలు, ఉద్యమాలు, ఆందోళనలకు దారి తీసింది. వస్తు దిగుమతులు తమ ఉపాధిని దెబ్బతీసిందనే అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోంది. పెట్టుబడిదారీ విధానం విఫలమైందనే అభిప్రాయం రోజురోజుకూ బలపడటానికి దారి తీస్తోంది. గత రెండు దశాబ్దాల్లో ఏ నేతా ఎదుర్కోనటువంటి తీవ్ర సవాలును మక్రాన్ ఎదుర్కొంటున్నట్లు కొందరు విశ్లేషించారు.

ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే పోలీసులకు మరింత శిక్షణ అవసరమని, జాతి వివక్ష అంశాన్ని పరిష్కరించాలని, పేదలు-ధనికుల మధ్యపెరిగిన అంతరాన్ని తగ్గించాలని, నిరుద్యోగం పెరుగుదల గురించి సూచనలు చేస్తున్నారు. నిజానికి ఇవి కొత్తవి కాదు ఎప్పటి నుంచో ఉన్నవే. ప్రపంచీకరణ తెచ్చిన సంక్లిష్ట సమస్యలు ఏడాదికేడాది పెరుగుతున్నాయి. అమెరికా, ఐరోపా ధనిక దేశాలు ప్రపంచీకరణ క్రమంలో ఉత్పత్తి ఖర్చు అధికంగా ఉందనే కారణంతో ఇతర దేశాల నుంచి పారిశ్రామిక వస్తువులను దిగుమతి చేసుకొని సేవారంగం మీద కేంద్రీకరించాయి. ఈ విధానంతో నిరంతర వృద్ధి సాగదని తేలింది. ప్రపంచ అభివృద్ధిలో అసమతూకానికి దారితీసింది, ప్రపంచీకరణకు వ్యతిరేకతను పెంచింది. కరోనా, ఉక్రెయిన్ సంక్షోభం సమస్యల తీవ్రతను వేగతరం కావించింది. ఆర్థిక మందగమన ప్రతికూల పర్యవసానాలు పేద, మధ్య తరగతి మీద భారాలను మోపుతున్నాయి. స్థిరమైన ఉపాధి, అవసరాలకు అనుగుణంగా పెరిగే రాబడి, కుటుంబ జీవనం సంతోషంగా ఉంటుందనే అంశాల మీద ఆశలను తుంచివేస్తున్నది. వీటికి జాత్యహంకారం కూడా తోడైతే ఇక చెప్పనవసరం లేదు. అసంతృప్తి కనిపించని గ్యాస్ మాదిరి వ్యాపిస్తే మండటం క్షణాల్లో జరుగుతుంది. గడచిన ఐదు దశాబ్దాల్లో ప్రపంచీకరణ తెచ్చిన మార్పు ఫ్రాన్సులోనూ ఇతర పశ్చిమ దేశాల్లోనూ అనేక పరిణామాలు, ఉద్యమాలు, ఆందోళనలకు దారి తీసింది. వస్తు దిగుమతులు తమ ఉపాధిని దెబ్బతీసిందనే అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోంది. పెట్టుబడిదారీ విధానం విఫలమైందనే అభిప్రాయం రోజురోజుకూ బలపడటానికి దారి తీస్తోంది. గత రెండు దశాబ్దాల్లో ఏ నేతా ఎదుర్కోనటువంటి తీవ్ర సవాలును మక్రాన్ ఎదుర్కొంటున్నట్లు కొందరు విశ్లేషించారు. పార్లమెంటులోని 577 స్థానాలకు గాను మక్రాన్ నాయకత్వంలోని రినయసెన్స్ పార్టీకి 251సీట్లే ఉన్నాయి. రెండవ సారి ఎన్నికైనప్పుడు సంపూర్ణ మెజారిటీ రాకపోవటంతో ద్వితీయ రౌండ్‌లో మితవాది మారినే లీపెన్ మీద 58శాతం ఓట్లతో గెలిచాడు. మరో నాలుగు సంవత్సరాలు అధికారంలో కొనసాగేందుకు పార్లమెంటులో ప్రతిపక్షాల సహకారంతోనే గట్టెక్కే అవకాశం ఉంది. వచ్చే ఏడాది జరగనున్న పారిస్ ఒలింపిక్స్ సందర్భంగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా మక్రాన్ ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

సెల్: 8331013288

ఉపా చట్టం తెలంగాణలో చెల్లదని ప్రకటించాలి!

నియంతృత్వ ప్రభుత్వాలకు కుట్ర సిద్ధాంతాలంటే బాగా చాలా ఇష్టమని చెబుతుంటారు. ఎందుకంటే నిరసనను నేరమయమైనదిగా చూపించవచ్చు, తమ నేర స్వభావాన్ని సమర్థించుకోవచ్చు. ప్రభుత్వాలను నడిపించే పెద్దల ప్రయోజనాలకు ప్రజా ప్రయోజనాలకు మధ్యన అనివార్యంగా తలెత్తే సంఘర్షణను అందరి దృష్టి నుండి తప్పించవచ్చు. చిన్న, చితక, పుల్ల, పరక అన్నింటినీ కట్టి ఒక మూలన పడేయవచ్చు, పైగా ఇదేమంత పెద్ద కష్టమైన విషయం కూడా కాదు. రాజ్యరక్షణలో నిమగ్నమైన రక్షక భటులు కాస్త 'అతి'గా రక్షణ కోసం పూనుకుంటే చాలు. కుట్రకేసులు ఎప్పుడు కావాలంటే అప్పుడు పెట్టుకోవచ్చు.

ములుగు జిల్లా, పస్ర సర్కిల్‌లో తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో నమోదయిన యఫ్ఐఆర్‌లో 152మంది మీద నమోదైన ఈ కుట్రకేసు ఇక నుంచీ 'తాడ్వాయి కేసు'గా పిలవబడుతుందను కుంటాను. ఈ కేసును ఎత్తివేయాల్సిందిగా కోరుతూ ఏర్పాటైన ఫోరమ్ ఎగినెస్ట్ రిప్రెషన్‌లో మాట్లాడుతూ, పద్మజాషా ఇలా అన్నారు. బ్రిటిష్‌వారు ఆనాటి స్వాతంత్రయోధులపై చాలా కుట్ర కేసులు పెట్టేవారు. కానీ, వాటిల్లో ఎంతో, కొంత పాక్షిక నిజం అన్నా ఉండేది. ఇప్పటి పాలకులు పెడుతున్న కేసులలో కనీసం అది కూడా కన్పించటం లేదు నిజమే. ముజఫర్‌పూర్ కేసులో ఖుదీరాం బోస్, ఢిల్లీ కుట్రకేసులో రాస్‌బిహారీబోస్, పెషావర్ కుట్ర (1922) కేసులో ముజాహిర్లు కాన్పూర్ - బోల్షివిక్ (1924) కేసులో యం.ఎన్.రాయ్, డాంగే, అహ్మద్, ఇలా కొందరి కైనా ప్రమేయం ఉండింది.

కానీ ఇప్పటి కుట్రకేసులో ఇరికించ బడుతున్న నిందితుల నుంచి ఆమాత్రం ప్రమాదం కూడా పొంచి ఉఉందేమోనన్న అపోహ కూడా ప్రభుత్వాలకు ఉంటున్నదని అనుకోలేం. ఎందుకంటే ఏ క్రిమినల్ కుట్ర కేసులోనైనా ముందు నేరారోపణకు గురవుతున్న వారి మధ్య నేరానికి సంబంధించి ఒక పూర్వ అవగాహన, ఒప్పందం ఉండి తీరాలి. కేవలం ఉంటేనే సరిపోదు. అందుకు సంబంధించిన విధ్వంసకర పరిణామాలు జరిగి ఉండాలి లేదా జరుగుతూ ఉండాలి. నేటి తాడ్వాయి కేసులో ఆరోపణ ఏమిటంటే - ప్రభుత్వ అధికారులపై దాడులు చేయబూనటం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయటం, ఆదివాసీ, గిరిజన తెగల ప్రజలను నిషేధిత పార్టీలో సభ్యులుగా చేరమని బత్తిడి చేయటం, ప్రజలనుంచి బలవంతంగా చందాలు వసూలు చేయబూనటం - చిట్ట చివరగా, ప్రజా ప్రభుత్వాన్ని తుపాకులతో పడగొట్టాలనుకోవడం.

గమ్మత్తు ఏమిటంటే 1969లో పెట్టిన పార్వతీపురం కుట్ర కేసులో, నాగిరెడ్డి కుట్ర కేసులో, 1974లోని సికింద్రాబాద్ కుట్ర కేసులో, 1977లో చిత్తూరు కుట్రకేసులో, 1986లో రాంనగర్ కుట్ర కేసులో, 1992లో బెంగళూరు కుట్ర కేసులో సరిగ్గా ఇలాంటి ఆరోపణలే ఉన్నాయి. జనవరి 16, 1970 నాడు పార్వతీపురం తాలూకా, శ్రీకాకుళం జిల్లాలో నమోదయిన యఫ్.ఐ.ఆర్‌లో నూట నలభై ఎనిమిది మంది పేర్లు చేర్చబడినాయి. చారుమజుందార్, కాను సన్యాల్‌ల ప్రేరణతో వెంపటాపు సత్యం, చౌదరి తేజేశ్వరరావు వంటివారు ప్రభుత్వ అధికారులపై దాడికి సంకల్పించారనీ, ప్రభుత్వాన్ని హింసాత్మక పద్ధతులలో పడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు. ఇవి ఇలా ఉండగానే, కేసు నడుస్తుండగానే, వెంకటాపు సత్యం, ఆదిబట్ల కైలాసం, డా॥ చాగంటి భాస్కరరావు, సుబ్బారావు పాణిగ్రాహి, పంచాది కృష్ణమూర్తి, నిర్మల, గణపతి వంటి ఎందరో "ఎన్‌కౌంటర్" పేరిట చనిపోయారు.

తాడ్వాయి కేసులో నిందితుల జాబితా పార్వతీపురం కుట్ర కేసులో సంఖ్య కంటే పెద్దది. కేసు 2022 లోనే నమోదయినా, ప్రస్తుతానికి డెమోక్లియస్ కత్తిలా అలా వేలాడబడి వుంది. ఎప్పుడు నిందితుల మెడల మీదికి దించాలో చెప్పాల్సిన రాజకీయ నిర్ణయం జరిగినట్లు లేదు. ఈ కేసు నమోదయిన తర్వాత నిందితులు ఒకర్ని ఒకరు పరిచయం చేసుకున్నారు. 42వ నిందితుడిని కన్వీనర్‌గా ప్రకటించుకున్నారు. ఇంతమంది నిందితుల్ని కలిపిన నేరం కచ్చితంగా తాడ్వాయి కేసుదే. అయితే అందర్నీ కలుసుకోలేరు వాళ్ళు, కొందరు ఇప్పటికే చనిపోయారని చెబుతున్నారు. సుధా భరద్వాజ్ లాంటి వాళ్ళు ఎల్గార్ పరిషత్ కేసులో, కండీషన్ బెయిల్‌పై ఉన్నారు కనుక ఇక్కడికి రాలేరు.

సైద్ధాంతిక భేదాభిప్రాయాలు ఉన్న వాళ్ళను



కూడా ఒకే గ్రూపులోకి చేర్చడం కూడా ఈ కేసు మహిమే విమలక్క, సంధ్యలు వేర్వేరు. మావోయిస్టు సభ్యులు పూర్తిగా వేరు. చాలామంది న్యాయవాదులు పొద్దున లేస్తే న్యాయ దేవత ముందు హాజరు వేయించుకునే వారు. కన్నాభిరాన్ సజీవుడై ఉండి ఉంటే ఆయన తప్పకుండా ఈ కేసులో ఉండేవారు. ప్రాసిక్యూటర్ ఆఫ్ ప్రాసిక్యూటర్స్‌గా పేరు గాంచిన కన్నాభిరాన్ పాత కుట్ర కేసులన్నిటినీ వాదించే అవకాశం, గెలిచే సులువు దొరికినాయి కానీ, ఇప్పుడైతే తాడ్వాయి కేసులో కచ్చితంగా ఆయన కూడా ఒక నంబర్ అయివుండే వాడనిపిస్తోంది. ఒకానొక కుట్ర కేసులో జస్టిస్ రావు, కన్నా భిరాన్‌తో "రాజ్యంలో నమ్మకం లేని వాళ్ళు కోర్టులో 'రిట్' వేయటం ఎందుకని" ప్రశ్నించారు. దానికి కన్నాభిరాన్ బదులిస్తూ 'ఇక్కడ, ఈ కోర్టులో వారి విలువలు గావు పరీక్షంపబడేది - మీ విలువులు పరీక్షకు గురవుతాయి' అని ధైర్యంగా, బంతిని అవతలి కోర్టులోనికి నెట్టివేశారు. సిసిఫస్‌లా పోరాడుతూనే ఉన్నారు జీవితమంతా.

ఇప్పుడు ప్రొ॥ హరగోపాల్‌పై , పద్మజాషాపై, గడ్డంలక్ష్మణ్‌ల పై కేసులు ఎత్తివేశారని తెలిసింది. వీళ్ళ మీదనే ఎందుకు ఎత్తివేశారో తెలియదు. ఒక పోలీస్ ఆఫీసర్ చమత్కరించినట్లు 'ఉపా' కేసు మంత్రించి వదిలిన తర్వాత, తానే వెనక్కి తీసుకోలేని ఆదిపురుష్ బాణమా? ఇవ్వాటి వరకూ కుట్ర కేసులలో శిక్షలు పడటం చాలా అరుదు. కోర్టులకు వెళ్ళడం, న్యాయవాదుల ఖర్చులు ఉచ్చరించడం, ఇందుకోసం ఇల్లు, ఒళ్ళు గుల్ల చేసుకోవడం, ఇంకెప్పుడూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడకుండా ఉండటం, అంత సమయం మిగలకుండా ఉండటం - ఇవే నిందితులు ఎదుర్కొనే శిక్షలు. వీరిని చూసి మిగతా పౌరులు " భద్రలోగ్ " లాగా భయభక్తులతో బ్రతకడం జరిగి తీరాలి. అందునా 'ఉపా' కేసు మరింత కఠినతరం. బెయిల్ దొరక్కుండా సంవత్సరాలపాటు విచారణ ఖైదీలుగా గడపాల్సి వస్తుంది. పౌరులను ప్రజాస్వామ్య ప్రక్రియలో లేకుండా చేయడం ఇలా తేలిగ్గా సాధ్యమవుతుంది. అందుకేనేమో కేసును పూర్తిగా వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు లేరు. మిగతా వారందరిపై కేసు నడవబోతున్నట్లే కన్పడుతోంది. చాలామంది కేంద్ర ప్రభుత్వం సంధించిన లక్ష్యమేమోనని మొదట్లో భావించారు. తీరా తెలంగాణ ప్రభుత్వందే ఈ పుణ్యమంతా అని తెలిసి చాలామంది నివ్వెరపోయారు. నిన్న గాక మొన్న ఆకాశమంత అంబేద్కర్ విగ్రహాన్ని నిలబెట్టాం. అంబేద్కర్ సెక్రటేరియట్ కట్టుకున్నాం. మన రాజ్యాంగానికి ప్రజాస్వామ్యం ఆక్సిజన్. ప్రజాస్వామ్యమంటే ప్రజలు చైతన్యవంతులుగా, తమ నిర్ణయాలు తాము తీసుకునే అధికారం ఉందని తెల్సిన వారిగా, ప్రజాస్వామ్య ప్రస్థానంలో భాగం పంచుకోవటం. విభేదించడం, సంఘాలు నిర్మించుకోవడం, హక్కులుగా వాడుకోవడం. పౌర అభ్యసనం అంటే రాజ్యాంగ ప్రవేశికను నెమరు వేయటం కాదు గదా! ఎవరు సంకెళ్ళు వేసినా తెంచివేయడమే ప్రజాస్వామ్యం కదా!

> నిన్న గాక మొన్న ఆకాశమంత అంబేద్కర్ విగ్రహాన్ని నిలబెట్టాం. అంబేద్కర్ సెక్రటేరియట్ కట్టుకున్నాం. మన రాజ్యాంగానికి ప్రజాస్వామ్యం ఆక్సిజన్. ప్రజాస్వామ్యమంటే ప్రజలు చైతన్యవంతులుగా, తమ నిర్ణయాలు తాము తీసుకునే అధికారం ఉందని తెల్సిన వారిగా, ప్రజాస్వామ్య ప్రస్థానంలో భాగం పంచుకోవటం. విభేదించడం, సంఘాలు నిర్మించుకోవడం, హక్కులుగా వాడుకోవడం. పౌర అభ్యసనం అంటే రాజ్యాంగ ప్రవేశికను నెమరు వేయటం కాదు గదా! ఎవరు సంకెళ్ళు వేసినా తెంచివేయడమే ప్రజాస్వామ్యం కదా!

కేంద్ర ప్రభుత్వ అసహనంపై, అప్రజాస్వామిక విధానాలపై పోరాటం సాగించే వారిపై రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కేసును ఇంకా కొందరిపై నడపడం ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. మినహాయింపులు లేకుండా కేసును మూసి వేయడం, 'ఉపా, దేశ ద్రోహనేరం లాంటి చట్టాలను నా మ్యానిఫెస్టోలో చోటు లేదని' తక్షణమే ప్రకటించటమే ప్రభుత్వానికి గౌరవం - అది బాధ్యత కూడా.

- వి.వి. రమణారావు, 9848809990

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు వంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



చికెన్ ధరలు
హైదరాబాద్
వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 128
రిటైల్ (లైవ్)	రూ. 150
స్కిన్‌తో	రూ. 218
స్కిన్‌లెస్	రూ. 248

బజార్న పడిన బీజేపీ

(మొదటిపేజీ తరువాయి)

మార్పు ఎత్తుగడ కాస్తా బెడిసికొట్టే అ కిషన్‌రెడ్డికి సహకరించేది కష్టమే. బండి తన ట్విటర్‌లో ఇక నుంచి సామాన్య కార్యకర్తను మాత్రమే అని రాసుకున్నారు. మరోవైపు రఘునందన్‌రావుపై బండి గ్రూపు భగభగ మండిపోతున్నది. అధిష్టానానికి సైతం ఆ గ్రూపు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే రఘునందన్‌రావుపై వేటు పడే సూచనలు కనిపిస్తున్నాయి. 'పార్టీ లైన్‌కు భిన్నంగా మాట్లాడితే జశ్వంత్ సింగ్, ఉమాభారతి, కళ్యాణ్‌సింగ్ వంటి అగ్రనేతలనే పక్కనబెట్టిన చరిత్ర బీజేపీకున్నది. వ్యక్తులే ముఖ్యమనే వాళ్లకు పార్టీలో స్థానం ఉండదు' అని ఆ పార్టీ సీనియర్ నేత కాసం వెంకటేశ్వర్లు చేసిన వ్యాఖ్యలు రఘునందన్‌రావును ఉద్దేశించి చేసినట్టే కనిపిస్తున్నది.

నాలుగు గోడల మధ్య పెద్దలతో చర్చించాల్సిన అంశాలపై మీడియాకు ఎక్కడంపై బీజేపీ సీనియర్ నేతలు గరంగరం అవుతున్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఎన్నికల్లో రఘునందన్ రావు, ఈటల రాజేందర్ అనుచరులను బీఆర్ఎస్ కొనేసిన సమయంలో బీజేపీ కార్యకర్తలు పనిచేసి గెలిపించిన విషయాన్ని మరిచిపోవద్దని ఆ పార్టీ శ్రేణులు హెచ్చరిస్తున్నాయి. మరో నేత ఎస్.కుమార్ ప్రెస్‌మీట్ పెట్టి మరీ..'20 ఏండ్ల నుంచి పార్టీలో పనిచేస్తున్నా. బండి సంజయ్ సామాన్య కార్యకర్త నుంచి అధ్యక్షుడి వరకూ ఎదిగారు. బండి సంజయ్‌నే అధ్యక్షుడిగా కొనసాగుతారని నడ్డా, తరుణ్‌చుగ్ చెప్పినా సరే కావాలనే ఆయనపై పదేపదే విష ప్రచారం చేశారు.

దీని వెనుక బీఆర్ఎస్, కాంగ్రెస్ కుట్రలు ఉన్నాయి. బండి సంజయ్ కండ్లు నెత్తికెక్కాయంట. ఎందుకు ఎక్కుతాయ్? ఏం మాట్లాడుతున్నారు?' అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇలా ఆర్ఎస్ఎస్ సీనియర్ నేతలు బండి మార్పును జీర్ణించుకోలేకపోతున్నారు.

ఐ పాయే...

(మొదటిపేజీ తరువాయి)

చాటుకున్నది' 'గతంలో కిషన్‌రెడ్డి అధ్యక్షునిగా ఉన్నాడు. అప్పుడు బీజేపీ గ్రాఫ్ పెద్దగా ఏం లేదు' అంటూ హార్డ్‌కోర్ బీజేపీ కార్యకర్తలే తమ వాట్సాప్, ఫేస్‌బుక్ డీపీలలో కామెంట్లు పెట్టడం ఆ పార్టీ అధిష్టానం పట్ల ఎంత వ్యతిరేకతతో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. అదే సమయంలో 'బ్రహ్మాండమైన మెసేజ్. టర్మ్ పూర్తిచేసుకున్న బండికి ధన్యవాదాలు. బండి అగ్రెసివ్ లీడర్. కిషన్‌రెడ్డి హైలీ ఆక్సెప్టబులిటీ లీడర్. కిషన్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత ముందుకు పోతుంది' అని ఎంపీ ధర్మపురి అరవింద్ కామెంట్ చేశారు. కిషన్‌రెడ్డి నాయకత్వాన్ని సమర్థిస్తూ కూడా పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. ఈ పోస్టులన్నీ గ్రూపుల పోరుకు నిలువెత్తు సాక్ష్యం. బీజేపీలో ఇప్పటిదాకా నేతల మధ్య జరిగిన అంతర్గత పోరు రానున్న కాలంలో వీధిపోరుగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

రఘునందన్‌రావుపై వేటు వేస్తే ఆయన పార్టీని వీడుతారనే చర్చా నడుస్తున్నది. బండి నమ్ముకుని బీజేపీలో చేరిన నేతలు ఒక్కొక్కరుగా పార్టీనే వీడే అవకాశముంది. పార్టీని త్వరలో వీడబోతున్నారన్న జాబితాలో వివేక్, విజయశాంతి, ఎ.చంద్రశేఖర్, తదితర కీలక నేతలు ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న నేతలను, కార్యకర్తలను కాపాడటమే కిషన్‌రెడ్డి ముందు ఉన్న పెద్ద టాస్క్. అందులో ఆయన ఏమేరకు సక్సెస్ అవుతారా? లేదా? అనేది వేచిచూడాల్సిందే.

బీజేపీలో జంపింగ్‌లకే అందలం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన జంపింగ్ నేతలకు ప్రాధాన్యత పెరుగుతోంది. ఎప్పటి నుంచో పార్టీ జెండా పట్టుకొని, కష్టనష్టాలకు ఓర్చి నిలబడిన వారిని కాదని నిన్న మొన్న బీజేపీలో చేరిన నేతలకు అగ్ర తాంబూలం లభిస్తోంది. కాంగ్రెస్ పాలనలో కేంద్ర మంత్రిగా చేసిన డి. పురం దేశ్వరిని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలిగా నియమించారు. అలాగే కాంగ్రెస్ పంజాబ్ అధ్యక్షుడిగా పని చేసిన సునీల్ జక్కర్‌ను పంజాబ్ బీజేపీ అధ్యక్షుడి గా నియ మించారు. బీఆర్ఎస్‌లో రాష్ట్ర మంత్రిగా చేసిన ఈటల రాజేందర్‌ను బీజేపీ తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడిగా నియమించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యునిగా నియమించారు. జార్ఖండ్ వికాస్ మోర్చా (జేవీఎం) అధ్యక్షుడిగా ఉన్న బాబూలాల్ మరాండీ, తన పార్టీని బీజేపీ (2020 ఫిబ్రవరి)లో విలీనం చేయడంతో ఆయనకు బీజేపీ జార్ఖండ్ అధ్యక్ష పదవి దక్కింది.

తెలంగాణకు జి.కిషన్ రెడ్డి,ఏపీకి పురందేశ్వరి

ఎన్నికలు సమీపిస్తున్న తెలుగు రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల్లో బీజేపీ అధ్యక్ష మార్పులను చేసింది. తెలంగాణలో బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్‌లో సోము వీర్రాజును పార్టీ అధ్యక్ష పదవుల నుంచి తప్పించి, వారి స్థానంలో జి.కిషన్‌రెడ్డి, డి. పురందేశ్వరిలను నియమించింది. ఈమేరకు ఈ విషయాన్ని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ మంగళవారం ఒక ప్రక టనలో వెల్లడించారు. ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొ న్నారు. అలాగే, తెలంగాణలో బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మెన్‌గా ఈటల రాజేందర్‌ని, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఏపీ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని ఎంపిక చేశారు. వీరితో పాటు జార్ఖండ్ అధ్యక్షునిగా దీపక్ ప్రకాశ్ స్థానంలో మాజీ సీఎం బాబూలాల్ మరాండీ, పంజాబ్ అధ్యక్షుడిగా అశ్వనీ శర్మ స్థానంలో సునీల్ జక్కర్‌ను నియమించినట్టు ప్రకటనలో పేర్కొ న్నారు. ఇదిలా ఉండగా జులై 7న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్య దర్శులు, రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌లందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమా వేశానికి బీజేపీ అధ్యక్షుడు జెపి నడ్డా, జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతో ష్ అధ్యక్షత వహిస్తారు. బుధవారం ఉదయం 10:30 గంటలకు కేంద్ర మం త్రివర్గ సమావేశం కూడా జరిగే అవకాశం ఉందని బీజేపీ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి వర్గాన్ని పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉంది.

తప్పుడు వైరింగ్...కేబుల్ లోపాలు

- బాలాసోర్ ప్రమాదంపై సేఫ్టీ కమిషన్

న్యూఢిల్లీ : గతంలో చేసిన హెచ్చరికలను పెడచెవిన పెట్టకుండా ఉండి ఉంటే బాలాసోర్ ప్రమాదం జరిగి ఉండేది కాదని ఈ ఘటనపై విచారణ జరిపిన రైల్వే భద్రతా కమిషన్ (సీఆర్ఎస్) అభిప్రాయపడింది. లెవల్ క్రాసింగ్ లొకేషన్ బాక్స్‌లోని వైర్లను తప్పుగా కలిపారని, దీనిని సంవత్సరాల తరబడి ఎవరూ గుర్తించలేదని, దీనివల్ల నిర్వహణ పనులలో తేడా వచ్చిందని వివరించింది. నిర్వహణ పనులు పూర్తయిన తర్వాత వైర్లను తిరిగి ఎలా కలపాలన్న విషయాన్ని టెక్నీషియన్లకు అర్థమయ్యేలా 2015లో వైరింగ్ డయాగ్రమ్‌ను మార్చి ఆమోదం పొందారని, అయితే దానిని భౌతికంగా మార్చలేదని తెలిపింది. దీనివల్ల కేబుల్ టర్మినల్ రాక్ తప్పుడు సర్క్యూట్ పేర్లను చూపించిందని సీఆర్ఎస్ విచారణలో తేలింది. రైలు దిశను కనిపెట్టే 'పాయింట్'ను తెలుసుకునేందుకు 2018లో లొకేషన్ బాక్స్‌లో సర్క్యూట్ స్థానాన్ని మార్చారని, అయితే ఆ మార్పుకు అనుగుణంగా డయాగ్రమ్‌లో కానీ, టెర్మినల్ ర్యాక్‌లో కానీ వైర్లను కలపలేదని సీఆర్ఎస్ తెలిపింది. బాలాసోర్‌లో లొకేషన్ బాక్స్‌కు సంబంధించిన డయాగ్రమ్‌నే బహనగ బజార్‌లో కూడా వాడారని, అది తప్పుడు వైరింగ్‌కు దారి తీసిందని పేర్కొంది. లొకేషన్ బాక్స్‌ను రైలు పట్టాల వెంబడి అమరుస్తారు. ప్రమాదం జరగడానికి కేవలం పది నిమిషాల ముందు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌ను లూప్‌లైన్ నుండి సాధారణ అప్ లైన్‌కు పంపేందుకు స్టేషన్ మాస్టర్ అనుమతించారు. కొద్ది సెకన్ల తర్వాత మార్పును సూచించాల్సి ఉండగా వెంటనే సూచించారు. దీనికి 13-14 సెకన్ల సమయం పడుతుంది. వైరింగ్ సరిగా లేకపోవడం వల్లనే తప్పుడు సంకేతం అందింది. ఈ అసాధారణ పరిస్థితిని స్టేషన్ మాస్టర్ సిగ్నలింగ్ సిబ్బందికి తెలియజేసి ఉండాల్సింది. కోరమాండల్ ప్రమాదానికి రెండు వారాల ముందు ఖరగ్‌పూర్ డివిజన్‌లో తప్పుడు వైరింగ్, కేబుల్ లోపాల కారణంగా ఇలాంటి ఘటనే జరిగింది. ఆ తర్వాత లోపాలను సరిదిద్దుకొని ఉంటే కోరమాండల్ ప్రమాదాన్ని నివారించే అవకాశం ఉండేది. ఈ ప్రమాదానికి సిగ్నలింగ్, ఆపరేషన్ (ట్రాఫిక్) విభాగాలు రెండూ బాధ్యత వహించాలి' అని విచారణ కమిషన్ తెలిపింది.

3,4 వారాల్లో
ఎస్ఐ, కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ పూర్తి

- మొదట ఎస్ఐ పోస్టుల తుది ఫలితాలు విడుదల
- సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ట్రైనింగ్‌కు

నవతెలంగాణ - ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో ఎస్ఐ, కానిస్టేబుళ్ల పోస్టులకు జరుగుతున్న నియామక ప్రక్రియను మూడు, నాలుగు వారాల్లో పూర్తి చేయడానికి రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు సన్నాహాలు చేస్తున్నది. ఇందులో మొదట సబ్ ఇన్‌స్పెక్టర్‌కు ఎంపికైన వారి ఫలితాలను ప్రకటించనుంది. రాష్ట్రంలో 550 ఎస్ఐ పోస్టులు, 17 వేల కానిస్టేబుళ్ల పోస్టులకు రిక్రూట్‌మెంట్ ప్రక్రియ సాగుతున్న విషయం తెలిసిందే. ఇందులో తుది రాత పరీక్షలో 1.50 లక్షల మంది క్వాలిఫై అయ్యారు. వయోపరిమితి, విద్యార్హతలకు సంబంధించిన లోపాల కారణంగా చాలా మంది అభ్యర్థులను సర్టిఫికేట్ల వెరిఫికేషన్ నుంచి తొలగించారు. దీంతో ప్రస్తుతం 97,177 మంది అభ్యర్థులకు సంబంధించిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయింది. ఆన్‌లైన్‌లో పొందుపర్చిన సర్టిఫికెట్లు సరిగ్గా ఉన్నాయా? లేదా? వారి వయోపరిమితి సరిగ్గా పొందుపర్చారా? లేదా? అనే అంశాలను అధికారులు మరోమారు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని తెలిసింది. కొందరు అభ్యర్థులకు సంబంధించిన వివరాలు సందేహాత్మకంగా ఉండటంతో దాదాపు 18 జిల్లాల నుంచి వారి ధ్రువపత్రాలను తెప్పించుకుని వాటిని పరిశీలిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి మూడు నుంచి నాలుగు వారాలు పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన కటాఫ్ మార్కులను నిర్ణయించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయడానికి కొంత సమయం పట్టేటట్టు ఉందని టీఎస్ఎల్‌పీఆర్‌బీ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ తర్వాత జిల్లాల వారీగా స్పెషల్ బ్రాంచి పోలీసుల ద్వారా వారి చిరునామా, వారిపై క్రిమినల్ కేసులు ఉన్నాయా? లేదా? అనే విచారణను చేయనున్నారు. మొత్తం మీద ఎంపికైన కొత్త ఎస్ఐలు, కానిస్టేబుల్ అభ్యర్థులను సెప్టెంబర్, అక్టోబర్ నాటికి ట్రైనింగ్‌కు పంపించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

గిరిజనులకు మినహాయింపు ఇవ్వాలి

- యూసీసీపై పార్లమెంటరీ కమిటీ చైర్మన్ సూచన
- చట్టంపై తొందర ఎందుకన్న ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపాదిత ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)పై ఎందుకు తొందరపడుతున్నారని ప్రతిపక్ష కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ పార్టీలు ప్రభుత్వాన్ని నిలదీశాయి. దీని వెనుక ఉన్న ఉద్దేశమేమిటని ప్రశ్నించాయి. యుసీసీపై అభిప్రాయాలు సేకరించేందుకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (లా అండ్ జస్టిస్) సోమవారం నాడు సమావేశాన్ని ఏర్పాటు చేసింది. దీనిలో పాల్గొన్న ప్రతిపక్ష పార్టీలు బిల్లును తీసుకురావడంలో తొందరపాటు దేనికని ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి. ప్రస్తుతం యూసీసీ అవసరం లేదని, అది వాంఛనీయం కూడా కాదని 21వ లా కమిషన్ తన నివేదికలో అభిప్రాయపడిందని ఆ పార్టీలు తెలిపాయి. కాగా ఈశాన్య ప్రాంతంలోనూ, దేశంలోని ఇతర ప్రాంతాలలోనూ నివసిస్తున్న గిరిజనులను యూసీసీ పరిధి నుండి మినహాయించాలని కమిటీ చైర్మన్, బీజేపీ ఎంపీ సుశీల్ మోడీ సూచించారు. వారికి రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలు రక్షణ కల్పిస్తోందని ఆయన గుర్తు చేశారు. తృణమూల్ కాంగ్రెస్, ఎన్సీపీ సభ్యులు ఈ సమావేశానికి రాలేదు. బీఎస్పీ, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) పార్టీలు యూసీసీని సమర్థించాయి.

కేంద్రం వెనక్కి తగ్గదు

- సీఏఏపై ఆర్ఎస్ఎస్ నేత హొసాబలే

అహ్మదాబాద్ : పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గబోదని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసాబలే చెప్పారు. అయితే చట్టం అమలులో ఎదురయ్యే అవరోధాలను తొలగించేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్ నుండి వలస వచ్చిన హిందువులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ సీఏఏకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర, దుష్ప్రచారంలో భాగంగానే ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో ఇబ్బందులు పడుతున్న మైనారిటీలకు పౌరసత్వం జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేసేందుకే సవరణ చట్టాన్ని తీసుకొస్తున్నామని ఆయన వివరించారు. దీని అమలుకు కేంద్రం కట్టుబడి ఉన్నదని చెప్పారు.

ప్రభుత్వాలు స్పందించకుంటే ఉద్యమం ఉధృతం

అమరావతి : పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరు ఆగదని సీపీఐ(ఎం) ఏపీ ప్రకటించింది. పాదయాత్ర ప్రారంభం మాత్రమేనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేసి బుద్ధి చెపుతామని హెచ్చరించింది. నిర్వాసితుల ఆందోళనలకు పార్టీలు, సంఘాలు, యావత్ పౌర సమాజం మద్దతు తెలపాలని పిలుపునిచ్చింది. బీజేపీ విద్రోహంపై నిలదీయాలని విజ్ఞప్తి చేసింది. ప్రాజెక్టు ఆలస్యానికి కారకులెవరో ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. సీపీఐ(ఎం) ఏపీ చేపట్టిన 'పోలవరం నిర్వాసితుల పోరు కేక' పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయవాడలోని ధర్నాచౌక్‌లో మహా ధర్నా జరిగింది. సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం అధ్యక్షత వహించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రసంగిస్తూ... అకుంఠిత దీక్షతో నిర్వాసితులు చేసిన పాదయాత్ర వృధా కాదు. వారి పట్టుదల, శ్రమ సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతాయి. జలయజ్ఞంలో భాగంగా పోలవరం ప్రారంభ సమయంలో ఐదేళ్లల్లో ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి. 30 ఏండ్లయినా పూర్తి కాదన్నాం. 16 వేల కోట్లు కాదు 50 వేల కోట్లు కావాలన్నాం. అదే జరిగింది. ఆలస్యానికి కారకులెవరు? సర్వం త్యాగం చేసిన నిర్వాసితులా? జాతీయ ప్రాజెక్టు అన్న బీజేపీనా? బీజేపీ పంచన చేరి కాలక్షేపం చేసిన టీడీపీ కారణమా? బీజేపీ అడుగులకు మడుగులొత్తుతున్న వైసీపీనా? సమాధానం చెప్పాలి. నిర్వాసితులు కారణమని పాలకపార్టీలు ప్రచారం చేస్తున్నాయి. ప్రాజెక్టులో ఎవరికి ముందు ప్రాధాన్యమివ్వాలి? భూములు, ఇండ్లు త్యాగం చేసిన లక్ష కుటుంబాలకు కాదా? వాళ్ల రక్తాన్ని, ప్రాణాలను, బతుకులను చిదిమేసి అభివృద్ధిని మనం ఆస్వాదిద్దామా? పోలవరం వలన అయ్యే సశ్యశ్యామలంలో నిర్వాసితులకు భాగస్వామ్యం వద్దా? నిర్వాసితుల సమస్య రాష్ట్రానిది, మనది, ప్రజలందరిది. సమాజమంతా అండగా నిలబడి వారికి మద్దతివ్వాలి. ఏం జరిగినా తలొంచుకొని పోతారులే అనుకుంటే తిరుగుబాటు చేస్తారు. అలాంటి తిరుగుబాట్లు కోరుకుందామా? కోరుకోకూడదు. ప్రభుత్వం బాధ్యతగా సమస్యలు పరిష్కరించాలి. ఈసారి వరదలొస్తే కొండలెక్కరు.ఏపీ సీఎం జగన్ ఇల్లెక్కుతారు. తాత్కాలిక చర్యలపై సర్కారు అఖిలపక్షం వేసి గిరిజన సంఘాలు, ప్రజాప్రతినిధులతో చర్చించాలి. కేంద్రం నిధులివ్వమంటే అప్పటి రేట్లు ఇప్పటి రేట్లనడానికి ఇదేమన్నా కూరగాయల బేరమా? ఎంతైతే అంతా ఇవ్వాలి. తొలిదశకు 12 వేల కోట్లని ఎన్నికల గిమ్మిక్కు చేస్తోంది బీజేపీ. తరచు ఢిల్లీ వెళుతున్న జగన్ ఎందుకు కేంద్రాన్ని నిధులు అడగట్లేదు. ఎందుకోసం మీ ములాఖత్‌లు, దండాలు దస్కాలు? సీఎంకు సిమెంట్, స్టీలు, ఇసుక మీద ప్రేమ. కమీషన్లొస్తాయని కాంట్రాక్టర్లపై ప్రేమ. మనుషులను పట్టించుకొనే పరిస్థితి లేదు. రాష్ట్రంలో ప్రజలకు సమస్యొస్తే తీర్చాల్సింది రాష్ట్ర ప్రభుత్వమే. ఈమధ్య సీఎం తాను ప్రజల పక్షం అంటున్నారు. ప్రజలపక్షమో కాంట్రాక్టర్ల పక్షమో తేల్చుకోవాలి. పాదయాత్ర ప్రభుత్వాలకు కంటి పరీక్ష. చూడకపోతే పోరాటం ఉధృతం చేసి ఎన్నికల్లో వారిని గద్దె దించుతారు.

పాలనను స్తంభింపజేస్తాం

పోలవరం నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దిగిరాకపోతే ప్రతి గ్రామాన్నీ రణ క్షేత్రం చేస్తామని, పాలనను స్తంభింపజేస్తామని, సచివాలయాలను నడవనీయమని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు హెచ్చరించారు. పాదయాత్ర తరువాత పదిపదిహేను రోజులు చూస్తాం. ప్రభుత్వం స్పందించకపోతే విశాల మద్దతుతో ఐక్య పోరాటాన్ని ఉధృతం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. పోరాటం చివరికంటా సాగుతుంది. ముందు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించమంటే ప్రభుత్వం ముందు డ్యామేనంటోంది. నిరుడు జులైలో వచ్చిన వరద నిర్వాసితులకు పీడకలగా మారింది. వరదంటే ఉలిక్కిపడుతున్నారు. ఈ వరదలు ప్రభుత్వ సృష్టి. నదికి అడ్డంగా కట్ట కట్టడం వలన వరదలొస్తున్నాయి. పాదయాత్రలో తెలియని నిర్వాసితుల బాధలు అనేకం తెలిసొచ్చాయి. పట్టాలు, మందులు, మంచినీళ్లు సైతం అందించకుండా నిరుడు వరద సహాయ చర్యలపై ప్రభుత్వం చేతులెత్తేసింది. ఈ యేడు కూడా ముందస్తుగా ఏమీ సిద్ధం చేయలేదు. ఈసారి వరదొస్తే తాడేపల్లి ప్యాలెస్ ఎక్కుతారు. అశాస్త్రీయ కాంటూరు లెక్కలతో మభ్యపెట్టి మోసం చేస్తోంది సర్కారు. నిరుడు వరదలకు మునిగిన అన్ని గ్రామాలనూ ముంపు గ్రామాలుగా ప్రకటించి ఆర్ అండ్ ఆర్ అమలు చేయాలి. సీఎం జగన్ ఎందుకు ఢిల్లీ వెళుతున్నారు. కేంద్రం కాళ్లు పట్టుకుంటారో కాలర్ పట్టుకుంటారో పోలవరం నిర్వాసితుల గురించి చర్చించి నిధులు తీసుకురండి. తీసుకురాలేకపోతే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఇవ్వండి. లేదంటే మీ స్వంత ఆస్తులమ్మి ఇవ్వండి. చిన్న సమస్యలపై రీజాయిండర్లు, ఫ్యాక్ట్ చెక్ అనే మీరు పోలవరం నిర్వాసితులపై ఎందుకు సమాధానం చెప్పట్లేదు?...

మీ వెంటే రాష్ట్రం

పోలవరం నిర్వాసితుల పోరాటం వెనుక ఈ రాష్ట్రం, కోట్లాది మంది ప్రజలు ఉన్నారని ఏపీ మాజీ మంత్రి, రైతు నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. మహాధర్నాకు ఆయన సంఘీభావం, పాదయాత్రికులకు అభినందనలు తెలియజేశారు. మీ ఆవేదనను, కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమకు కూడా ఇరిగేషన్ సదుపాయం కల్పించాలంటే పోలవరం అవసరం. అందుకే ప్రజలు బయటికి రాకపోయినా హృదయాంతరాల్లో నిర్వాసితులకు మద్దతిస్తున్నారు. మీకు వ్యతిరేకం చేస్తే ప్రభుత్వానికి బుద్ధి చెపుతారు. అమాయకులులే ఏం చేసినా ఊరుకుంటారనుకుంటే పొరపాటు. జార్ఖండ్‌లో మోడీ సర్కారు అదానీకి వేల ఎకరాలు కట్టబెట్టచూస్తే రైతులు ఎదురుతిరిగారు. చివరికి ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పారు. నిర్వాసితుల సమస్య ఆషామాషీగా తీసుకుంటే ఇక్కడా అటువంటి గుణపాఠం తప్పదు. ధర్నాలో ఇంకా ఇతర వామపక్ష పార్టీల నాయకులు, సంఘాల నేతలు ప్రసంగించారు. తొలుత ఆహ్వానితులను సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు స్వాగతం పలికారు.

నేటి నుంచి జీపీ వర్కర్ల సమ్మె

విధులు బహిష్కరించనున్న 60 వేల మంది కార్మికులు, ఉద్యోగులు

- మల్టీపర్పస్ విధానం రద్దు, వేతనాల పెంపుపైనే పట్టు
- 14 డిమాండ్లతో ముందుకు
- సమ్మెకు పాలకమండలి, ప్రజలు సహకరించాలి : జేఏసీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లనున్నారు. 60 వేల మంది కార్మికులు విధులను బహిష్కరించనున్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు, వేతనాల పెంపుపైనే ప్రధానంగా వారు పట్టుపడుతున్నారు. 14 డిమాండ్లతో గత నెల ఐదో తేదీన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ రామారావుకు సమ్మెనోటీసు అందించినా సర్కారు నుంచి కనీస స్పందన రాలేదు. చర్చలకు పిలవలేదు. ఈ నేపథ్యంలోనే పంచాయతీ కార్మికులు, కారోబార్లు, బిల్‌కలెక్టర్లు సమ్మెలోకి వెళ్తున్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు, కారోబార్, బిల్‌కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్, జీవో నెంబర్ 60 అమలు, తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరుతున్నారు. వారికి ఇప్పటిదాకా గ్రామపంచాయతీ నిధుల ద్వారా వేతనాలు ఇస్తున్నారు. మొన్నటిదాకా రూ.8,500 వేతనం అందగా..ప్రస్తుతం రూ.9,500 వేతనం దక్కుతున్నది. ఆ వేతనమూ ఇద్దరు, ముగ్గురు కార్మికులు పంచుకుంటున్నారు. ఇలా చేయడం వల్ల ఒక్కొక్కరికి రూ.3 వేల నుంచి నాలుగు వేల రూపాయల వరకు మాత్రమే వస్తున్నది. అదీ నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నది. 11 నెలల నుంచి వేతనాలు ఇవ్వని జీపీలు కూడా ఉన్నాయి.

ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా వేతనాలివ్వాలనే డిమాండ్‌ను పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు తెరపైకి తెచ్చారు. బియ్యం, ఉప్పు,పప్పు ఇలా నిత్యావసరాల ధరలు భగభగ మండిపోతున్న క్రమంలో నాలుగైదు వేల రూపాయలతో ఇల్లు ఎలా గడుస్తుందని ప్రశ్నిస్తున్నారు. వేరే పనికి కూడా వెళ్లలేని దౌర్భాగ్య పరిస్థితి వారిది. ఉదయం ఆరు గంటలకు డ్యూటీకెక్కితే మధ్యాహ్నం 11 నుంచి 12 గంటల ప్రాంతంలో విధులు నుంచి ఇంటికి వెళ్తున్నారు. ఇంత వండుకుని తిని మళ్లీ సాయంత్రం కూడా పనిచేయాల్సిన దుస్థితి నెలకొంది. మోరీలు తీస్తూ, మలం ఎత్తిపోస్తూ గొడ్డుచాకిరీ చేస్తున్నా తమ శ్రమను గుర్తించరా? అని పాలకులను ప్రశ్నిస్తున్నారు. పీఆర్సీలో కనీస వేతనంగా నిర్ణయించిన రూ.19 వేలను వేతనంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలనే డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. ఎస్‌కే.డే ఇన్సూరెన్స్ పథకాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని ప్రతిపాదననూ సర్కారు ముందు పెట్టారు. మల్టీపర్పస్ విధానం కార్మికుల ప్రాణాలను హరిస్తున్నది. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కరెంటు పనిరాకపోయినా అతన్ని స్తంభంపైకి బలవంతంగా ఎక్కించగా..అతను విద్యుద్ఘాతంతో చనిపోయిన విషయం తెలిసిందే. నల్లగొండ, సిద్దిపేట, కామారెడ్డి, తదితర జిల్లాల్లో ట్రాక్టర్లు బోల్తా పడి కార్మికులు చనిపోయారు. ఈ నేపథ్యంలోనే మల్టీపర్పస్ విధానం రద్దు అంశాన్ని కార్మికులు ప్రధాన డిమాండ్‌గా ఎత్తుకున్నారు. 2023 వచ్చినా 2011 జనాభా లెక్కల ప్రకారమే గ్రామాల్లో పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. దీంతో తక్కువ మంది కార్మికులు ఎక్కువ పనిచేయాల్సి వస్తున్నది. ఈ క్రమంలోనే అవసరమున్న చోట కొత్త సిబ్బందిని నియమించాలని కోరుతున్నారు. పంచాయతీ కార్మికులు, ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాదబీమా, యూనిఫారాలు, అలవెన్స్‌లు, తదితర సౌకర్యాలను వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నారు. కార్మికులు చేస్తున్న డిమాండ్లన్నీ న్యాయమైనవే. వీటిని పరిష్కరించాల్సిన బాధ్యత సర్కారుదే.

డిమాండ్లు నెరవేర్చేదాకా సమ్మెలోనే



డిమాండ్లను పరిష్కరించే దాకా పంచాయతీ కార్మికులు, కారోబార్లు, బిల్‌కలెక్టర్లు సమ్మెలోనే ఉంటారు. ఇప్పటికే అధికారులు ఎన్నోసార్లు హామీలిచ్చారు. చేతులు దులుపుకున్నారు. హామీలు కాదు అమలు చేసేదాకా సమ్మె చేస్తాం. ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, పీఆర్సీ ద్వారా ఉద్యోగులకు, వేల వేల రూపాయల జీతాలు పెంచుకున్నరు కదా. మేం వద్దనట్లేదు. ఊర్లల్లో మోరీల్లోని మలమూత్రాలను ఎత్తిపోసి, ఇంటింటికీ పోయి కుళ్లిన చెత్తను తీసుకెళ్లి శుభ్రం చేస్తున్న కార్మికులు ముష్టి వెయ్యి రూపాయల వేతనం పెంచుతారా? జీపీ కార్మికుల్లో నూటికి 90 శాతానికిపైగా దళితులే ఉన్నారు కాబట్టి వివక్ష చూపుతున్నారా? ఇదెక్కడి అన్యాయం. వారికి కనీస వేతనాలు ఇవ్వాల్సిందే. ప్రాణాలు తీస్తున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. అర్హులకు ప్రమోషన్లు ఇవ్వాలి.

తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్

స్టడీసర్కిల్‌లో సివిల్స్ కోచింగ్
ఎంపికకు 9న పరీక్ష

- నేటినుంచే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ : డైరెక్టర్ శ్రీధర్

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీ సర్కిల్‌లో సివిల్స్ ప్రిలిమినరీ మెయిన్స్ (పది నెలల రెసిడెన్షియల్) కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు బుధవారం నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశమున్నది. ఈ మేరకు స్టడీసర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 3405 మంది అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈనెల తొమ్మిదిన ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు రాతపరీక్షను నిర్వహిస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ సర్దార్‌పటేల్ రోడ్‌లోని యూనివర్సిటీ పీజీ కాలేజీ, దోమల్‌గూడలోని ఏవీ కాలేజి, నాంపల్లిలోని సరోజినీ నాయుడు వనితా మహావిద్యాలయ, కోఠీలోని మహిళా కాలేజీతోపాటు వరంగల్ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, నిజామాబాద్‌లోని ప్రభుత్వ గిరిరాజ్ కాలేజీలో పరీక్ష ఉంటుందని వివరించారు. వంద ప్రశ్నలు కలిగిన జనరల్ స్టడీస్ పరీక్ష, 40 ప్రశ్నలు కలిగిన సీ-శాట్ పరీక్ష మొత్తం 140 ప్రశ్నలకు ఈ పరీక్షను మూడు గంటల సమయంలో నిర్వహిస్తా మని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి ఉదయం పది నుంచే అనుమతిస్తారని పేర్కొన్నారు. ఓఎంఆర్ జవాబు పత్రాల గడులను నింపేందుకు బ్లాక్ బాల్ పాయింట్ పెన్నును అభ్యర్థులు తెచ్చుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు స్టడీసర్కిల్ వెబ్‌సైట్ ww.tsstudycircle.co.inను సంప్రదించాలని కోరారు.

మోడీ వస్తున్నారని...
విద్యార్థుల గృహనిర్బంధం

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ దేశ రాజధానిలోని ఢిల్లీ యూనివర్సిటీలో గత నెల 30న ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమాన్ని విద్యా శాఖ అధికారిక యూట్యూబ్ ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఆ కార్యక్రమం లో జై శ్రీరామ్ నినాదాలు మార్మోగాయి. ప్రధాని పర్యటనను అడ్డుకుంటారేమోనన్న అనుమానంతో పోలీసులు ఆ రోజు ఉదయమే పలువురు విద్యార్థులను గృహనిర్బంధం చేశారు.

నవతెలంగాణ
ఎల్బీనగర్
బుధవారం 05 జులై 2023

ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి



నవతెలంగాణ - చైతన్యపురి

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా నాయకుడు వంగవీటి మోహనరంగా 76వ జయంతి వేడుకలను మంగళవారం కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ మహిళా విభాగం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నరహర శెట్టి, శ్రీనివాసరావు, సుమంత్, పవన్, రత్నారావు, జమదగ్ని, శ్రీనివాస్, గంగాధర్, కేవీకే రావు, అంజి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిశోర్‌ను సన్మానించిన బన్నాల ప్రవీణ్



నవతెలంగాణ- ఉప్పల్

తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌ను ప్రకటించారు. ఈ శుభ సందర్భంగా చిల్కానగర్ డివిజన్ కళ్యాణ్ పూరిలోని ఆయన నివాసంలో మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌ను చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏదుల కొండల్ రెడ్డి, ఇందనూరి రవీందర్ గౌడ్, బీరప్ప గడ్డ బాలు, కొల్లూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవన ఏర్పాటుకు కృషి

- ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీత అదనపు తరగతి గదులను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కూరగాయల మార్కెట్‌లోని ప్రభుత్వ భవనం ప్రస్తుతం నిరాశ్రయుల ఆశ్రమంగా విమెన్ రెహబిటేషన్ సెంటర్‌గా జీహెచ్ఎంసీ భవనంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆ భవనాన్ని సందర్శించి, స్థితి గతులను తెలుసుకున్నారు. తర్వాత ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులను పిలిచి ఆ భవనాన్ని తాత్కాలికంగా డిగ్రీ కలశాలకు ఇవ్వాలని ఆదేశించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ రెండు, మూడు రోజుల్లో ఖాళీ చేయించి కళాశాలకు భవనాన్ని అప్పగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జయశ్రీ, డాక్టర్ తిరుపతి, గీత, విశ్వనాథ్, శ్రీనివాస్, సాగర్ పాల్గొన్నారు.

మోడల్ స్మశాన వాటిక అభివృద్ధికి కృషి

నియోజకవర్గంలోని మోడల్ స్మశాన వాటిక అభివృద్ధికి కృషిచేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. ఉప్పల్ కూరగాయల మార్కెట్ సమీపంలోని రెడ్డి, మున్నూరు కాపు స్మశాన వాటిక పునర్నిర్మాణం కోసం రూ.1.10కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంగళవారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి



ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్మశాన వాటికలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ సాయి కిరణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మస్కా సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టిన సర్కార్

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ, బడంగ్ పేట్

వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపల్ అభివృద్ధికి రూ.10 కోట్ల 40లక్షల నిధులతో మంగళవారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రూ.5 కోట్లతో సీసీ రోడ్లు, రూ.5 కోట్ల నిధులతో చేపట్టే అతి పెద్ద రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. వార్డు నెంబర్ 1లో రూ. 80లక్షలతో, వార్డు నెంబర్ 26 లో రూ.80 లక్షలతో, వార్డు నెంబర్ 27లో రూ.80లక్షలతో,ఎార్డు నెంబర్ 25 మరో 80 లక్షలతో, వార్డు నెంబర్ 28 లో 80 లక్షలతో, వార్డు నెంబర్ 6 లో 80 లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణ పనులను చైర్మన్ అబ్దుల్లా సాది, వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించినట్లు తెలిపారు. పట్టణ ప్రగతిలో భాగంగా సమీకృతా మార్కెట్ పనులు, వైకుంఠ దామాల నిర్మాణం జరుగుతుందన్నారు. తాజాగా రూ. 25 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించినట్లు తెలిపారు. జల్‌పల్లిలో అంతకుముందు 56 పనులకు రూ. 22 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు అయ్యాయని..వీటితో సీసీ, బీటీ రోడ్లతో పాటు పలు చోట్ల రోడ్ల వెడల్పు పనులు మొత్తం 132 పనులకు గాను 43.585 కోట్ల వ్య యంతో నియోజకవర్గ వ్యాప్తంగా పట్టణ ప్రాం తాల్లో రోడ్లు వేస్తున్నట్లు వివరించారు. 100 కోట్ల తో జల్ పల్లి మున్సిపాల్టీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రూ.1200 కోట్లతో నాళాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు అందులో..110 కోట్లతో మహేశ్వరం నియోజక వర్గంలో పనులు జరుగుతున్నాయన్నారు. రూ.210 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైప్ లైన్లు, ట్యాంకులు, రిజర్వాయర్లు కడుతున్నామని చెప్పారు. గుర్రం గూడ, కుర్మల్ గూడ, జిల్లెల గూడ, బడంగ్‌పేట్‌ల వద్దరిజర్వాయర్లు పనులు జరుగుతున్నాయన్నారు.

నియోజకవర్గంలో బడంగ్ పేట్, మీర్ పేట్, జల్ పల్లీల పరిధిలోని 10 చెరువులలో 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. బడంగ్ పేట్, మీర్ పేట్, జల్ పల్లి, తుక్కుగూడ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు రూ.150 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గృహ లక్ష్మి పథకం కింద రూ. 3 లక్షలు ఇవ్వనున్నట్లు, రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. నోటరీ ఇళ్లకు క్రమబద్ధీకరణ అవకాశం ఉందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పహాడి షరీఫ్ పాఠాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మిగిలిన దర్గా ర్యాంప్ రోడ్డు పనులకు ఇటీవలే రూ. 5 కోట్ల నిధులు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వసంత, డీఈఈ వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెయిన్, సర్వీస్ రోడ్డు సుందరీకరణ పనుల పరిశీలన



నవతెలంగాణ - ఎల్బీనగర్

సరూర్ నగర్ డివిజన్ మెయిన్, సర్వీస్ రోడ్‌లో చేపట్టిన సుందరీకరణ పనులను మంగళవారం అధికారులు పరిశీలించారు. తర్వాత స్థానిక షాప్స్ యజమానులు, సరూర్ నగర్ ఆటో అసోసియేషన్, నాయకులతో అధికారులు మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇంకా హుడా బి టైప్ కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ సరూర్ నగర్‌లో రోడ్ల విస్తరణ చేసి ట్రాఫిక్ సమస్యను తొలగించాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అధికారులు ఈఈ శ్రీనివాస్, డీఈ విజయ్ కుమార్, బ్యూటీఫికేషన్ కన్సల్టెంట్ పూజని పిలిపించి అక్కడ ఉన్న పరిస్థితులను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మాజీ అధ్యక్షులు లోకసాని కొండల్ రెడ్డి, గౌని శ్రీనివాస్ గౌడ్, కిల్లా మైసమ్మ దేవాలయ కమిటీ మెంబర్ రాగం సునీల్ యాదవ్, మధునాగుల మహేందర్, ఆకుల అరుణ్ కుమార్, స్థానికులు గంగాధర్ రెడ్డి, శ్రీనివాస్, రామకృష్ణ , సరూర్ నగర్ ఆటో యూనియన్ అధ్యక్షులు ఏ .జగదీష్, రమేష్, షఫీ, శ్రీనువాస్ గౌడ్, ఆఫీద్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

జిఫ్యాట్‌లో నల్ల నరసింహారెడ్డి కాలేజీ సత్తా



నవతెలంగాణ-ఘట్కేసర్

చౌదరిగూడలోని నల్ల నరసింహారెడ్డి ఫార్మసీ విద్యార్థులు భారత స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన జిప్యాట్ (గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టి ట్యూడ్ టెస్ట్)లో జాతీయ 15, 518, 2818 ర్యాంకులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లుగా కళా శాల చైర్మన్ నల్ల నరసింహా రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆలిండియా లెవెల్లో మెరుగైన ప్రతిభ, జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు సాధించటం తమ కళాశాల ఉన్నత ప్రతిభకు నిదర్శనం అని తెలిపారు. ఈ విద్యార్థులకు ప్రభుత్వం తరపున నెలకు రూ. 12000 ఉపకార వేతనం అందుతుందని, ఇంకా మెరుగైన జాతీయ కళాశాలలో ఎం. ఫార్మసీలో సీటు వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ నల్ల ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ సి.వి కృష్ణారెడ్డి, ఫార్మసీ విభాగం అధిపతి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ భద్రతా పరికరాలు అందజేత



నవతెలంగాణ-హయత్‌నగర్

ట్రాఫిక్ రోడ్డు భద్రతా విభాగం అధికారులతో ట్రాఫిక్, రహదారి భద్రతపై సమీక్షా సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాచకొండ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్, జాయింట్ సీపీ సత్యనారాయణలు కలిసి..రూ.2కోట్లు విలువజేసే ట్రాఫిక్ సేఫ్టీ పరికరాలు బరికేడ్స్, కోన్స్, బొల్లారెడ్లు, కిట్ బ్యాగులు, సేఫ్టీ హెల్మెట్స్, ఏసీ హెల్మెట్‌లు, సన్ గ్లాసెస్, రెయిన్ కోట్స్, జంగిల్ షఉస్, వాటర్ బాటిల్, రిఫ్లెటివ్ జాకెట్స్, ఎల్ఈడీ బ్యాటన్లు, 56 ల్యాప్టాప్ కిట్స్ ఆర్టికల్స్‌ను ట్రాఫిక్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్‌లో భాగంగా జనవరి 23 నుండి జూన్ 23 వరకు చైన్ స్నాచింగ్, ఇతర ఆస్తి నేరాల నివారణ కోసం నెంబర్ ప్లేట్స్ ఉల్లంఘన లపై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మొత్తం కేసులు 69,420 నమోలు అయినట్లు తెలిపారు. ఎఫ్ఐఆర్ కేసులు199, రిపీటెడ్ నేరస్తుల పై చార్జిషీట్లు 407 కేసులు,13 మందికి జైలు శిక్ష, 55 మంది వ్యక్తులకు సామాజిక సేవ చేయడం కోర్టు శిక్షలు వేశారని పేర్కొన్నారు. మొత్తం ఒక కోటీ 56 లక్షలా 82 వేలా 800 రూపాయలు కోర్టు జరిమాన విధించిందని వెల్లడించారు. జనవరి 23 నుండి జూన్ 23 వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ మొత్తం కేసులు 9,991.., జైలు శిక్ష 132 మంది, సామాజిక సేవతో శిక్షించబడిన వ్యక్తులు 242, డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా మొత్తం జరిమానా 2 కోట్ల 43 లక్షల 10 వేల 071 రూపాయల జరిమాన వసూలు చేయబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంధన పొదుపులో రాష్ట్ర స్థాయిలో
బండ్లగూడ ఆర్టీసీ డిపోకు రెండో స్థానం



నవతెలంగాణ- నాగోల్

టీఎస్ఆర్టీసీ సంస్థలో ఇంధన పొదుపులో రాష్ట్రస్థాయిలో నాగోలు డివిజన్‌లోని బండ్లగూడ ఆర్టీసీ డిపో రెండోవ స్థానాన్ని దక్కించుకున్నట్లు డిపో మేనేజర్ ఎన్. రమేష్ తెలిపారు. నగరంలోని ఆర్టీసీ కళ్యాణ భవనంలో రాష్ట్రస్థాయి ప్రగతి చక్రం వార్షిక పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించినట్లు తెలిపారు. దీంట్లో టీఎస్ ఆర్టీసీ సంస్థలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగస్తులకు చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్‌లు అవార్డులను ప్రధానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బండ్లగూడ డిపోకు దక్కిన అవార్డును డిపో ఎస్‌డి ఐ నాగార్జున రెడ్డి, దసరా, సంక్రాంతి స్పెషల్ సందర్భంగా అత్యధికంగా ప్రతిభను కనబరిచిన కండక్టర్లు పి.విజయ, ఎం. రాణి, ఎం.అనిత, ఎమ్మెస్ రెడ్డిలు కూడా పురస్కారాలను అందుకున్నట్లు తెలిపారు. డిపో మేనేజర్ ఎన్. రమేష్ స్పెషల్ చాలెంజ్ అవార్డును అందుకున్నారు.

కమ్యూనిటీ హాల్ పనుల పరిశీలన



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లోని సాగర్ కాంప్లెక్స్ ఫేస్ 1కాలనీలో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నారు. ఈ పనులను మంగళవారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి..కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గతంలో మొదటి విడతగా రూ.70 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఇప్పుడు రెండో విడతగా కమ్యూనిటీ హాల్ బాలన్స్ వర్క్ కోసం ఎమ్మెల్యే రూ.46 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సాగర్ కాంప్లెక్స్ ఫేస్1 అధ్యక్షులు చీమర్ల కృష్ణారెడ్డి, జనరల్ సెక్రెటరీ జోగిపర్తి శ్రీనివాస రావు, పార్టీ జనరల్ సెక్రెటరీ సతీష్ చౌదరి, యూత్ అధ్యక్షులు మునగాల రాఘవేందర్ రావు, పోగుల రాంబాబు, జక్కిడి లక్ష్మా రెడ్డి, కొత్త భాస్కర్ గౌడ్, అమర్థ రెడ్డి పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న పోలీసులు

- మా భూమిపై అధికార పార్టీ నేతల పెత్తనం
- మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మీ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

తన భర్త రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే మా కుటుంబంపై పోలీసులు, అధికార పార్టీ నేతలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బోడుప్పల్ మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మీ యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆమె తమ భూమి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన భర్త టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌తో కలిసి మాట్లాడారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 85 లో తాము కొనుగోలు చేసిన పట్టా భూమిపై అధికార పార్టీ నేతలు, పోలీసులు కావాలనే రాద్దాంతం చేస్తున్నారని ఆరోపించారు. బోడుప్పల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 85లో గంగాదేవి బుచ్చయ్య పన్నాల జనార్ధన్ రెడ్డి, బుచ్చిరెడ్డిల వద్ద 2000 సంవత్సరంలో మూడు ఎకరాల ఇరవై గుంటల భూమిని కొనుగోలు చేసేందుకు అగ్రిమెంట్ చేసుకుని 2008లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని..సదరు భూమి 2010లో మోటేషన్ అయ్యిందని తెలిపారు. తన తండ్రి మరణించిన అనంతరం తన పేరునా రిజిస్ట్రేషన్ చేసుకొని పాస్ పుస్తకాలు తీసుకున్నానని..తెలంగాణ ఏర్పాటు అయ్యాక వచ్చిన తెలంగాణ పట్టా దారు పాస్ పుస్తకం కూడా వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రైతు బంధు కూడా తన ఖాతాలో జమా అవుతుందని పేర్కొన్నారు. గతంలో కూడా ఇలానే తమ భూమిలో మా ప్లాట్లు ఉన్నాయని కొందరు దౌర్జన్యానికి దిగితే..మాకు భూమి అమ్మిన వారు కేసు పెట్టడంతో విచారణ జరిపిన పోలీసులు..పక్క భూమి జీపీఏ తీసుకున్న నరసింహ అనే వ్యక్తి జీపీఏ తీసుకున్న దానికంటే అదనంగా భూమి లే అవుట్ చేసి ప్లాట్లు విక్రయించినట్లు విచారణలో తేలిందన్నారు. దీంతో జీపీఏ చేసిన వ్యక్తిపై చీటింగ్ తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని తెలిపారు. ఇలాంటి వివాదమే 2019లో వచ్చిందని గుర్తుచేశారు. అప్పుడు ఓ దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన మేడ్చల్ కలెక్టర్ మేడిపల్లి తహసీల్దారు తో విచారణ జరిపి.. తమ భూమి వ్యవసాయ భూమియేనని తేల్చి చెప్పారని వివరించారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్న తన భర్త తోటకూర వజ్రేష్ యాదవ్ బీఆర్ఎస్ సర్కార్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తుంటే..ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటూ ఇలాంటి చర్యలకు పాల్పడితున్నారని వాపోయారు. ఈ సంఘటనపై న్యాయ స్థానాన్ని ఆశ్రయించి, తమపై అనుచితంగా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకునే వరకూ పోరాడుతానని అన్నారు.

మహిళలకు అండగా కాంగ్రెస్ పార్టీ



- మల్ రెడ్డి రాంరెడ్డి

నవతెలంగాణ -ఎల్బీనగర్

మహిళలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉందని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం గడ్డి అన్నారం డివిజన్ పరిధిలో పీఎన్ టీ కాలనీలో కుట్టు మిషన్లు శిక్షణ పొందుతున్న మహిళల్ని కలిసి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారిత కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పావలా వడ్డీకే రుణాలు, రూపాయికే కిలో బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇచ్చిందని గుర్తుచేశారు. 2014 వరకు కొనసాగిన ఈ పథకాలు ఎంతో మేలు చేశాయని పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని మహిళల సాధికారత కోసం, ఆర్టీసీని బలోపేతం చేయడం కోసం మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం అమలు చేస్తామని తెలిపారు.

ఎన్నో పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు ఆశించిన మేరకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు మహిళల కోసం చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ వెంకటేష్ యాదవ్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు యాదవ్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, సూర్య, నరేందర్ పాల్గొన్నారు.

'కాలనీ సమస్యలు పరిష్కరిస్తా'



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని డీఆర్‌డీఎల్ కాలనీ సమస్యలతో పాటు పార్క్ అభివృద్ధి పనులను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్ అన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పర్యటించిన కార్పొరేటర్‌కు మంగళవారం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్క్ అభివృద్ధిలో భాగంగా టైల్స్, పార్కు చుట్టూ పుట్ పాత్‌లను వీలైనంత త్వరగా నిర్మించేలా చర్యలు చేపడుతామని తెలిపారు. కాలనీలో రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థను, పలు సమస్యలను పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. ఈ పర్యటనలో బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు రాంప్రసాద్, కరుణాకర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ సాంబశివరావు, సోమశేఖర్, సాయికుమార్, సుధాకర్ రెడ్డి సుబ్రహ్మణ్యం, వెంకటేష్, మురళీధర్ రావు, రమేష్ గౌడ్‌లు ఉన్నారు.

విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు



- ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ -నాగోల్

బ్రిటిష్ పాలకుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఐవీఎఫ్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త కొనియాడారు. నగరంలోని రవీంద్రభారతిలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మన్యం వీరుడు స్వర్గీయ అల్లూరి సీతా రామరాజు జయంతి వేడుకలను ఉప్పల శ్రీనివాస్ గుప్త జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తర్వాత అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లి.. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం ఎన్. గోపాల్ శర్మ, రచయిత్రీ డాక్టర్ విజయలక్ష్మి, మార్గం రాజేష్, ఎస్.రోజీ రంజిత్, బి.రఘుపతి, ఎం. శ్రీనివాసాచార్యులు, ఏ.మధుసూదన్, ఎం. వెంకటరమణ, శివ కృష్ణ ప్రసాద్ రాజు, డి..చక్రధర్‌లకు అల్లూరి సీతారామరాజు స్మారక పురస్కార అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీఛార్జ్ జడ్జి బూర్గుల మధుసూదన్ రావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, ఉన్నం సుబ్బారావు, మురళీమోహన రాజు, చైర్మన్ రామచంద్రరావు, నిర్వాహకులు రామకృష్ణ, చంద్రమౌళి పలువురు కవులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె



నవతెలంగాణ-ఘట్కేసర్

ఈ నెల 6 నుండి నిర్వహించనున్న గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు చింతల యాదయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కల్లూరి జయచంద్ర, సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్. సబితలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఘట్ కేసర్ మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె వాల్ పోస్టర్ ను గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి వారు మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ఈ బడ్జెట్లో కార్మికుల వేతనాలు పెంచాలని, కారోబార్లు, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని కోరారు. పీఆర్సీ నిర్ణయించినట్లు జీఓ 60 ప్రకారం రూ.19000 కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జీఓ 51 ప్రకారం మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరి విధానాన్ని అమలు చేయాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కార్మికుడికి రూ.10లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. జులై 6 నుండి నిర్వహించనున్న నిరవధిక సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, జి.నాగమణి, దాసు మహేష్, నరేష్, అశోక్, సుజాత, జయమ్మ, ఎల్లమ్మ దుర్గమ్మ కార్మికులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్ మెట్ :

ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. తర్వాత ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు నరసింహ మాట్లాడుతూ హామీల అమలులో సీఎం కేసీఆర్ ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. జనాభా ప్రాతిపదికన పేరుతో ఒక గ్రామానికి 20 మంది కార్మికులు అవసరం ఉంటే..ముగ్గురికి మాత్రమే రూ.8,500 జీతం ఇస్తూ... చాటలో తవుడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టినట్లు కార్మికుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్మికుల జీవితాలకు గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. కార్మికులకు ప్రతి నెల రావాల్సిన వేతనాలతో పాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నెల 6 నుంచి నిర్వహించ నున్న సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయ కులు శివకుమార్, బుర్ర ప్రభాకర్, గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు అంజయ్య, నాయకులు పూశయ్య , లక్ష్మమ్మ, లలిత, కవిత, జ్యోతి, లక్ష్మయ్య, శోభ, యాదమ్మ పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే మైనంపల్లి పరామర్శ

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీఆర్‌ఎస్ నేరేడ్‌మెట్ డివిజన్ మహిళా నాయకురాలు విజయలక్ష్మి భర్త ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సమాచారం తెలుసుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు మంగళవారం మృతుడి నివాసానికి వెళ్ళి కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మతుడి కుటుంబీకులు ధైర్యంగా ఉండాలన్నారు. అన్ని విధాలుగా వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఏఆర్‌కే హెూమ్స్‌లో ఎమ్మెల్యే, కార్పొరేటర్ పర్యటన

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏఆర్‌కే హెూమ్స్ వద్ద మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు, పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ముఖ్యంగా గుంతలమయమైన రోడ్లను బాగు చేయాలనీ, డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ ప్రపోజల్ ఉన్నందున, సాధ్యమైనంత వరకు ఈ పనులు కూడా పూర్తి చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, పరమేష్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణ, శోభన్, దేవేందర్, డీఈ మహేష్, సానిటరీ సూపర్వైజర్ ప్రభాకర్, ఏఈ స్వాతి పాల్గొన్నారు.



దేవదాయశాఖ పరిధి ఆలయాలకూ ఆర్థిక సాయం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాలకు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద ఆషాడ బోనాల సందర్భంగా వివిధ ఆలయాలకు అందించే ఆర్థిక సాయం చెక్కులను పంపిణీ చేశారు. సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని 167 ఆలయాల నిర్వాహకులకు రూ.కోటీ 13 లక్షల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ముందుగా అమ్మవారికి బోనాల సందర్భంగా సమర్పించనున్న చీర తయారీ పనులను మగ్గంపై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను అనేక దేశాల్లో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారనీ, ఇది మనకెంతో గర్వకారణం అన్నారు. ఈ బోనాల ఉత్సవాలను ఏండ్లుగా నిర్వహిస్తున్నప్పటికీ, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత బోనాలను రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఘనంగా జరుపుకోవాలనే ఆలోచనతోనే ప్రభుత్వ, ప్రయివేటు ఆలయాలకు అనే తేడా లేకుండా అన్ని ఆలయాలకు ఆర్థిక సాయం అందించడం కోసం ప్రభుత్వం రూ.15 కోట్లు విడుదల చేసిందని చెప్పారు. బోనాల ఉత్సవాలకు వారం ముందే ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 9వ తేదీన సికింద్రాబాద్ బోనాల ఉత్సవాల సందర్భంగా ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. 16వ తేదీన హైదరాబాద్ బోనాలను నిర్వహించే ఆలయాలకు 10, 11 తేదీల్లో ఆర్థిక సహాయం చెక్కులను అందజేస్తామని వివరించారు. గత నెల 22వ తేదీన గోల్కొండ బోనాలతో బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో ఆలయాలను పూలు, విద్యుత్ దీపాలతో అలకరించడం, పూజల కోసం వినియోగించాలని తెలిపారు. బోనాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే లక్షలాది మంది భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. వివిధ ఆలయాల వద్ద సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో భక్తులను ఆహ్లాదపరిచే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మి, కుర్మ హేమలత, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్‌లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ గౌడ్, ఉప్పల తరుణి, ఆకుల రూప, కిరణ్మయి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, మహంకాళి, బల్కంపేట ఆలయాల చైర్మన్‌లు రమేష్, సాయిబాబా గౌడ్, మనోహర్ రెడ్డి, అన్నపూర్ణ, వివిధ ఆలయాల కమిటీ సభ్యులు, ఆనంద్ పాటిల్ పాల్గొన్నారు.





మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళా సంక్షేమానికి దేశంలో మరే ఇతర రాష్ట్రం ప్రవేశపెట్టని విప్లవాత్మక పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు, ప్రతి మహిళా ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో వారు ప్రధానంగా ఎదుర్కునే రక్త పరీక్ష నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ వరకు మొత్తం 8 వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఆరోగ్య సమస్యలకి ప్రత్యేకంగా ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమంలంలో భాగంగా జిల్లాలోని 30 ప్రాథమిక/పట్టణ కేంద్రాలు, బస్తీ దవాఖానల్లో మహిళా వైద్యాధికారిణి ద్వారా వైద్య సేవలు అందిస్తున్నాం అని తెలిపారు. మంగళవారం వెంకటరెడ్డి నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమ నిర్వహణ మహిళలకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఇప్పటి వరకు మొత్తం అవుట్ పేషెంట్లు సంఖ్య 33, మొత్తం రక్త నమూనాలను సేకరించి తెలంగాణ డయాగ్నోస్టిక్స్‌కు పంపిన సంఖ్య 22, కిడ్నీ, రొమ్ము గడ్డతో అనుమానం ఉన్న ఇద్దరి మహిళలను తదుపరి చికిత్స కోసం గాంధీ, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. ఈ సందర్భంగా పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సాధారణంగా మహిళలు ఎదుర్కొనే 8 రుగ్మతల స్క్రీనింగ్, పరీక్షలు, చికిత్స, ప్రస్తుతం క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు ప్రాథమిక పరీక్షలైన యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, బరువు పెరగడం, తగ్గడం, రుతుస్రావ సమస్యలు, ఎనీమియా, పీసీవోడీ తదితర పరీక్షలు చేస్తున్నారు అని తెలిపారు. అవసరం మేరకు మైక్రో న్యూట్రియెంట్ డెఫిషియెన్సీ, వెయిట్ మేనేజ్‌మెంట్, సెక్సువల్ ట్రాన్స్‌మిటెడ్ మేనేజ్‌మెంట్, ఇన్‌ఫెర్టిలిటీ మేనేజ్‌మెంట్, మెనోపాజ్ మేనేజ్‌మెంట్, థైరాయిడ్, విటమిన్ డీ-3, బీ-12 తదితర వాటిని ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా స్క్రీనింగ్ చేయనున్నట్టు తెలిపారు. జిల్లాలోని ప్రతి మహిళా ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

'మరో స్వాతంత్ర పోరాటం అవసరం'పై సదస్సు



నవతెంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి, తెలంగాణ సాయుధ పోరాటం యోధుడు దొడ్డి కొమరయ్య అమరత్వం పొందిన రోజు సందర్భంగా కమలానగర్ ఆఫీసు హాలులో "మరో స్వాతంత్ర పోరాటం అవసరం" అనే అంశంపై సదస్సు జరిగింది. ప్రారంభ సూచికగా అల్లూరి సీతారామరాజు, దొడ్డి కొమురయ్య చిత్రపటాలకు సదస్సుకు అధ్యక్షత వహించిన జి.శివరామకృష్ణ, ముఖ్య ఉపన్యాసకుడిగా వచ్చిన సురేష్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా అధ్యక్షుడు జి.శివరామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం దాని కోసం అనేక విధాలుగా పోరాటగమనాన్ని వివరించారు. సీతారామరాజు పోరాటం ఒక మార్గం దొడ్డి కొమరయ్య గారిది నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాటం జరిగిందన్నారు. ఇవన్నీ భారత ప్రజలను కదిలించిందని చెప్పారు. ప్రధాన వక్త సురేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ శాంతియుత పోరాటం ఒక రూపమైతే, స్వాతంత్రం సిద్ధించడానికి అనేకమంది బలిదానాలు కూడా కారణమయ్యాయని చెప్పారు. భగత్ సింగ్ పోరాటం యువకులను ఉత్తేజపరిచిందనీ, భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల ఆత్మ బలిదానం బ్రిటీష్ పాలకులకు గుండెల్లో ఫిరంగులు మోగించాయని చెప్పారు. తెలుగు బిడ్డ అల్లూరి సీతారామరాజు ఆదివాసుల హక్కుల కోసం మన్యం వీరుడిగా వారి మన్యం ప్రజలను మమేకం చేసి బ్రిటీష్ వారినిని గడగడ లాడించారని చెప్పారు. దొడ్డి కొమురయ్య అమరత్వం నిజాం పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి నాంది పలికారని చెప్పారు. ఇలాంటి పోరాటాలు ఫలితంగా వచ్చిన స్వాతంత్రం బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారత పౌరులందరికీ సమాన అవకాశాలు కల్పించే వీలు ఉన్నప్పటికీ, నేటి పాలకులు మానవ హక్కులను హరించటం, పేద ప్రజలు పీడించడం, తమ వారైనా పెద్ద పెట్టుబడిదారులకు దేశాన్ని దేశ సంపదను సమర్పించటం చేస్తున్నారని చెప్పారు. ఓటు నోట్లతో కొనే పద్ధతిని అమలుచేసి రాజ్యాంగ స్ఫూర్తిని తూట్లు పొడుస్తున్నారని చెప్పారు. ఎదిరించిన వారి మీద దేశద్రోహ కేసులు, వేధించటం, హింసించటం హత్య చేయటం చేస్తున్నారని తెలిపారు. ఈ దశలో స్వాతంత్ర పోరాట యోధుల స్ఫూర్తితో మరొక స్వాతంత్ర పోరాటాన్ని నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సులో స్ఫూర్తి గ్రూపు బాధ్యులు శ్రీమన్నారాయణ అల్లూరి సీతారామరాజు దొడ్డి కొమరయ్యతోపాటు వివేకానందుడు, పింగళి వెంకయ్య వర్ధంతి కూడా ఉండటం వారిని స్మరించుకోవాలని చెబుతూ నివాళులర్పించారు. పి బీ చారి పద్మ భూషణ్ డాక్టర్ ఎస్ రావు డాక్యుమెంటరీ సినిమా తీయటం గురించి వివరించారు. సదస్సు అనంతరం సభ్యులందరూ చిత్రపటాలకు పూలు అర్పించి నివాళులు అర్పించారు. ఈ సదస్సులో గొడుగు యాదగిరిరావు, పాష, ఆర్‌ఎస్‌ఆర్ ప్రసాద్, వెంకటేశ్వర రావు, దుర్గాచారి, రుక్కయ్య, గగన్ కుమార్, శివ నారాయణ, వెంకట్, బసవ పున్నయ్య, గోపి, గౌసియా, దేవి రెడ్డి, కేసీఆర్ దాస్, చంద్రశేఖర్, నరసయ్య పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-బేగంపేట

సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు డి.నాగేందర్ రాజ్, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వేద పండితులతో శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతర మహెూత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో రాము, మల్లికార్జున్, శివసింగ్, జానకిరాము, పాషా భాయ్, బొట్టు ప్రదీప్, దీరజ్, జయంత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



క్రిశాంక్ సొంత నిధులతో డ్రయినేజీ ఏర్పాటు

నవతెలంగాణ-కంటోన్మెంట్

అంబేద్కర్ హైట్స్‌లో స్థానికులు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ఖనిజ సంపద అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిశాంక్ సొంత నిధులతో డ్రయినేజీ ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మంగళవారం రూ.లక్ష విలువ చేసే మట్టి పైపులను కూడా తెప్పించారు. ప్రతి ఏడాదీ వర్షాకాలంలో డ్రయినేజీ పొంగిపొర్లడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారనీ స్థానికులు ఈ సమస్యను క్రిశాంక్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన క్రిశాంక్ వెంటనే తన సొంత నిధులతో డ్రయినేజీ పైపులను ఏర్పాటు చేసి అందజేశారు.

పాదయాత్రపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



నవతెలంగాణ-కాప్రా

ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కాప్రా మున్సిపల్ అధికారులతో కలిసి రేపటి నుంచి చేపట్టబోయే పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కాప్రా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శంకర్, కార్పొరేటర్, జీహెచ్ఎంసీ వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి డివిజన్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులు, జరుగుతున్న పనులు, చేపట్టబోయే పనులను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి కాలనీలో ఎదురయ్యే సమస్యలు డ్రయినేజీ, తాగునీరు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, పార్కు డెవలప్మెంట్, స్ట్రీట్ లైట్లు, ఫాగింగ్, లాంటి ఇతరత్రా ప్రజా సమస్యలను ప్రజల ద్వారా నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాల పనితీరు, సమస్యల పరిష్కార వివరాలు ప్రజలకు అవగాహన కల్పించాలనీ, అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాప్రా మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కాప్రా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హరిలాల్, జలమండలి డీజీఎం సతీష్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఎంహెచ్ఓ డాక్టర్ స్వప్న రెడ్డి, కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు అశోక్, షానవాజ్, డి. ఈ.రూప, ఏఈలు అభిషేక్, కీర్తి, స్వరూప, స్రవంతి, శానిటేషన్ సూపర్వైజర్ నాగరాజు, ఎలక్ట్రికల్ డీఈ రవీందర్, హార్టికల్చర్ మేనేజర్ నరసింహారావు, నరోత్తంరెడ్డి, ఎంటమాలజీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ అల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 3 దశల పోరాటంలో భాగంగా మంగళవారం డివిజనల్ ఉప ట్రెజరీ అధికారి మేడ్చల్-మల్కాజిగిరి ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు ప్రతి నెలా మొదటి తేదీనే పెన్షన్లు చెల్లించాలనీ, 2023 వేతన సవరణ కమిషన్‌ని నియమించాలనీ, అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో నాణ్యమైన వైద్యం అందించాలనీ, పెన్షనర్లకు మినిమం పెన్షన్ రూ.9వేలకు పెంచాలనీ, పెన్షనర్లకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, బాలగంగాధర్, టి.నిరంజన్, కమలకుమారి, జి.ఆర్.విజయ్ కుమార్, అశోక్, మురళీ మోహన్, నరసింగరావు, సూర్యకుమార్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్

నవతెలంగాణ-కాప్రా



ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ కుషాయిగూడలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను 25 ఏండ్లుగా మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని పాఠశాలల్లోని పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు అందజేశారు. క్రీడా సామాగ్రి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు, ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి బ్యాచ్‌లను విద్యార్థులకు అందజేశారు. ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ వస్తున్నట్టు తెలిపారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గడ్డం యాదగిరి, రాఘవరెడ్డి, అంజిరెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మెన్ పత్తి కుమార్, పోచయ్య గౌడ్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, పెద్ది శ్రీనివాస్, నీరజారెడ్డి, లింగం నాయక్, ఆనంద్ రాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నాలా నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-మల్కాజిగిరి



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని సత్య రాఘవేంద్ర కాలనీలో కొనసాగుతున్న నాలా నిర్మాణ పనులను కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. నాలా పనుల ను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, సంపత్ రావు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడలో కార్పొరేటర్ శ్రీదేవి పర్యటన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కుషాయిగూడలో పర్యటించారు. కుషాయిగూడ బస్తీ లో విక్రాంత్ వైన్స్ వెనక రోడ్డు నుంచి చివరి రోడ్డు వరకు సుమారు 9 నుంచి 11 రోడ్లలో కొత్తగా మంజీరా పైప్ లైన్‌ను సుమారు 2 నుంచి 3 కిలోమీటర్ల మేర పైప్ లైన్ ఏర్పాట్లను కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ వాటర్ పైప్ లైన్ పనులు నిరంతరాయంగా ఆగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వాటర్ లైన్లు వేసిన వెంటనే రోడ్డు మరమ్మత్తులు కూడా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కుషాయిగూడలోని పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. దానికి కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలను రానున్న రెండు నెలల్లో పరిష్కాస్తామని చెప్పారు. వాటర్ పైప్ లైన్ పనులు ప్రారంభించినందుకు అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల శ్రీకాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు పనగట్ల చక్రపాణి గౌడ్, చిత్తుల కిషోర్ ట్రెసరర్ వాసుదేవ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్లు చిన్నోజీ వరప్రసాద్, బ్రహ్మచారి, బాల నర్సింహా, వెంకులు, ఆర్గనైసింగ్ సెక్రెటరీ నర్సింగ్ రావు, దినేష్, మణి కిరణ్, సెక్రెటరీలు చల్లా సూరి, గణేష్, రాజు, శంకర్, రాంచందర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

గురు పౌర్ణిమ వేడుకల్లో ఎమ్మెల్యే మైనంపల్లి

నవతెలంగాణ-బేగంపేట



గురు పూర్ణిమ దినోత్సవ వేడుకలను సాయిబాబా ట్రస్టు ఆనంద్ బాగ్, ఆర్‌యూబీ పక్కన ఆనంద్ బాగ్ నందులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరైనట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

కనీస సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



అన్ని డివిజన్‌లలో ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాల కల్పనకు తాను ప్రాధాన్యత ఇస్తున్నట్టు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చెప్పారు. మంగళవారం ఆయన నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డితో కలిసి డివిజన్ పరిధిలోని యాప్రాల్ భగత్ సింగ్ నగర్, ఎస్వీ నగర్, సూర్య నగర్‌లో రూ.51 లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమమే తన ఏకైక ధ్యేయమన్నారు. అన్ని కాలనీల అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. కాలనీలో ఎలాంటి సమస్య ఉన్నా తనకి చెబితే పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, డీఈ మహేష్, ఏఈ సజన, గోకుల్ చిత్ర, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రావు, జయరాం, చెన్నా రెడ్డి, శివ, మహేష్, మధుసూదన్ రెడ్డి, రాజేష్, శ్రవణ్, యాదగిరి, మహేష్, రాజు, మోహన్ గోపి, సాయి గౌడ్, నవీన్, అవినాష్, అకిత్, శోభ, ఆర్తి దీనదయాళ్, రమాదేవి, విజయ లక్ష్మి, పరిమళ, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

వరద ముంపు సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



వరద నీటి ముంపు సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చెప్పారు. మంగళవారం ఆయన 135 వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్‌తో కలిసి కమలాలయ కాలనీ వేదివిహార్ దగ్గర బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీకి సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని కాలనీవాసులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, సెక్రటరీ డివిఎస్ శర్మ, నాయకులు టీవీ భాస్కర్, అనిల్ కిషోర్‌గౌడ్, శ్యాంసుందర్, మల్లెల శివ, లక్ష్మణ్, సయ్యద్ మోసిన్, మల్లేష్, స్వప్న, అమృత, మున్సిపల్ అధికారులు ఈఈ రాజు, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

ఎస్వీనగర్‌లో ఇంటింటికీ బీజేపీ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మహా జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ డివిజన్ పరిధిలోని ఎస్వీనగర్‌లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాజిద్, అబ్దుల్, ఇన్‌చార్జి జిజూ విజయన్, మహేష్, సాయి బాబా, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డికి అధ్యక్ష పదవి రావడంతో రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలో బీజేపీ దెవలప్మెంట్ కార్పొరేటర్ ఆఫీస్ పాన్ బజార్ పరిధిలో టపాకాయలు కాల్చి బ్యాండ్ మేళాలతో మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు ఆకుల ప్రతాప్ పాల్గొన్నారు. నవతెలంగాణ-బేగంపేట



అల్లూరి సీతారామరాజు 125వ జయంతి



నవతెంగాణ-కాప్రా

అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకల సందర్భంగా మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డులో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్ర మోహన్, ఉల్లెం బాలరాజు, సుఖేందర్ రెడ్డి, మల్లారెడ్డి, గడియారం రామకృష్ణ, దండెం నరేందర్, ప్రసాద్, కొయ్యడ జయపాల్, నవీన్ గౌడ్, రాములు, పూస రమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ : కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయిన్‌పల్లిలో స్వామి వివేకానంద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద అల్లూరి సీతారామ రాజు 125 వ జయంతి, స్వామి వివేకానంద 121 వ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి, అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంక్షేమ సంఘం అధ్యక్షుడు మద్ది భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శశి రాజ్ యాదవ్, సభ్యులు దయానంద్ యాదవ్, ప్రకాష్ యాదవ్, మల్లేష్ యాదవ్, ముత్యాలు, జ్ఞాన్ ప్రకాష్, జిత్తు, కృష్ణ, బాలరాజ్, కిషన్, మధు సుధాకర్, వరప్రసాద్, జైరాజ్, చిన్నికృష్ణ, రవీందర్, చోటు, మౌల, తదితరులు పాల్గొన్నారు.



జవహర్‌నగర్ : జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కార్మికనగర్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించిన కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి మంగ యాకయ్య కురుమ. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మారోజు సోమాచారి, కేవైసీఎస్ జిల్లా నాయకులు జంగిడి శ్రీనివాస్ కురుమ, బూడిద నరేందర్, అంబటి వెంకటేష్, సునీల్ మాయ, కోటి శీను కురుమ, మంగ భాస్కర్ కురుమ, రేగు మహేందర్ కురుమ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-అంబర్ పేట

అభివృద్ధి పనులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని రఘునాథ్ నగర్,న్యూ పటేల్ నగర్ లో స్థానిక అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానికంగా జరగాల్సిన అభివద్ధి పనులు డ్రయినేజీ లైన్లు, మంచినీటి పైపులైన్లు, నూతన సీసీ రోడ్ల పనుల పురోగతిని సంబంధిత అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా చేపట్టవలసిన అభివద్ధి పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారు. వచ్చే పండుగలను దష్టిలో పెట్టుకొని పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి ఏఈ యాదగిరి రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-అంబర్‌పేట



మహిళల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని బీఆర్ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్‌లో లారా ఉమెన్స్ క్లౌడ్ కిచెన్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఎడ్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫుడ్ ఇండస్ట్రీలో పాల్గొనడం చాలా హర్షనీయమన్నారు. వీరికి సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తామని తెలిపారు. క్వాలిటీ, శుభ్రత పాటిస్తే తప్పక వ్యాపారం అభివృద్ధి చెందుతుందన్నారు. మాజీ కార్పొరేటర్ పులి జగన్, విజిత రెడ్డి, జనార్దన్, జేడీ రాహుల్, దిలీప్ కుమార్, బాబా గౌస్ పాషా, మహేష్ గంగా పుత్ర, పీసీఐ సంస్థకు చెందిన ఏడీ ఎబెనెజర్, వినోదకుమార్, శ్రీనివాసులు, జాకబ్, లారా క్లౌడ్ కిచెన్ కు చెందిన లత రవి, సభ్యులు పాల్గొన్నారు.

బస్తీల్లో పేరుకుపోతున్న చెత్త

- పట్టించుకోని జీహెచ్ఎంసీ శానిటరీ విభాగం
- వ్యాధులు ప్రబలే వేళ నిర్లక్ష్యం

నవతెలంగాణ-బంజారాహిల్స్

వ్యాధులు ప్రబలే వేళ నిర్లక్ష్యంతో నగరం దుర్గంధ బరితంగా మారుతుంది. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ జూబ్లీహిల్స్ ఖైరతాబాద్ సోమాజిగూడ వెంకటేశ్వర కాలనీ జూబ్లీహిల్స్ డివిజన్‌లలో ప్రధానంగా ఉన్న బస్తీల్లో అలాగే ఖాళీ స్థలాల్లో ప్రధాన రహదారులపై వ్యర్థాలు వేయడంలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నది. గతంలో ఉన్న చెత్త డబ్బాలను తొలగించడంతో రోడ్లపైనే చెత్తను విచక్షణారహితంగా వేస్తుండడంతో ఒకచోట వేసిన చెత్త అర కిలోమీటర్ వరకు పాకుతుంది. ఎండలు తగ్గి వాన కాలంలోకి ప్రవేశించినా కనీస చర్యలకు ఉపక్రమించకపోవడంపై స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.నూతనంగా వార్డు కార్యాలయాలు ప్రారంభించినా క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని స్థానికులు ఎద్దేవా చేస్తున్నారు.



ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభమై వారాలు గడుస్తున్నాయి దుర్గంధపు వాసనలో విద్యార్థులు ముక్కు మూసుకొని వెళ్లడం తప్ప మరో మార్గం కనిపించడం లేదు. అధికారులు సిబ్బందికి సిబ్బంది పారిశుధ్య కార్మికులకు ఒకరిపై ఒకరు నేపము వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

ఇటీవల కాలంలో బోరబండలోని ఓ ప్లాస్టిక్ కవర్‌లో సగం దేహంతో ఓ చిన్నారి మృతదేహం వ్యర్థాలలో కనిపించడం కలకలం రేపిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే బంజారాహిల్స్‌లో గతంలో వ్యర్థాలలో ఓ చిన్నారి మృతదేహాన్ని పారవేసిన ఘటన మర్చిపోలేనిది. ఇలా వ్యర్థాలు ఎక్కువ అవ్వడం వలన ఇటువంటి సంఘటనలు పునరావృత్తమైతాయని పలువురు రాజకీయ నేతలు, సామాజికవేత్తలు అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. కఠినమైన చర్యలు తీసుకోకపోతే ప్రజలు అనారోగ్యాల బారి నుంచి కాపాడడం చాలా కష్టమని పలువురు అంటున్నారు. ప్రయివేటు వ్యక్తులకు వ్యర్థాల తరలింపు ప్రక్రియను అప్పజెప్పినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఎందుకు కొనసాగుతుందో అర్థం కాలేని పరిస్థితిలో అధికారులు, ప్రభుత్వం ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



లష్కర్ బోనాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి



- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి
- బోనాల పండుగ సందర్భంగా ఏర్పాట్లపై సమీక్ష

నవతెలంగాణ-ఓయూ

లష్కర్ బోనాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ఆదేశించారు. ఆషాఢ మాసం బోనాలు పండుగను పురస్కరించుకొని మంగళవారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ లష్కర్ బోనాలు పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల్లో బోనాలకు తగిన ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని దేవాలయాల్లో విద్యుత్ దీపాలు ,నిరంతర శానిటేషన్, మంచినీటి సరఫరా ఏర్పాట్లను అధికారులు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైన దేవాలయాలకు మరమ్మత్తులు ,రోడ్లు, అవసరమైతే కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. హార్టికల్చర్ విభాగం అధికారులు దేవాలయ పరిసరాల్లోని చెట్ల కొమ్మలను తొలగించాలని తద్వారా అమ్మవారి ఊరేగింపులో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని దేవాలయాలను సందర్శించి వాటికి అవసరమైన ఏర్పాట్లను, వసతులను గుర్తించి బోనాలకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఎంసీ, శానిటేషన్, ఇంజనీరింగ్, ఎంటమాలజీ, టౌన్ ప్లానింగ్ ,ఎలక్ట్రిసిటీ, హార్టికల్చర్, జలమండలి విభాగ అధికారులు పాల్గొన్నారు.

మట్టిలో మాగణం మాగి వెంకన్న



- రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రో.ఆర్.లింబాద్రి

నవతెలంగాణ-ఓయూ

మట్టిలో మాగణం డా.మాగి. వెంకన్న అని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రో.ఆర్.లింబాద్రి అన్నారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల, పొలిటికల్ సైన్సు విభాగం ఆడిటోరియంలో డా.మాగి వెంకన్న టీఎస్‌పీఎస్సీ / ఏపీపీఎస్సి, జేఎల్, డీఎల్, పీఎల్ విద్యార్థుల అభ్యర్థుల కోసం డా.మాగి.వెంకన్న రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకన్న లాంటి మట్టిలో మాగణలు రాష్ట్రనికి అవసరం ఉందన్నారు. ఓయూ వీసీ ప్రో.రవీందర్ మాట్లాడుతూ డా.వెంకన్న రాసిన పుస్తకం ఎంతో మందికి ఉపయోగ పడుతుందని,ఇలాంటి పుస్తకాలు మరిన్ని రాయాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. మాజీ టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ ప్రో.గంట.చక్రపాణి మాట్లాడుతూ కడు పేదరికంలో పుట్టి పుస్తకం రాసిన వెంకన్నను అభినందించారు. వెంకన్నను నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రో.పప్పుల.లక్ష్మి నారాయణ,డీన్ ప్రో.మురళీ కృష్ణ,డా.ఉపేందర్, డా.రాజేష్,డా.సమున్నత, డా.రంజీత్,డా.శ్రీనివాస్, అంజి,శంకర్ లు పాల్గొన్నారు.

దున్నేవానికే భూమి కావాలన్న వీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య

- సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె గోవర్ధన్



నవతెలంగాణ-అడిక్ మెట్

దున్నేవానికే భూమి కావాలని దొరలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిన వీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె గోవర్ధన్ అన్నారు. మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 77 వ వర్ధంతి సందర్భంగా విద్యానగర్ సీపీ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భూమి కోసం, భుక్తి కోసం,పీడిత ప్రజల విముక్తి కోసం,వెట్టి చాకిరికి వ్యతిరేకంగా జరిగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందు భాగాన నిలిచి దున్నేవానికే భూమి కావాలని దొరలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపాడు అని తెలిపారు. ఈ ఉద్యమం ఉధతం అవుతే వారి ఆటలు సాగవని భావించిన రజాకార్లు, విసునూరు రామచంద్ర రెడ్డిలు వారి ప్రయివేటు సైన్యం జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందిన తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అని తెలిపారు. ఆనాడు రజాకార్ల మాదిరిగానే ఈనాడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నించే గొంతులపై రాజ్య నిర్బంధను ప్రయోగిస్తున్నారన్నారు. అక్రమ ఉపా కేసులకు వ్యతిరేకంగా సమర శిలా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు జీ అనురాధ, పీఓడబ్ల్యు నగర ప్రధాన కార్యదర్శి ఎం సరళ, పీడీఎస్‌యూ నాయకులు గణేష్, నవీన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకో వాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రీడ్ ఇండియా గ్రూప్ ఆఫ్ లైబ్రరీ స్ ఆధ్వర్యంలో 50 మంది ప్రతిభవంతులైన రచయితలతో 100 పుస్తకాల ప్రత్యేక సేకరణ సెట్ ఇంటింటికి గ్రంథాలయం పేరుతో "జ్ఞాన దీపిక" ఆవిష్క రణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, కడప ఎక్సైజ్ డీఎస్పీ విశ్వక్సేనుడు వినోద్, ప్రముఖ రచయితలు వశిష్ట వంశీ, వంగిపురం శ్రీనాథ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జాయిం ట్ కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత యువత సోషల్ మీడియా మత్తులో విలువైన కాలాన్ని వధా చేస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియా మత్తులో చదువుని నిర్లక్ష్యం చేస్తూ కాలం వృధా చేస్తూ ఎవరితో సంబంధంలేని ఉపయోగలేని ప్రపంచాన్ని సష్టించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కడప ఎక్సైజ్ డీఎస్పీ విశ్వక్సేనుడు వినోద్ మాట్లాడుతూ ప్రతీరోజు కొంత సమయం పుస్తక పఠనానికి కేటాయించడం వలన క్రమశిక్షణ అలవడుతుం దన్నారు. పుస్తక పఠనంతో మనసుకు ప్రశాంతత కొత్త విషయాలు నేర్చుకోవాలని ఉత్సాహం ఏర్పడతాయని తెలిపారు. అనంతరం గ్రీన్ ఇండియా గ్రూప్ ఆఫ్ లైబ్రరీస్ నిర్వాహకులు రామ్మోహన్ రెడ్డిని అభినందించారు.

బీదాల బస్తీలో పర్యటించిన కార్పొరేటర్ సామల హేమ

నవతెలంగాణ-ఓయూ



కార్పొరేటర్ సామల హేమ బీదాల బస్తీలో మంగళవారం పర్యటించారు. బస్తీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రూ.30 లక్షల వ్యయంతో పనులు చేపట్టినట్టు తెలిపారు అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య ఉన్న తమ దష్టికి తీసుకురావాలని కోరారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ కౌశిక్, డీఈఈ సువర్ణ స్థానికులు పాల్గొన్నారు.

విప్లవకారుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు



- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

నవతెలంగాణ-అడిక్‌మెట్

స్వతంత్ర సంగ్రామంలో విప్లవ జ్యోతిని రగిలించిన విప్లవకారుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పైన ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల హకుల సాధన కోసం నాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అల్లూరి ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని చెప్పారు. సీతారామరాజు వంటి వీరుల స్ఫూర్తితో ఎందరో దేశ పౌరులు నాటి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ప్రజల కోసం పోరాడే త్యాగధనుల జీవితాలు విశ్వజనీనమైన స్ఫూర్తిని పంచుతాయన్నారు. అల్లూరి త్యాగాలను స్మరించుకొంటూ రేపటి తరాలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ రమేష్ రామ్ ,కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు మహేందర్ బాబు , మహంకాళి జిల్లా ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కో కన్వీనర్ టి. రమేష్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ గంగపుత్ర గారు, కేశవ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు

పైప్‌లైన్ ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేయాలి

- గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-అడిక్‌మెట్



గాంధీనగర్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద లో ప్రెషర్ సమస్యను పరిష్కరించడానికి ఏర్పాటు చేస్తున్న టీ జంక్షన్, నూతన పైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అధికారులను కోరారు. మంగళవారం జలమండలి అధికారులతో కలిసి ఆర్టీసీ క్రాస్ రోడ్ ప్రధాన రహదారిలో పైప్‌లైన్ పనులను పర్యవేక్షించారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ రాకపోకలకు ప్రజలకు ఎక్కువ కాలం ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. టీ జంక్షన్ ఏర్పాటుతో డివిజన్ లో నెలకొన్న మంచినీటి లో ప్రెషర్ సమస్యను అధిగమించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు వినయ్ కుమార్, జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ కార్తిక్ రెడ్డి, మేనేజర్ కష్ణ మోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్, బీజేపీ నాయకులు పి.నర్సింగ్ రావు,అకుల సురేందర్,ఆనంద్ రావు, బాలు,సుధాకర్, వాటర్ వర్క్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్లోబల్ ఎడ్యుకేషన్‌లో అగ్రగామిగా జలాల్ అభాద్ యూనివర్సిటీ

నవతెలంగాణ-హిమాయత్ నగర్



గ్లోబల్ ఎడ్యుకేషన్‌లో చాలా కాలంగా జలాల్ అభాద్ స్టేట్ యూనివర్సిటీ అగ్రగామిగా ఉందని డీన్, డైరెక్టర్ డాక్టర్ దీపక్ అన్నారు.మంగళవారం ఒక హోటల్‌లో 'విదేశీ వైద్య విద్య డ్రీమ్ కన్సల్టెన్సీ' అనే అంశంపై సమావేశం నిర్వహించారు. సందర్భంగా దీపక్ మాట్లాడుతూ దేశీ వైద్య విద్యలో జలాల్ అభాద్ స్టేట్ యూనివర్సిటీ కిర్గిస్తాన్ ఉత్తమమైందన్నారు. ఎంబీబీఎస్ అబ్రాడ్‌లో తమ యూనివర్సిటీ అగ్రగామిగా ఉందన్నారు. నాణ్యమైన వైద్య విద్యను అందిం చడంలో అలాగే వైద్య రంగంలో పరిశోధనలకు ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన ఉత్తమ కళాశాలలో ఒకటని వివరించారు.అంతర్జాతీయంగా విద్యార్థులకు అన్ని ప్రాథమిక సౌకర్యాలతో పాటు ఆహ్లాదకరమై వాతావరణంలో విద్యను తక్కువ ఫీజులతో అందిస్తున్నామని ఆయన తెలిపారు. పరిశోధన రంగంలో స్కాలర్ షిప్‌లతో పాటు ప్లేస్‌మెంట్‌లు,ఫెలోషిప్‌లను అందిస్తున్నామన్నారు. వత్తిపరమైన పురోగతిని కోరుతూ స్థాపించబడిన స్పాన్సర్ సంస్థల ద్వారా అంతర్జాతీయ దరఖాస్తుదారులను స్వాగతిస్తున్నామన్నారు.ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన తమ యూనివర్సిటీలో చేరి డాక్టర్ కావాలన్నా తమ కలను సాకారం చేసుకోవాలని ఆయన సూచించారు.



స్టార్ హాస్పిటల్ వైద్యానికి విశిష్ట అవార్డు

నవతెలంగాణ-బంజారాహిల్స్

స్టార్ హాస్పిటల్ వైద్యానికి విశిష్ట అవార్డు వరించింది. ఆంధ్రప్రదేశ్ గుంటూరులోని డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ చైర్మెన్ అండ్ కమిటీ, కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ లోకేశ్వరరావు సజ్జా, స్టార్ హాస్పిటల్‌కు వైద్య రంగంలో 2022 సంవత్సరానికి గాను ఈ అవార్డును ప్రకటించింది. ఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు సోమవారం హైదరాబాద్ స్టార్ హాస్పిటల్ డాక్టర్ లోకేశ్వరరావు సజ్జ, సజ్జా హార్ట్ ఫౌండేషన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టొబాకో బోర్డు మాజీ చైర్మెన్ వై.రఘునాథ బాబు, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, కమిటీ సభ్యులు,డాక్టర్ జీవీరావు, యలవర్తి పవన్ కుమార్‌లు ఈ అవార్డ్ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు.

సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ఎంపిక చేసిన గ్రంథాలు..

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కవిత, కథ, అనువాద ప్రక్రియల్లో తొలి పుస్తకం తామే ముద్రించి ఇస్తామని జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి కుటుంబానికి చెందిన సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ఇచ్చిన ప్రకటనకు మంచి స్పందన లభించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 45 మంది కవయిత్రులు, రచయిత్రులు తమ రచనల్ని పరిశీలనకు పంపారు. నిపుణులు వాటిని పరిశీలించి పది రచనలను ఎంపిక చేశారు. వరిగొండ సత్య సురేఖ, శ్రీదేవి వేణుగోపాల్(ఊరి పేరు రాయ లేదు),ఆకురాతి పల్లవి (బెంగళూరులో ఐఎఎస్ అధికారిగా పనిచేస్తున్నారు),వల్లె దీక్షిత గౌడ్(దుబ్బాక), చిన్నపట్ల హరిప్రియ (సంగారెడ్డి), స్ఫూర్తి కందివనం(మహబూబ్ న గర్),ఎం.ప్రణవి (నిజామాబాద్), కైకాల సుమలత (గుడివాడ), పెండ్యాల గాయత్రి (ప్రకాశం),తన్నీరు శశికళ (నాయుడుపేట) ల రచనలు ఎంపికయ్యాయని మేనేజింగ్ ట్రస్టీ సి.గంగ, ట్రస్టు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరి రచనలను ముద్రించి ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లో ఉన్న తెలంగాణ సారస్వత పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగే డాక్టర్ సి.నారాయణరెడ్డి 92వ జన్మదినోత్సవంలో ఎంపికైన కవయిత్రులు, రచయిత్రుల సమక్షంలో ఆవిష్కరించి ప్రతులు వారికి అందజేయనున్నట్లునున్నట్టు పేర్కొన్నారు. వివరాలకు 94400 49323 ను సంప్రదించాలి.

నాయి బ్రాహ్మణుల కమిటీ హాలుకు స్థలం కేటాయింపు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నాయి బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించి ,నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వారికి రహమత్ నగర్ డివిజన్‌లో ఆరోగ్య నగర్‌లో అంగన్వాడి స్కూల్ పక్కన గల 120 గజాల స్థలాన్ని కేటాయించి పట్టా పేపర్లను, జీహెచ్ఎంసీ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ రమేష్ తో కలిసి మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు కరెంటు రాయితీలు, అదేవిధంగా బీసీ బంధులో ప్రతీ ఒక్కరికి లక్ష రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని అర్హులైన బీసీ లందరూ బీసీ బంధుకు అర్జీలు పెట్టుకోవాలని, తన వంతు సహాయం అందిస్తానని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారులు, రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి, యూసుఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య రావు, అన్ని డివిజన్ల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి రాంబాబు కృషి



- బీఆర్‌టీయూ ఉపాధ్యక్షుడు మారయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

కార్మికుల సమస్యలు పరిష్కారానికి అహర్నిశలు బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ కృషి చేస్తున్నారని బీఆర్‌టీయూ ఉపాధ్యక్షుడు వేముల మారయ్య అన్నారు. బుధవారం జి.రాంబాబు యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి లోని బీఆర్ఎస్ అనుబంధ సంఘం బీఆర్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకురల సమావేశంలో వేముల మారయ్య, రాష్ట్ర కనీస వతనాల సలహా మండలి సభ్యుడు పి. శివశంకర్, ఐటీసీ పీఎస్ పీడీ ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు టి.వి.లక్ష్మణ్ కుమార్, బీఆర్టీయూ భద్రాది కొత్తగూడం జిల్లా అధ్యక్షుడు శంకర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. రాంబాబు యాదవ్ కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, ముఖ్యమంత్రి కేసీఆర్‌ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారని తెలిపారు. బుధవారం బాగ్ లింగంపల్లి బీఆర్‌టీయూ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున రాంబాబు యాదవ్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు హాజరవుతారన్నారు. అదే విధంగా పలు ప్రాంతాల్లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

'మంగలి వృత్తికి ప్రభుత్వం జీఓ ఇవ్వాలి..'

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



మంగలి వృత్తి పనిని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగలి వారే చేసేలా ప్రభుత్వం జీఓ విడుదల చేయాలని నాయి బ్రాహ్మణ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగలి వత్తికి సంబంధించిన పనులను కేవలం మంగలి కులస్తులు మాత్రమే చేయాలి అని కోరుతూ హనుమాన్ టెకిడిలోని బీసీ సాధికారత భవన్‌లో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులతో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాకేష్ నాయి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రిటైర్డ్ ఎంఆర్ఓ బాలరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి జీఓ సాధించే విధంగా ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణుడు కషి చేయాలన్నారు. జీవో సాధించుకోవాలని అందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. జీవో కోసం కంది సూర్యనారాయణ, బాలరాజు, సుధాకర్, రాపోలు సుదర్శన్, చేనారం మలేష్‌లతో కలిసి అడ్హక్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, గంగుల కమలాకర్‌లను కలిసి ప్రభుత్వం జీవో ఇచ్చే విధంగా పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు నాగరాణి, ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు రాజేష్, సతీష్ , రాంబాబు, విద్యాసాగర్. యాదగిరి. ధనరాజ్, యాదగిరి, నరసింహ (బాజంత్రి), సురేష్, చెక్రి, నర్సింగ్,సురేష్, ఆనంద్, వీఎస్ఆర్ వెంకట్ రమేష్, దుర్గాప్రసాద్ శ్రీకాంత్, రవి, పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు

జీహెచ్ఎంసీలో లోకేష్ మార్క్

- అత్యధిక కాలం బల్దియా కమిషనర్‌గా లోకేష్
- తెల్లారి నాలుగింటికే సిబ్బందితో సంప్రదింపులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



జీహెచ్ఎంసీ కమిషనర్‌గా లోకేష్‌కుమార్ బదిలీ అయ్యారు. అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా నియామకమయ్యారు. అయితే అత్యధిక కాలంగా జీహెచ్ ఎంసీ కమిషనర్‌గా లోకేష్‌కుమార్ పనిచేసిన ఘనత దక్కించుకున్నారు. వివాద రహితుడుగా, సౌమ్యుడిగా లోకేష్ కుమార్ జీహెచ్ఎంసీలో తన మార్కు పాలనను చూపించారు. కరోనా సమయంలో బల్దియా టీంను పనిచేయించడంలో విజయవంతం అయ్యారు. నగరంలో కరోనా కట్టడి బాధ్యతను పూర్తిగా జీహెచ్ఎంసీకి ప్రభుత్వం అప్పజెప్పిన విషయం తెలిసిందే. బల్దియా సానిటేషన్, డీఆర్ఎఫ్, ఎంటమాలజీతో పాటు ఇతర విభాగాల సమన్వ యంతో కరోనా నియంత్రణ కోసం జీహెచ్ఎంసీ అధికా రులను సిబ్బందిని పని చేయించడంలో కీలకంగా వ్యవహ రించారు. హైదరాబాద్ నగరంలో సీఆర్ఎంపీ ప్రాజెక్ట్ కింద వందలాది కిలోమీటర్ల రోడ్డు పనులు కంప్లీట్ చేయడంలో లోకేష్ కుమార్ తన మార్క్ ను చూపించారని చెప్పవచ్చు.

మౌలిక సదుపాయాలకు పెద్ద పీట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలోనూ, హైదరాబాద్ నగరంలో రహదారుల అభివృద్ధి పథకం ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టులు వేగంగా కంప్లీట్ చేయడంలోనూ కమిషనర్‌గా లోకేష్ కుమార్ విజయవంతం అయ్యారు. ముంపు నివారణ కోసం చేపట్టిన ఎస్ఎన్‌డీపీలో నాలాల విస్తరణ పనుల్లోనూ వాటి నిధుల సేకరణలోను ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశారు. ఆధునిక వైకుంఠ ధామాలు,మోడల్ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, లాంటి వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టారు.

తెల్లారి నాలుగు గంటలకే...

జీహెచ్ఎంసీ చేపట్టిన అనేక సంక్షేమ పథకాల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేడంలో లోకేష్ కుమార్ తన మార్క్‌ను చూపించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులపై ఫోకస్ చేసి అందులో చాలా వరకు క్లియర్ అయ్యేట్టుగా చర్యలు తీసుకున్నారు. మీడియాకు పబ్లిసిటీకి దూరంగా ఉండే ఆయన నిత్యం సమీక్షలతో క్షేత్రస్థాయి పర్యటనలతో బిజీగా ఉండేవారు. ఆయా ప్రాంతాలను విజిట్ చేస్తూ సమస్యలపై అధికారులకు సూచనలు, ఆదేశాలు ఇచ్చేవారు. దాదాపు నాలుగేండ్లలో ఒక్క ఫైల్ కూడా లాంగ్ పెండింగ్ ఉందన్న ఆరోపణలు లేవు. ఉదయం నాలుగు గంటల నుంచి తమ సిబ్బందికి అధికారులకు చేయాల్సిన పనులు, జీహెచ్ఎంసీ టార్గెట్ అంశాలను తెలియ జేస్తూ వాట్సప్‌లో అప్రమత్తం చేసే వారు. ఉదయమే విధులకు హాజరైన సందర్భంలో తన సొంత డబ్బులు ఇచ్చి టిఫిన్ తెప్పించుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. సాధారణ సిబ్బంది అందరికంటే ముందు లోకేష్ కుమార్ జీహెచ్ఎంసీలో అడుగు పెట్టేవారు. బి.ఆర్.కే భవన్‌లో సచివాలయం కొనసాగినంత కాలం జీహెచ్ఎంసీ నుంచి కాలినడకన సచివాలయానికి సమీక్ష, సమావేశాలకు హాజరయ్యే వారు. అధిక కాలం కమిషనర్‌గా వ్యవహరించిన లోకేష్ కుమార్‌ను ట్రాన్స్ఫర్ చేసిన ప్రభుత్వం ఫైనాన్స్ సెక్రటరీగా ఉన్న రోనాల్డ్ రోస్‌ను జీహెచ్ఎంసీ కొత్త కమిషనర్‌గా నియమించింది.

స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

- గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

స్వామి వివేకానంద 121వ వర్ధంతి సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి తార్నాక డివిజన్‌లోని తమ క్యాంప్ కార్యాలయంలో స్వామీ వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ భారతదేశాన్ని జాగతము చేసిన మహనీయులు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అన్నారు. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు ఆధ్యాత్మిక గురువు, ఇంగ్లాండ్, అమెరికాలో యోగ వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా బోధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్ట యాదగిరిని సన్మానించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ముషీరాబాద్

మేదర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పుట్ట యాదగిరిని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మంగళవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేయబోతున్న బీసీ కుల వత్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని మేదర కులవత్తి వారికి అందజేయడానికి కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు జీ రాంబాబు యాదవ్, రాష్ట్ర యువజన నాయకులు ముఠా జైసింహ, మేదరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేపీ మురళి కృష్ణ, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, కేశవపురం అరుణ్, సయ్యద్ బజాజ్ హుస్సేన్, చరక నవీన్, శ్రీరామ్, తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలి.



- జులై 10న ఛలో ఢిల్లీ
- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సెంట్రల్ సిటీ కార్యదర్శి ఆర్ వెంకటేష్

నవతెలంగాణ-ధూల్ పేట్

All that part and parcel of Open Land bearing Plot No.84/A, admeasuring 400Sq. yards or its equivalent to 334.4 Sq.mtrs, in Sy.Nos.308, 309/A, 312/A, 312/F, 313/A. 313/G and 314, situated at MAJEEDPUR Village and Gram Panchayath, Abdulla purmet Revenue Mandal, Ranga Reddy District and bounded by:NORTH:Plot No.83/A,SOUTH:33' wide Road,EAST:Plot No.72/A, WEST:33' feet wide Road

SCHEDULE 'B' PROPERTY

All that piece and parcel of Open Land bearing Plot No.528, in Ganesh Nagar-1. admeasuring 200 Sq.yards or its equivalent to 167.23 Sq.mtrs. In Sy.Nos.59 & 58. situated at GUNTHAPALLY Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and bounded by:
NORTH:Road, SOUTH:Plot No.521
EAST:Plot No.527, WEST:Plot No.529

SCHEDULE 'C' PROPERTY

All that piece and parcel of Open Land bearing Plot No.3, in LAKSHMIor 167.23 Sq.mtrs, in Sy.No.1/6, situated at ENCLAVE-II, admeasuring 200 Sq.yards SAGARPUMP Village. Abdullapurmet Revenue Mandal, Formerly Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and bounded by:NORTH:33 feet wide Road,SOUTH:Neighbours' Land EAST:33' wide Road,WEST:Plot No.4

(BY ORDER OF COURT)

Sd/-
M/s. P.Indra Reddy,
K.K.D.Prasad,
Advocates, Hyd.
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL METROPOLITAN MAGISTRATE. HAYATHNAGAR, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR

O.S.No.510 OF 2023

Between:-
Alli @ Alle Bikshapathi
And others ...Plaintiffs
And
1.The Tahsildar,
Abdullapurmet Mandal,
Ranga Reddy District
2.All Concerned ..Defendants
To,
D-2 ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs are absolute Owners and Possessors of the Suit Schedule 'A' and 'B' Properties being the Legal Heirs and Successors of Late Alli @ Alle Yadalah, S/o. Venkaiah, who died on 05-02-2010 and the suit is stands posted to 18/07/2023. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 10/07/2023 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE 'A' PROPERTY

All that part and parcel of Open Land bearing Plot No.6, admeasuring 370Sq.yards or its equivalent to 309.35 Sq mtrs, in Sy.No/158, situated at ABDULLAPUR Village, Abdullapurmet Revenue Mandal (Erstwhile Hayathnagar Mandal), Ranga Reddy District and bounded by:
NORTH:25' feet wide Road
SOUTH:N.H.No.9
EAST:Neighbour'sd Land
WEST:40' feet wide Road

SCHEDULE 'B' PROPERTY

quards All that piece and parcel of Open Land bearing Plot No.7, admeasuring 135 Sq.yards and Plot No.8 admeasuring 137 Sq.yards, totally admeasuring 277Sq. yards or equivalent to 227.39 Sq.mtrs, in Sy.No/158, situated at ABDULLAPUR Village. Abdullapurmet Revenue Mandal (Erstwhile Hayathnagar Mandal), Ranga Reddy District
and bounded by:
NORTH:Plot No.9
SOUTH:25 feet wide Road
EAST:Land of Burra Yadalah
WEST:40 feet wide Road

(BY ORDER OF COURT)

Sd/-
M/s. P.Indra Reddy.
K.K.D.Prasad,
Advocates, Hyd.
Counsel for the Plaintiffs

IN THE COURT OF HON'BLE XII ADDL. CHIEF JUDGE CITY CIVIL COURTS, AT : SECUNDERABAD

O.S.No. 31 of 2022

Between:-
G. Suresh, S/o Late Kuppu Swamy Naidu, R/o Plot No. 3/B, Vijaya Nagar Colony, Picket, Secunderabad ..... Plaintiff
And
1. Manga Pradeep Kumar, S/o Manga Siddi Ramulu,R/o H. No. 6-400, Manikya Nagar, Near Gandhi Statue, Quthbullapur, Chinthal, Hyderabad – 500 054
2. Smt. Pola Dhana Lakshmi, W/o Late Pola Venkateshwarlu R/o Plot No. 56, S.S. Reddy Colony, Almasguda, Meerpet, Ranga Reddy District
3. Sri Meela Rambabu, S/o Sri Laxminarayana, R/o Kannekal Village, Naidamanoor Mandal, Nalgonda District
4. Smt. Konduru Dhana Lakshmi, W/o Late Konduru Srinivasulu R/o H. No. 6-4-142, N.G. Colony,Nalgonda District
5. Sri Gade Shankar Reddy, S/o Sri Linga Reddy Aged about 50 years, Occ: Business, R/o H. No. 5-11-257/5, Shanthi Nagar,Nalgonda District.
.... D1, 3, 4, 5, 6

a) Please take notice that the above named, Plaintiffs filled under U/s 26r/w Or 7 R 1&2 of CPC To declare that the Regd Agreement of sale cum GPA No. 955 of 2009 27.07.2009 is sham and nominal documents and it never acted upon and to set aside the same as illegal, null and void and consequently order cancellation of the Registered Sale deed No. 1718 of 2019 dt. 31.08.2019 (Registered in SRO Bowenpally) executed by Defendant No 2 to 8 in favour of the Defendant No.1and also Registered Memorandum of deposit of title deed No. 1720 of 2019 dt. 31.08.2019 executed by Defendant No. 1 in favour of the Defendant No.2 (Registered in SRO, Bownepally) as null and void and to declare plaintiff absolute owner, decree of permanent injunction The above suit is posted on 27/07/2023 for your appearance All concerned are here by summoned to appear either in person or persons or through Advocate with your defence, if any at 10:30AM on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and decided exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)
Joseph bala prathap.
k Advocate
9-2-772/1 peppin square
Apt's ,opp:St Francis girls high
school Secunderabad 500025
9392603678, 9490791843

IN THE COURT OF HON'BLE V ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR

A.S. No. 4 OF 2015

Between:
Hetero Drugs Limited, ... Appellant
AND
C.V. Chandra Mouli & others ...Respondents

To,
(R-2) Kamasani Loknatha Reddy, S/o Sidda Reddy, Aged 32 years, C/o. M/s Vivimed Labs Ltd., Plot No. 181 IDA Mallapur, Hyderabad ... Respondent No.2

Please hereby take notice that, the above named Appellant has filed the above Appeal Order XLI, Rule 1 of CPC aggrieved by the decree and judgment passed in OS No. 1899 of 2011 dated 07.11.2014, on the file of Hon'ble II Addl. Senior Civil Judge, Ranga Reddy Dist. The above Appeal is pending on the file of Hon'ble V Addl. District Judge, R.R.Dist at L.B. Nagar and the above appeal has been posted for your appearance on 03-08-2023. Hence, you are make it convenient to appear before the Hon'bleCourt, on **03-08-2023 at 10:30 AM.** Otherwise the matter will be decided onmerits.

**\\ By order of the court **
M/s. G. CHANDRA SHEKAR REDDY
Advocate
Plot No. 66, RTC Colony,
Champapet, Hyderabad - 79.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT NALGONDA.

E.P.NO. 128 OF 2019 IN O.S.NO. 290 OF 2018

Between:
Nalgondarasi Ramulamma and another ....D.HRS/Plaintiffs
And
Nalgondarasi Ramcahndraiah and others. ....JDRS/Defendants

To,
JDR.No.1.Nalgondarasi Ramcahndraiah S/o.Yallaiah, Age:53 Years Occ:Central Govt Employee,O/o.United Insurance Company Ltd, Nagole, Hyderabad.

Whereas in the above named suit,the Decree Holder has applied for sending you to civil imprisonment ,you hereby informed that the 24th day of July 2023 at 10.00 A.M. has been fixed for your appearance,so either you or an advocate duly instructed by you before the Honble court on your failure to appear,the matter will be hear and determined in your absence.

// BY ORDER OF THE HON'BLE COURT//
MOHAMMED ZAFEERUDDIN
MOHAMMED FEROZ
Advocates,Nalgonda.



రమాదేవి కులకర్ణి... కలం ఆమె నేస్తం.. కవిత్వం ఆమె ఆరాటం.. పుస్తకం ఆమె బంధువు... మనసుని కదిలించిన సంఘటనలను అక్షరాలుగా మార్చి కాగితంపై పెడితే ఆమె మనసుకు ఎంతో ప్రశాంతం. పిల్లలతో గడపడం ఆమెకు ఓ అపురూపం. ఓ ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపల్‌గా విద్యారంగంలో మార్పులను బలంగా కోరుకుంటున్నారు. దాని కోసమే ఎన్నో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆమె పరిచయం ఆమె మాటల్లోనే...



రాసేస్తే హాయిగా ఉంటది

నా బాల్యమంతా మెదక్‌లో గడిచింది. అమ్మ గిరిజమ్మ, నాన్న శంకర్‌రావు. పదవతరగతి పూర్తయ్యే సరికి నాన్న రిటైరయ్యారు. టెన్త్‌లో మంచి మార్కులతో పాసయ్యాను కానీ ఆర్థిక సమస్యలతో కాలేజీలో చేరలేకపోయాను. 15 ఏండ్ల వయసులో ఓ స్కూల్లో టీచర్‌గా చేరాను. నూట నలభై రూపాయల జీతం. కాలేజీలో పేరు ఉండేది కానీ నేను ఉండేదాన్ని కాదు. నా స్నేహితులంతా కాలేజీకి వెళ్తుంటే నేను స్కూలుకు వెళ్లి చిన్న పిల్లలకు చదువు చెప్పేదాన్ని. కాలేజీకి వెళ్లాలని ఉన్నా ఉద్యోగ రీత్యా కుదిరేది కాదు.

తెలుగంటే అమితమైన ప్రేమ

పాత పుస్తకాలు తెచ్చుకుని నాకు నేనుగా చదువుకొని ఇంటర్మీడియట్ పూర్తి చేశా. అదేం విచిత్రమో మా ఇంట్లో ఎంత ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మేం చాలా ఆనందంగా ఉండే వాళ్ళం. అమ్మా నాన్న ఎలా చేసే వాళ్ళో ఏమో... మాకు అర్థమయ్యేది కాదు. కాలేజీకి వెళ్ళకుండానే డిగ్రీ కూడా పూర్తిచేశా. దాంతోపాటు హిందీ పరీక్షలు కూడా రాస్తూ వచ్చాను. నా సెకండ్ లాంగ్వేజ్ హిందీ. అయితే తెలుగంటే ప్రేమ, విపరీతమైన అభిమానం. నా ఆలోచనలన్నీ దొరికిన పేపర్స్ మీద రాస్తుండేదాన్ని. మా కాలేజీ ఫ్రెండ్స్ నందిని సిద్ధారెడ్డిసార్ గురించి చెప్తూ ఉంటే చాలా గొప్పగా ఉండేది. సార్ పాఠం వినాలని చాలా తపనగా ఉండేది. అప్పుడప్పుడు దొంగతనంగా వెళ్లి ఆయన క్లాసులు వినేదాన్ని. మా స్నేహితులతో పాటు నేనూ డిగ్రీ పూర్తి చేశాను. టీటీసీ ఎంట్రెన్స్ రాస్తే సీట్ రాలేదు. కాస్త బాధపడ్డాను.



బాధ నుంచి ఆలోచన

బీఎడ్ తర్వాత డీఎస్సీ కోసం జనరల్ నాలెడ్జ్ నా కొడుక్కు చెప్తూ నేనూ గుర్తుంచుకునేదాన్ని. వాడే నా కంబైన్డ్ స్టడీమేట్. బాగా చదివి రాశాను. మంచి నోట్స్ ప్రిపేర్ చేసుకున్నాను. 1998 డీఎస్సీలో మంచి మార్కులు కూడా వచ్చాయి. కానీ ఫలితం మాత్రం శూన్యం. నేను కోర్సు చేసిన అలహాబాద్ యూనివర్సిటీ సర్టిఫికెట్ ఫేక్ అన్నారు. ఉద్యోగం రాలేదు, బాధపడ్డాను. కానీ ఆ బాధ నుంచి ఓ ఆలోచన వచ్చింది. నా సత్తా ఏంటో చూపించాలనుకున్నాను. ఇంగ్లీష్ నేర్చుకున్నాను. ఆ క్రమంలో చాలా అవమానాలు కూడా పడ్డాను. అయినా పట్టుదలగా నేర్చుకున్నాను. తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్మే ఇంగ్లీష్ చేసాను. డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆంగ్లం పాఠాలు చెప్పాను. వందల మందికి స్పోకెన్ ఇంగ్లీష్ బేసిస్ తీసుకున్నాను.

సాహితీ ప్రస్థానం...

నా సాహితీ ప్రస్థానం అనుకోకుండగా జరిగింది. చిన్నప్పటి నుంచి రాసేదాన్ని. ఏ చిన్న చిత్తుకాగితాలు దొరికినా, ఏ పుస్తకం దొరికినా దీక్షగా చదివేదాన్ని. ఎవరు మాట్లాడుతున్నా చక్కగా వినేదాన్ని. నా కవితలు పత్రికల్లో వచ్చేవి. 2014లో నాలోని అక్షరానికి గుర్తింపు లభించింది. నా పిల్లలు ఇద్దరూ నన్ను 'నువ్వు ఇంత బాగా రాస్తావు కదా అమ్మా! నువ్వు ముందుకెళ్లు' అని ఊతమిచ్చారు. ఫేస్బుక్ వచ్చిన తర్వాత అన్నీ అందులో పెట్టేదాన్ని. దీని ద్వారానే నాకు ఐడెంటిటీ వచ్చింది. సంటి అనిల్ కుమార్ ద్వారా సాహితీ సవ్వడి గ్రూపులో చేరాను. ఆట, గురజాడ ఫౌండేషన్ ద్వారా మొదటి బహుమతి అందుకున్నాను.

మార్పు రావాలి

పిల్లలు జాతి సంపద, విద్యా విధానంలో మార్పులు రావాలి. లేదంటే యువత ఇంకా ఇంకా తప్పుదారి పట్టే ప్రమాదం ఉంది. తల్లి దండ్రులలో మార్పు రావాలి. అందుకే ప్రస్తుతం ఓ ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపల్‌గా పని చేస్తూ పిల్లలకు, యువతకు ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. నైతిక విలువలు పసితనం నుంచే నేర్పాలి. అప్పుడే సమాజం బాగుపడుతుందనే గట్టి నమ్మకం నాకు. బోధన నాకు చాలా ఇష్టం. విద్యార్థులతో గడపడం ఒక అపురూపం. నా భర్త, పిల్లల సహకారంతో సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నా. పేద పిల్లలను దత్తత తీసుకుని చదివిస్తున్నాం. కరోనా కాలంలో ఎంతో మంది ఆకలి తీర్చగలిగాను.

సాహిత్యం పట్ల ఆసక్తితో...

చాలా మంది ప్రముఖుల పరిచయాలు అయినంపుడి శ్రీలక్ష్మి ద్వారా కలిగింది. అక్షరయాన్ ప్రారంభంలో రంగారెడ్డి జిల్లా బాధ్యతలు చూశాను. కోవిడ్‌లో వీడియో కవితలు యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయగలిగాను. కవితలు రాయడం ఎంత ఇష్టమో, వ్యాసాలు రాయడం కూడా అంతే ఇష్టం. సాహిత్యంపై ఉన్న అసక్తితో 'కణికను ప్రారంభించాను. ఇది సాహిత్య సామాజిక, సేవ, విద్యారంగ వాట్సాప్ వేదిక. దీని ద్వారా చాలా కార్యక్రమాలు చేస్తున్నాను. కణికకు బాసటగా ఎందరో సాహితీ వేత్తలు ఉన్నారు.

నేర్చుకోవల్సింది చాలా ఉంది

రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ కవితా పురస్కారాలు అందుకున్నాను. గురజాడ ఫౌండేషన్ వారి జాతీయ స్థాయి పురస్కారం, 2017 ముంబైలో గురజాడ ఫౌండేషన్ వారిచే రాష్ట్ర స్థాయి సాహితీ పురస్కారం, ఉగాది, సంక్రాంతి కవితా పురస్కారం, గజల్ లోగిలి, కాళోజి పురస్కారం ఇలా ఎన్నో అందుకున్నాను. నా ముద్రితాలు 'రెప్పచాటుమౌనం' కవిత సంకలనం, 'అన్ని తెలిసిన అయ్యకు వందనం'. అముద్రితాలు ఒక్కసారి ఆలోచిద్దాము, రామ కథ (బాల గేయాలు), బాల సాహిత్యం, జానపద పాటలు, 2000పైగా కవితలు, గజళ్ళు... ఇంకా చాలా ఉన్నాయి. చాలా రాయించింది జీవితం. ఇంకా చదవాల్సింది, నేర్చుకోవాల్సింది బోలెడు ఉంది. ఎంతటి బాధనై, ఆనందమైనా రాయాలనిపిస్తది. రాసేస్తే హాయిగా ఉంటది. ప్రసవం తర్వాత ఉండే హాయి అంతగా..!



ఎప్పుడూ నిరాశ పడలేదు

టీటీసీ పోవడంతో బీఎడ్ ఎంట్రెన్స్ రాశాను. వంద ర్యాంక్ వచ్చింది. కానీ కాలేజీలో చేరే పరిస్థితి లేదు. అప్పటికే పెండ్లి అయ్యింది. ఆ తర్వాత హిందీ పండిట్ ట్రైనింగ్ ఎంట్రన్స్ రాసాను. స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. అప్పుడు కూడా కాలేజీకి వెళ్ళలేకపోయాను. కానీ నా మీద నాకు నమ్మకం వుంది. అందుకే ఎక్కడా నిరాశ పడలేదు, వెనుకంజ వేయలేదు. తర్వాత అలహాబాద్ యూనివర్సిటీ వారి కరస్పాండెన్స్ కోర్స్ ట్రైనింగ్‌లో జాయిన్ అయ్యాను.

- సలీమ



ఇంట్లోనే పెంచండిలా...

ప్రస్తుతం నిత్యావసరాల ధరలు మండి పోతున్నాయి. కూరగాయలైతే చెప్పనవసరం లేదు. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. టమాట ధర రూ.100 దాటింది. కొద్దిరోజుల్లో ఉల్లి కూడా కన్నీళ్ళు పెట్టించనుందని మార్కెట్ వర్గాల టాక్.. ఇదిలాగే కొనసాగితే రోజువారీ అవసరాలకేమీ కొనలేని పరిస్థితి రావచ్చు. అందుకే ఖర్చులను తగ్గించేందుకు ఇంట్లోనే కొన్ని రకాల మొక్కలను పెంచవచ్చు. ఇందుకు బాల్కనీ, కిటికీలను కూడా వాడొచ్చు. ఇంట్లో కూరగాయలు కట్ చేసిన తర్వాత పడేసే వ్యర్థాలతోనే ఎరువులుగా ఉపయోగించుకోవచ్చు. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకుందాం...

అల్లం : చిన్న అల్లం ముక్క ఉంటే, దాన్ని మట్టిలో పెట్టండి. దీనికి క్రమం తప్పకుండా నీరు పోస్తూ ఉండండి. తగినంత సూర్యరశ్మి తగిలేలా కిటికీ దగ్గర ఉంచండి. ఇలా చేస్తే ఒక వారం తర్వాత కొత్త మొలకలు వస్తాయి. మొక్క పెరిగి ఆకులు కాస్త ముదురు రంగులోకి మారుతుంటే అల్లం ఉపయోగించుకునేందుకు తయారైనట్లే..

వెల్లుల్లి : వెల్లుల్లి పెంచడం చాలా సులభం. ఇందుకు కొన్ని వెల్లుల్లి రెబ్బలను తీసుకుని వాటిని మట్టిలో నాటాలి. వెల్లుల్లికి సూర్యకాంతి చాలా అవసరం. కాబట్టి దాన్ని రోజంతా ఎండ తగిలేలా ఉంచాలి. కొత్త వెల్లుల్లి రెబ్బల నుంచి మొలకలు వస్తాయి. ఆకుల రంగు మదురుగా మారుతుంటే లోపల వెల్లుల్లి గడ్డలు ఏర్పడినట్లే. జాగ్రత్తగా గమనించుకుని కాడలు కత్తిరించుకుని గడ్డలు తీయాలి.

పుదీనా : మార్కెట్‌కి వెళ్ళినపుడు పుదీనా తెచ్చుకుంటాం కదా.. ఆకులు గిల్లిన తర్వాత గట్టి కాడలను ఎంచుకుని మట్టిలో పాతాలి. కాస్తంత సూర్య రశ్మి తగిలేలా పెట్టాలి. క్రమంగా నీరు పోస్తుంటే వారం పది రోజుల్లోనే కొత్త ఆకులు మొదలవుతాయి.

కొత్తిమీర : ఇంట్లో దనియాలు వాడుతూనే ఉంటాం. మట్టి కాస్త తడిపొడిగా చేసి దనియాలు చల్లి పైన ఒక పొరలాగా మట్టిని చల్లాలి. రోజుకు రెండు సార్లు నీళ్ళు చిలకరించినట్లు తడి అయ్యేలా చల్లుతూ ఉండాలి. పది నుంచి పదిహేను రోజుల్లో కొత్తిమీర మొక్కలు వస్తాయి. వాటిని జాగ్రత్తగా సంరక్షించుకుంటే మరో నెలలోపే వాడుకునే వీలుగా ఆకులు వస్తాయి

వాణిజ్య గ్యాస్‌పై బాదుడు

న్యూఢిల్లీ : వాణిజ్య ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధరలను కేంద్ర ప్రభుత్వం మళ్లీ పెంచింది. సిలిండర్‌కు రూ.7 పెంచినట్టు ప్రభుత్వ రంగ మార్కెటింగ్ సంస్థలు మంగళవారం తెలిపాయి. పెరిగిన ధరతో న్యూఢిల్లీలో ఒక 19 కేజీల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ. 1,780కు చేరుకుంది. చెన్నైలో రూ. 1,952కు చేరుకుంది. వాణిజ్య గ్యాస్ ధరలను మే, జూన్‌లో తగ్గించిన ప్రభుత్వం జులైలో మళ్లీ పెంచింది. వాణిజ్య, గృహ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధరలను ప్రతీ నెల 1వ తేదీన మార్కెటింగ్ సంస్థలు సమీక్షిస్తుంటాయన్న సంగతి తెలిసిందే. కాగా పెరిగిన ధరలతో హెూటళ్లు, ఇతర విక్రయాలపై మరింత భారంపడనున్నది.

టీఆర్టీ నోటిఫికేషన్ ఇవ్వండి

- **సీఎం కేసీఆర్‌కు డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం లేఖ**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ) నోటిఫికేషన్‌ను ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి, నాయకులు శ్రీను నాయక్, నరేష్, హరీశ్, భాను, కోటేష్, ఇర్ఫాన్, చంద్రశేఖర్, శ్రీను, లక్ష్మణ్, స్వప్న, కవిత లేఖ రాశారు. టెట్ పరీక్ష నిర్వహించి ఏడాది పూర్తవుతున్నా ఇంత వరకు ఉపాధ్యాయ పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచిందని విమర్శించారు. దీంతో నాలుగు లక్షల మంది అభ్యర్థులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని తెలిపారు. 80 వేల ఉద్యోగాల్లో అన్ని రకాల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అవుతున్నాయని పేర్కొన్నారు. కానీ ఒక్క టీఆర్టీపై నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని తెలిపారు. 12 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయంటూ గతేడాది అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. కానీ ఇంతవరకూ ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వకుండా ఉండడం వల్ల లక్షలాది మంది అభ్యర్థులు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. త్వరలో ఎన్నికల కోడ్ రాబోతుందనీ, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు ముడిపెట్టకుండా వెంటనే ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావుకు రెండు మూడురోజుల్లో భారీగా లేఖలు రాస్తామని తెలిపారు.

దొడ్డి కొమురయ్య బలిదానం వృథా కాదు

(మొదటిపేజీ తరువాయి)

తుమ్మల వీరారెడ్డి, డబ్బికారు మల్లేశ్, బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తదితరులు నివాళులర్పించారు.

తొలి అమరుడు కొమురయ్య : మంత్రి జగదీశ్‌రెడ్డి

తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య తొలి అమరుడని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ ఎస్.వెంకట్రావుతో కలిసి మంత్రి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సాయుధ రైతాంగ పోరాటంలో కొమురయ్య వీరోచిత పోరాటాన్ని మంత్రి గుర్తు చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూదాన్ పోచంపల్లిలో జీఎంపీఎస్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రామన్నపేట మండల కేంద్రంలో సీపీఐ(ఎం) దొడ్డి కొమురయ్యకు నివాళి అర్పించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు హాజరై కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని హైదరాబాద్‌లోని విద్యానగర్ సీపీ భవన్‌లో సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.గోవర్ధన్ మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా జరిగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందు భాగాన నిలిచిన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు.

కాంపిటేటివ్ అథారిటీ సీట్లన్నీ తెలంగాణ విద్యార్థులకే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వైద్య విద్య చదవాలనుకునే తెలంగాణ విద్యార్థులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రాష్ట్రంలోని వైద్య కళాశాల ప్రవేశాల నిబంధనలకు రూల్స్‌కు సవరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్ విభజన చట్టం, ఆర్టికల్ 371డీ నిబంధనలకు లోబడి వీటిని సవరించారు. దీని ప్రకారం, 2014 జూన్ 2 తర్వాత ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లోని కాంపిటేటివ్ అథారిటీ కోటాలోని 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. అంతకు ముందు వీటిలో 85శాతం మాత్రమే స్థానిక విద్యార్థులకు ఉండగా, మిగతా 15శాతం అన్ రిజర్వుడుగా ఉండేది. ఇందులో తెలంగాణతో పాటు ఏపీ విద్యార్థులు కూడా పోటీ పడేవారు. ఎంబీబీఎస్ సీట్లు పొందేవారు. తాజా నిర్ణయం వల్ల తెలంగాణ విద్యార్థులకు ఎక్కువ ఎంబీబీఎస్ సీట్లు దక్కనున్నాయి. తెలంగాణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందించడంతోపాటు, ఇక్కడి విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు సీఎం కేసీఆర్ జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ప్రభుత్వ, ప్రయివేటులో కలిపి రాష్ట్రంలో 20 మెడికల్ కాలేజీలు ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 56కు చేరింది. గతంలో తెలంగాణలో 2,850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉంటే, ఇప్పుడు 8,340 సీట్లకు పెరిగింది. తెలంగాణ ఏర్పాటుకు ముందున్న ఉన్న 20 మెడికల్ కాలేజీల్లోని 2,850 సీట్లలో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 1,895 సీట్లు ఉండేవి. ఇందులో 15శాతం అన్ రిజర్వుడు కోటాగా 280 సీట్లు కేటాయించాల్సి వచ్చేది. ఇందులో తెలంగాణ విద్యార్థులతో పాటు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు అవకాశం పొందేవారు. దీంతో తెలంగాణ విద్యార్థులు సీట్లు కోల్పోవాల్సి వచ్చేది. ఇదే విధానం కొనసాగితే, పెరిగిన మెడికల్ కాలేజీల్లో కూడా 15శాతం అన్ రిజర్వుడు కోటా అమలు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల మరిన్ని సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోవాల్సి వస్తుంది. దీన్ని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం, అన్ రిజర్వుడు కోటాను కేవలం పాత 20 మెడికల్ కాలేజీలకు మాత్రమే పరిమితం చేస్తూ నిబంధనలకు సవరణ చేసింది. కొత్తగా వచ్చిన 36 మెడికల్ కాలేజీలకు ఆ నిబంధన వర్తించకుండా తాజాగా సవరించింది. దీంతో 520 మెడికల్ సీట్లు తెలంగాణ విద్యార్థులకు అదనంగా లభిస్తున్నాయి. ఇప్పటికే ఎంబీబీఎస్ బి కేటగిరి సీట్లలో 85శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకే చెందేలా లోకల్ రిజర్వ్ చేసుకోవడం వల్ల ఇక్కడి విద్యార్థులకు అదనంగా 1300 ఎంబీబీఎస్ సీట్లు విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ రెండు నిర్ణయాల వల్ల మొత్తం 1820 సీట్లు ప్రతి ఏటా దక్కనున్నాయి. అంటే దాదాపు ఇది 20 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుతో సమానం. ప్రతి ఏటా కాలేజీలు పెరిగినా కొద్ది ఈ సీట్ల మరింత పెరగనుంది. కొత్త మెడికల్ కాలేజీల్లో ఆల్ ఇండియా కోటా కింద 15శాతం సీట్లు యధాతదంగా ఉంటాయి. దీనిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశంలో ఎక్కడివారైనా మెరిట్ ప్రకారం అడ్మిషన్ పొందవచ్చు.

కల సాకారం దిశగా అడుగులు : వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

తెలంగాణ విద్యార్థులు స్థానికంగా ఉంటూనే డాక్టర్ కలను సాకారం చేసుకునేందుకు ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించింది. ఏండ్ల కాలం నుంచి వైద్య విద్యకు దూరమైన తెలంగాణ బిడ్డలు ప్రభుత్వ నిర్ణయాల వల్ల మెడిసిన్‌కు దగ్గర అవుతున్నాయి. తెలంగాణ సోయితో ఆలోచించిన ప్రభుత్వం ఇక్కడి విద్యార్థులకు అదనంగా 1820 మెడికల్ సీట్లు వచ్చేలా చేసింది. అందువల్ల విద్యార్థులు డాక్టర్ కావాలనే కలను సాకారం చేసుకోవాలి. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తూ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచింది. ఒకవైపు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తూనే, ఎక్కువ సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. తెలంగాణ విద్యార్థులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలి.

వైద్య విద్యార్థుల సీట్ల పెంపుపై హర్షం
తెలంగాణ రాష్ట్ర వైద్య విద్యార్థుల పేరెంట్స్ అసోసియేషన్

రాష్ట్రంలో ప్రభుత్వం ఎంబీబీఎస్ సీట్లను పెంచడం పట్ల తెలంగాణ రాష్ట్ర వైద్య విద్యార్థుల పేరెంట్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు డి.రవిప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఇ. చంద్రశేఖర్, ముఖ్య సలహాదారులు రాయల సతీష్‌బాబు, కష్టారెడ్డి, శ్రీనివాస్‌లు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంపిటేటివ్ అథారిటీ కోటాలో 100 శాతం సీట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు దక్కే విధంగా ఉత్తర్వులు జారీ చేయడమనేది వైద్యవిద్యను అభ్యసించాలనే విద్యార్థులకు శుభవార్త అని పేర్కొన్నారు. ప్రభుత్వ తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పీడిత వర్గాల పక్షాన పోరాడటమే

(మొదటిపేజీ తరువాయి)

ద్రౌపదిముర్ముతో పాటు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, సీఎం కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో భీమవరంలోని అల్లూరి విగ్రహాన్ని రాష్ట్రపతి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ అల్లూరి జీవితాన్ని ఒక జాతి, వర్గం ఆధారంగా పరిగణించలేమనీ, దేశం కోసం, ప్రజలందరి కోసం పోరాడిన ఆయన్ను దేశవాసులు సొంతం చేసుకున్నారని తెలిపారు. ఆయన ప్రజల సుఖదుఖాలను తన సుఖదుఖాలుగా మార్చుకోవడం ద్వారా ఆదర్శప్రాయుడయ్యారని చెప్పారు. ఆయన ఆదర్శాలను ఆచరించడమే నిజమైన శ్రద్ధాంజలి అవుతుందని సూచించారు. బ్రిటీష్ పాలకుల అన్యాయపూరితమైన శాసనాలకు, అధికారాలకు వ్యతిరేకంగా అల్లూరి నిలబడ్డారని రాష్ట్రపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. 'అల్లూరి రాబోయే తరాలకు స్ఫూర్తి నింపారు. బ్రిటీష్ వారిని పదే పదే ఓడించారు. హింసించినా, ఒత్తిడి తెచ్చినా లొంగలేదు. ప్రజలపై దాడులకు వ్యతిరేకంగా నిలబడి ప్రాణాలను అర్పించారు. ప్రజలకు అధికారం కావాలని నిలబడ్డవానిగా చరిత్రలో నిలిచారు. ప్రజల స్వాభిమానం కోసం పరితపించారు... ' అంటూ రాష్ట్రపతి కొనియాడారు. ఆయన జీవితమే స్ఫూర్తిగా వచ్చిన ఒక తెలుగు సినిమాలో శ్రీశ్రీ రాసిన 'తెలుగువీర లేవరా.... దీక్షబూని సాగరా' అనే పాటలో ఉన్నట్టు ప్రజలు మేల్కొని ముందుకుసాగాలని ఆమె పిలుపునిచ్చారు. దేశాన్ని మరింత బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్రపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. గొప్ప త్యాగాలతో గొప్ప విజయాలు సాధ్యమవుతాయనీ, అలాంటి గొప్ప త్యాగధనుడు అల్లూరి అని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ కొనియాడారు. ఆయన సామాజిక న్యాయం కోసం నిలబడ్డారని తెలిపారు. గిరిజనుల స్వేచ్ఛ, సంస్కృతి, హక్కులు, ఆకాంక్షల కోసం అల్లూరి అనేక చేశారని గుర్తుచేశారు. బలహీనులైన గిరిజనులను ఆయన ధైర్యవంతులుగా మార్చారన్నారు. ఆయన కేవలం ప్రేరణనిచ్చిన వాడు మాత్రమే కాదనీ....ప్రజలను సమీకరించి బ్రిటీష్ పాలకులపై యుద్ధం ప్రకటించారని చెప్పారు. అత్యంత సాహసవంతులైన స్వాతంత్ర్యసమరయోధులు, విప్లవకారుల్లో అల్లూరి ఒకరనితెలిపారు. ప్రజలు పీడనకు గురైన పరిస్థితుల్లో దైవాంశసంభూతులు జన్మిస్తారన్న శ్రీకృష్ణుని మాటలు అల్లూరి సీతారామరాజు జీవితానికి వర్తిస్తాయని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి గొప్ప స్ఫూర్తిని రగిలించారని అన్నారు. అల్లూరి స్ఫూర్తిని తెలిపే గీతాలు తెలంగాణ ఉద్యమంలో తనకు స్ఫూర్తినిచ్చాయని గుర్తుచేసుకున్నారు. ' విప్లవజ్యోతి, వీరయోధుడు అల్లూరి సీతారామరాజు. మన్నెం బిడ్డల కన్నీరు తుడిచాడు. గడ్డిపరకలను గడ్డపారలుగా మార్చిన మహాయోధుడు. ఉత్సవాలు ఆయన పోరాట చైతన్యాన్ని, దేశభక్తిని కొత్తతరానికి ఘనంగా చాటిచెప్పాయి. అణగారిన వర్గాలపై ఎప్పుడైతే దాడి సంభవిస్తుందో అప్పుడు కొందరు వీరులు ఉద్భవించి వారికి శాంతి కలుగజేస్తారు. 26 ఏండ్ల వయస్సులోనే అల్లూరి రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాండించారు. భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ వంటి యోధుల సరసన, మేమూ తక్కువ కాదంటూ తెలుగు జాతిని నిలబెట్టారు. చనిపోతూ దేశం గురించే మాట్లాడారు. దేశం గురించే ప్రాణాలిడిచారు. అహింసా సిద్ధాంతాన్ని ప్రవచించిన మహాత్మాగాంధీ సైతం అల్లూరిని ప్రశంసించకుండా ఉండలేనంటూ' చెప్పారని సీఎం గుర్తుచేశారు. కేంద్ర పర్యాటకశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, అల్లూరి సీతారామారాజు విగ్రహ రూపశిల్పి బుర్రా ప్రసాద్, విగ్రహదాత అల్లూరి సీతారామ రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

కాలరాసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడిదారులకు, బడా కాంట్రాక్టర్లకు ఈ ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కనీస వేతనాల జీవో కూడా యాజమాన్యాలకు అనుకూలంగా ఉందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచే వరకూ తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. అనంతరం భూపాల్, మల్లికార్జున్ మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు పెరిగాయే కానీ కార్మికుల జీతాలు మాత్రం పెరగడం లేదన్నారు. కార్మికులతో 12 గంటలు వెట్టి చాకిరి చేయించుకొని యాజమాన్యాలు వారికి కనీస వేతనాలు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వలస కార్మికులు ఎక్కువగా పని చేస్తున్నారని తెలిపారు రాష్ట్రంలో కాంట్రాక్ట్ లేబర్ యాక్ట్ 1979, అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టం అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న శాస్త్ర సాంకేతికతతో రోజుకు ఏడు గంటలు, వారానికి ఐదు రోజుల పని దినాలు ఉండాలని డిమాండ్ చేశారు. జులై 4 నుంచి 13 వరకు జరిగే జీపు జాతాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 17న అన్ని జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట జరిగే పికెటింగ్‌లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, రుద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు మరో భారీ పెట్టుబడి

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుబడి చేరింది. తాజాగా ఆరిజిన్ ఫార్మాస్యూటికల్ సర్వీసెస్ సంస్థ సుమారు 330 కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. హైదరాబాద్ నగరంలో ఉన్న జినోమ్ వ్యాలీలో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఫార్మా దిగ్గజ సంస్థ డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీ సబ్సిడరీ సంస్థ అయిన ఆరిజిన్ ఫార్మాస్యూటికల్ ఈ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నది. డాక్టర్ రెడ్డీస్ చైర్మెన్ సతీష్‌రెడ్డి, ఆరిజిన్ ఫార్మాస్యూటికల్ సర్వీసెస్ లిమిటెడ్ సీఈవో అఖిల్ రవిలు తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ను హైదరాబాద్‌లో కలిసి ఈ మేరకు తమ సంస్థ నిర్ణయాన్ని మంగళవారం ప్రకటించారు. మంత్రి కేటీఆర్‌తో జరిగిన సమావేశం సందర్భంగా తమ ఆరిజిన్ ఫార్మాస్యూటికల్ సర్వీసెస్ భవిష్యత్తు ప్రణాళికలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. తాము హైదరాబాద్ నగరంలో పెడుతున్న ఈ పెట్టుబడి ద్వారా సుమారు 200 మందికి నేరుగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని, మరో 60 నుంచి 70 మందికి పరోక్ష ఉపాధి అవకాశాలు వస్తాయని, ఇవన్నీ కూడా లైఫ్ సైన్సెస్ రంగంలో ఉన్నత నైపుణ్యం కలిగిన ఉద్యోగాలని మంత్రి కేటీఆర్‌కి వివరించారు. భవిష్యత్తులో తమ పెట్టుబడిని మరింతగా పెంచే ప్రణాళికలను కూడా సిద్ధం చేసుకున్నట్టు తెలిపారు. తాము ఏర్పాటు చేస్తున్న ఈ సంస్థ ద్వారా ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన బయోటెక్ ఇన్నోవేటర్ల భాగస్వామ్యంతో వారి ఆలోచనలకు, పరిశోధనలకు ఊతం ఇచ్చేలా పనిచేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన వీరి నైపుణ్యం వలన ప్రపంచ స్థాయి బయోటెక్ ఉత్పత్తులను తయారు చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఆరిజిన్ ఫార్మాస్యూటికల్ భారీ ఎత్తున హైదరాబాద్ నగరంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం పట్ల మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. బయోటెక్ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సంస్థ విస్తరణ ప్రణాళికలు ఉన్నాయన్నారు. ఆరిజిన్ ఫార్మాస్యూటికల్ విస్తరణ ప్రణాళికలు, పెట్టుబడి బయో ఫార్మాస్యూటికల్ రంగంలో హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరాన్ని ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ కేంద్రంగా తయారు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి ఆరిజిన్ ఫార్మాస్యూటికల్ సంస్థ సీఈవో అఖిల్ రవి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉన్న మౌలిక వసతులు, మానవ వనరుల వల్లనే తాము ఈ పెట్టుబడిని హైదరాబాద్‌లో పెడుతున్నట్టు తెలిపారు. 25 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగి ఉన్న తాము, బయోటెక్నాలజీ రంగంలో మందుల తయారీ, పరిశోధన, అభివృద్ధి ప్రధాన అంశాలుగా తమ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచ స్థాయి బయో టెక్నాలజీ ఉత్పత్తులను తయారు చేస్తామన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు

నవచిత్రం



త్రివిక్రమ్, అల్లు అర్జున్

డబుల్ హ్యాట్రిక్ హిట్ కోసం..

అల్లు అర్జున్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో 'జులాయి', 'సన్ ఆఫ్ సత్యమూర్తి', 'అల వైకుంఠపురములో' సినిమాలు రూపొందాయి. ఈ మూడు సినిమాలు కూడా ఒకదానికి మించి మరొకటి ఘన విజయం సాధించిన విషయం విదితమే. ముఖ్యంగా 'అల వైకుంఠపురములో' సినిమా ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందింది.

గురు పూర్ణిమ శుభ సందర్భంగా వీరి కలయికలో నాలుగో సినిమా ప్రకటన వచ్చింది. ఈసారి ఈ కలయిక తెలుగు ప్రేక్షకులతో పాటు ప్రపంచ సినీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది.

త్రివిక్రమ్ శ్రీనివాస్ అద్భుతమైన కథాకథనాలు, ఈ కలయికలో వచ్చిన ప్రతి సినిమాని ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేశాయి. 'రవీంద్ర నారాయణ్', 'విరాజ్ ఆనంద్', 'బంటు' వంటి పాత్రల్లో అల్లు అర్జున్ జీవించారు. ప్రతి పాత్ర సినీ ప్రేమికుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని పొందాయి.

అగ్ర చిత్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం.8 కోసం అల్లు అర్జున్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మరోసారి జతకట్టారు. వీరి కాంబోలో రూపొంది ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మూడు సినిమాలనూ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ భారీ స్థాయిలో నిర్మించడం ఓ విశేషమైతే, తాజాగా ఈ నాలుగో సినిమాని కూడా అదే భారీస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేమికులందరినీ సంతృప్తి పరచడానికి అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్‌తో కలిసి 'అల వైకుంఠపురములో' నిర్మాణంలో భాగమైన గీతా ఆర్ట్స్ ఇప్పుడు ఈ చిత్ర నిర్మాణంలోనూ భాగం అవుతుంది. ఈ చిత్రాన్ని అల్లు రామలింగయ్య, మమత సమర్పణలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్, గీతా ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

యుఎస్‌ఎలో పీపుల్ సినిమాస్ రిలీజ్

పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ తొలి కాంబినేషన్‌లో పి.సముద్రఖని దర్శకత్వం వహించిన సినిమా 'బ్రో'. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్, సహనిర్మాత వివేక్ కూచిబొట్ల నిర్మిస్తున్నారు. తమిళంలో సూపర్ హిట్ అయిన ఈ సినిమాకు తెలుగులో దర్శకుడు, రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు.



సాయి ధరమ్ తేజ్
పవన్‌కళ్యాణ్

ఈ సినిమా ఈనెల 28న ప్రేక్షకుల ముందుకు రానుంది అని చిత్ర బృందం ఇప్పటికే అధికారికంగా ప్రకటించింది. ఎన్నో అంచనాలను క్రియేట్ చేసిన ఈ ఈ చిత్రాన్ని యుఎస్‌ఎలో 'పీపుల్ సినిమాస్' రిలీజ్ చేయనుంది.

ఇటీవల ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్డేట్ సినిమాపై భారీ అంచనాలను పెంచింది. అలాగే ఫస్ట్ లుక్‌కి, రీసెంట్‌గా రిలీజైన టీజర్‌కి కూడా అద్భుతమైన స్పందన లభించింది. ప్రస్తుతం యూట్యూబ్‌లో మిలియన్ వ్యూస్‌తో టీజర్ వైరల్ అయ్యింది. కేతిక శర్మ, ప్రియా ప్రకాష్ వారియర్, సముద్రఖని, రోహిణి, రాజేశ్వరి నాయర్, రాజా, తనికెళ్ల భరణి, వెన్నెల కిషోర్, సుబ్బరాజు, పృథ్వీ రాజ్, నర్రా శ్రీను, యువలక్ష్మి, దేవిక, అలీ రెజా, సూర్య శ్రీనివాస్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీఓపీ: సుజిత్ వాసుదేవ్, సంగీతం: ఎస్.ఎస్.తమన్, ఆర్ట్: ఏ.ఎస్.ప్రకాష్, ఎడిటర్: నవీన్ నూలి, ఫైట్స్: సెల్వ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్. వెంకటరత్నం.

ఫేట్ గేమ్ ఆడితే..?

నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ నీలకంఠ రూపొందించిన కొత్త సినిమా 'సర్కిల్'. సాయిరోనక్, బాబా భాస్కర్, అర్షిణ్ మెహతా, రిచా పనై, నైనా కీలక పాత్రల్లో నటించారు. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎమ్‌వీ శరత్‌చంద్ర, టి.సుమలత అన్నిత్ రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మించారు. సరికొత్త థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా ఈనెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ నేపథ్యంలో దర్శకుడు నీలకంఠ మీడియాతో ముచ్చటించారు.

'ఫేట్ (విధి) అనే కాన్సెప్ట్‌తో ఓ వందమందిని ఓ సర్కిల్‌లోకి తీసుకొచ్చి.. ఎట్లా వారి జీవితాలను అల్లకల్లోలం చేసిందని



నీలకంఠ

మెయిన్ థీమ్.. ఇది రొమాంటిక్, క్రైమ్ థ్రిల్లర్ కాదు. ఇన్వెస్టిగేషనల్ ట్రైప్‌లో కాకుండా.. ఎమోషనల్ థ్రిల్లర్‌గా రన్ చేశాం. ఇందులో సాయిరోనక్ ఫొటో గ్రాఫర్‌గా కనిపిస్తాడు. అన్ హ్యూమన్ సర్కిల్‌లోకి అతన్ని ఎలా లాగబడ్డాడు? అక్కడి నుంచి కథ రివీల్ అవుతుంది. రొమాంటిక్ యాంగిల్ కూడా జత చేశాం. ముగ్గురు హీరోయిన్లు ఇంపార్టెంట్ రోల్స్ ప్లే చేశారు. నా గత సినిమాల్లో మాదిరే హీరోయిన్స్‌కు ఈ మూవీలో కూడా ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాను. బాబా భాస్కర్ క్యారెక్టర్ ఎవరూ ఊహించని విధంగా ఉంటుంది. ఫస్ట్ టైమ్ ఓ కీలక పాత్రలో నటించారు. నేను కాన్సెప్ట్ మీదే ఎక్కువగా వర్క్ చేస్తా. కుదిరితే త్వరలో స్టార్ హీరోలతో కూడా సినిమాలు చేస్తా. ఈ సినిమాలో కాన్సెప్ట్‌తోపాటు కమర్షియల్ ఎలిమెంట్స్‌ను కూడా చూపించాం' అని అన్నారు.

ప్రేక్షకులను బాగా నవ్వించే సినిమా

శ్రీసింహా కోడూరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'భాగ్ సాలే'. నేహా సోలంకి నాయిక. ప్రణీత్ బ్రాహ్మండ పల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా ఈ సినిమా తెరకెక్కింది. ఈ చిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ నిర్మాతగా, బిగ్ బెన్, సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కళ్యాణ్ సింగనమల నిర్మించారు.

ఈనెల 7న ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత అర్జున్ దాస్యన్ మాట్లాడుతూ, 'మా



అర్జున్ దాస్యన్

చిత్రాన్ని సురేష్ డిస్ట్రిబ్యూషన్ వాళ్లు విడుదల చేస్తున్నారు. మంచి క్రైమ్ కామెడీ స్టోరీని తీశాం. ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని భావిస్తున్నాం. ప్రణీత్ కథ చెప్పినప్పుడు చాలా బాగా అనిపించింది. కానీ భయం కూడా వేసింది. ఆయన చెప్పింది తీయగలుగుతాడా లేదా అని. ఫస్ట్ కాపీ చూసిన తరువాత నేను అనుకున్న దానికంటే పది రెట్లు బాగాతీశాడు. హీరో శ్రీసింహాకు ఈ జోనర్ బాగా సెట్ అవుతుంది. ఆయన 'మత్తువదలరా' మాదిరిగానే ఈ సినిమా కూడా హిట్ ఖాయం. ఇందులో హీరో పేరు అర్జున్. సులభంగా ఎదగాలనే అనుకునే కుర్రాడు. ఈ క్రమంలో మోసాలు చేయడం.. ఎదురయ్యే సమస్యలపై హీరో పాత్ర ఉంటుంది. ఓ రింగ్ ఈ సినిమాలో కీ రోల్ ప్లే చేస్తుంది. ఇటీవల 'ది వరల్డ్ ఆఫ్ భాగ్ సాలే' పేరుతో ఒక యానిమేషన్ వీడియో విడుదల చేశాం. దీనికి సిద్దూ జొన్నలగడ్డ వాయిస్ అందించారు. ఈ వీడియోకు మంచి రెస్పాన్స్ వచ్చింది. కాల భైరవ అద్భుతమైన సంగీతం అందించారు' అని చెప్పారు.


ఎవరూ గెస్ చేయలేరు



అర్జున్ సర్జా, రాధిక కుమారస్వామి, జె.డి.చక్రవర్తి, ఫైజల్ ఖాన్ కీలక పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'ఇద్దరు'. ఎఫ్ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డి.ఎస్.రెడ్డి సమర్పణలో ఫర్హీన్ ఫాతిమా నిర్మిస్తున్నారు.

ఎస్.ఎస్ సమీర్ దర్శకుడు. ఈ నెల 7న విడుదల కానున్న ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ప్రసన్నకుమార్, తీన్మార్ మల్లనతోపాటు చిత్ర బృందం ఈ వేడుకలో పాల్గొని సినిమా సక్సెస్ కావాలని ఆకాంక్షించారు. దర్శకుడు ఎస్.ఎస్ సమీర్ మాట్లాడుతూ, 'ప్రెజెంట్ జనరేషన్‌కు బాగా కనెక్ట్ అయ్యే చిత్రమిది. అర్జున్, జె.డి.చక్రవర్తి ఈ కథకు యాప్ట్ అయ్యారు. యాక్షన్‌తోపాటు చక్కని వినోదాన్ని పంచే సినిమా ఇది. నిర్మాత సహకారం మరువలేనిది' అని అన్నారు. 'సినిమాలో హీరో ఎవరు, విలన్ ఎవరు అనేది చివరి వరకూ గెస్ చేయలేరు. క్లైమాక్స్ సినిమాకు హైలైట్ అవుతోంది. మంచి టాక్‌తో హిట్ అవుతుందని ఆశిస్తున్నాం' అని నిర్మాత చెప్పారు. నటుడు సమీర్ మాట్లాడుతూ, 'దర్శకుడు మంచి కాన్సెప్ట్‌తో ఈ సినిమా చేశారు. అవుట్‌పుట్ చూసిన అందరూ సినిమా హిట్ అని అంటున్నారు' అని తెలిపారు.

ప్రేమలో కొత్త కోణం..



ఆర్యన్‌గౌరా, మిస్టీ చక్రవర్తి

లవ్ స్టోరీల్లో డిఫరెంట్ యాంగిల్ తీసుకుని సరికొత్త ప్రేమకథా చిత్రంగా 'ఓ సాథియా' సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. నేటితరం ఆడియన్స్ కనెక్ట్ అయ్యే సన్నివేశాలతో ఈ చిత్రాన్ని తన్వికా-జశ్వికా క్రియేషన్స్ పతాకంపై రూపొందిస్తున్నారు. ఆర్యన్‌గౌరా, మిస్టీ చక్రవర్తి జంటగా నటిస్తున్నారు. ఈ మూవీతో దివ్య భావన దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. చందన కట్టా, సుభాష్ కట్టా నిర్మిస్తున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ బోర్డ్ నుంచి క్లీన్ యూ సర్టిఫికెట్ పొందింది.

ఈ సినిమా చూసిన సెన్సార్ సభ్యులు చిత్ర యూనిట్‌ని ప్రత్యేకంగా అభినందించారు. చిత్రంలోని సన్నివేశాలపై పాజిటివ్ ఫీడ్ బ్యాక్ ఇస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. అలాగే ఈ సినిమా ప్రమోషన్స్ జోష్‌లో నటులు ఆలీ ఇంటరాక్ట్ కావడం, లెజెండరీ రైటర్ విజయేంద్ర ప్రసాద్ ఇంటర్వ్యూ చేయడంలాంటి అంశాలు ఈ సినిమాపై అంచనాలు పెంచాయి. చిన్న సినిమా అయినా పెద్ద బ్యాక్‌అప్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ మూవీ విడుదల కాబోతోంది. పలు సూపర్ హిట్ చిత్రాలను రిలీజ్ చేసిన యుఎఫ్ఓ మూవీస్ సంస్థ ఈ చిత్రాన్ని ఈనెల 7న గ్రాండ్‌గా విడుదల చేయబోతోంది. ప్రతి వ్యక్తి జీవితంలో మధుర జ్ఞాపకంగా నిలిచే ఫస్ట్ లవ్ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది.

3 కోట్ల వ్యూస్..

బ్యాక్ టూ బ్యాక్ చార్ట్ బస్టర్స్ హిట్ సాంగ్స్ అందిస్తూ టాలీవుడ్‌లో సంగీత దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు శేఖర్ చంద్ర. తాజాగా సందీప్ కిషన్ నటిస్తున్న 'ఊరు పేరు భైరవకోన' సినిమా కోసం ఆయన కంపోజ్ చేసిన 'నిజమే నే చెబుతున్నా' లవ్ సాంగ్ యూ ట్యూబ్‌లో 30 మిలియన్ వ్యూస్ క్రాస్ చేసి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. అలాగే ఇన్స్టాలో రీల్స్‌తో ట్రెండింగ్‌లో ఉంది. శేఖర్ చంద్ర స్వరపరిచిన ఈ పాటకి శ్రీమణి సాహిత్యం అందించగా, సిద్ శ్రీరామ్ పాడారు. శేఖర్ చంద్ర, సిద్ శ్రీరామ్ కాంబినేషన్‌లో ఇప్పటికే 'బాగుంటుంది నువ్వు నవ్వితే', 'ప్రియతమా ప్రియతమా', 'మనసు దారి తప్పేనే' వంటి సూపర్ హిట్ సాంగ్స్ వచ్చాయి. వీరిద్దరి కాంబోలో వచ్చిన నాలుగవ సాంగ్ ఇది.

ఈ సందర్భంగా శేఖర్ చంద్ర మాట్లాడుతూ, 'నిజమే చెబుతున్నా' సాంగ్ ఇంత సక్సెస్ అవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఈ సాంగ్‌ని ఓన్ చేసుకుంటూ రీల్స్ చేస్తున్న అందరికీ థ్యాంక్స్. రిలీజయ్యాక చాలా మెస్సేజెస్ వచ్చాయి. ఇంకా వస్తూనే ఉన్నాయి. ఈ సందర్భంగా దర్శకుడు వి.ఐ. ఆనంద్‌కి కృతజ్ఞతలు. ఆయనతో నాకు ఇది రెండో సినిమా. మా కాంబోలో ఇంకా మరిన్ని మంచి పాటలు వస్తాయి. అలాగే హీరో సందీప్ కిషన్‌కి, నిర్మాతలకు ధన్యవాదాలు. సిద్ శ్రీరామ్ పాడిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. మా కాంబోలో మరిన్ని సాంగ్స్ రానున్నాయి.మూవీ రిలీజయ్యాక ఈ పాట ఇంకా ఎక్కువ రీచ్ అవుతుందని నమ్ముతున్నాను' అని అన్నారు.



శేఖర్ చంద్ర

విత్తు.. వి'పత్తి'

- వర్షాలు కురవకపోవడంతో మొలకెత్తని గింజలు
- ఏ ఒక్కచోటా నమోదు కాని కనీస వర్షపాతం
- 60 మి.మీ వాన కురిస్తేనే పత్తి మొలకలు
- పెట్టుబడులు పెట్టి దిక్కుతోచని స్థితిలో రైతులు

పులకపోస్తూ.. నీటి తడులిస్తూ.. తంటాలు



భూమిలో మొలకెత్తకుండా ఉన్న పత్తి గింజలు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో అత్యధిక విస్తీర్ణంలో సాగయ్యే పంటల్లో వరి తర్వాత స్థానం పత్తిదే. వర్షాధార పంటైన పత్తి బెట్ట తల్లడిల్లుతోంది. గతేడాది అధిక వర్షాలతో పత్తి దెబ్బతినగా ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులతో మొలకలు రాక విలవిలలాడుతోంది. పులకపోసి కొందరు, నీటి తడులిస్తూ మరికొందరు పత్తిని కాపాడుకునేందుకు పడుతున్న తంటాలు వర్ణనాతీతం. రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల ఎకరాలకు పైగా సాగయ్యే పత్తి ఈ ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 4 లక్షల ఎకరాల్లో సేద్యం చేయవచ్చని వ్యవసాయశాఖ అంచనా వేసింది. దీనిలో ఇప్పటి వరకు సగం విస్తీర్ణంలో పత్తి గింజలు నాటారు. కానీ వర్షాలు పూర్తిగా ముఖం చాటేయడంతో గింజలు నాటిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. 60 మి.మీ వర్షం కురిస్తేనే పత్తి గింజలు మొలకెత్తుతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కానీ రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్కచోటా గింజలు మొలకెత్తే స్థాయిలో వానలు కురవలేదు. వర్షాభావ పరిస్థితులపై ఆదివారం సీఎం కేసీఆర్ వ్యవసాయ అధికారులతో జరిపిన సమావేశంలో ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పరిస్థితులకు తట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు.

గతేడాది అతివృష్టి.. ఈ సంవత్సరం అనావృష్టి..

ఖమ్మం జిల్లాలో గతేడాది 2.26 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 60వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో గింజలు నాటారు. జూన్‌లో జిల్లా సాధారణ వర్షపాతం 105.2 మి.మీ నమోదు కావాల్సి ఉండగా గతేడాది 121.4 మి.మీ వర్షం కురిసింది. కురవాల్సిన దానికన్నా 15.4 మి.మీ అధికంగానే కురిసింది. పలు ప్రాంతాల్లో 60 మి.మీ మించి వర్షపాతం నమోదవడంతో నేలల్లో నాటిన గింజలు అధిక తేమతో కుళ్లిపోయాయి. ఇక ఈ ఏడాదికి వచ్చేసరికి జూన్‌లో 49.5 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. అంటే సాధారణ వర్షపాతం కన్నా 52.0 మి.మీ వర్షపాతం తక్కువగా కురిసింది. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి పరిస్థితులే ఉన్నట్టు వాతావరణశాఖ నివేదికలు చెబుతున్నాయి.

ఎకరానికి రూ.7వేలకు పైగా నష్టం..

పత్తి గింజలు ఇప్పటికే వేసి అవి మొలకెత్తని రైతులు ఎకరానికి రూ.7వేలకు పైగా నష్టపోతున్నట్టు చెబుతున్నారు. ఎకరానికి దున్నుడు కూళ్లు రూ.5వేలు, పత్తి గింజల ప్యాకెట్లు ఎకరానికి రెండు చొప్పున రూ.1,700, గింజలు నాటు కూళ్ల ఇద్దరికి రూ.500 ఇలా ఎకరంలో గింజలు మొలకెత్తకుంటే రూ.7వేలకు పైగా నష్టం వాటిల్లుతుంది. నీటి వసతి ఉన్న రైతులు తడులు ఇస్తున్నారు.

లేని రైతులు కొందరు పులకబోస్తున్నారు. సరిపడా పదునుకాక నష్టపోతున్నారు. ఇద్దరు మనుషులను పెట్టి నీరు పోయిస్తే రూ.500 ఖర్చు వస్తుంది. కొందరు ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చిపోస్తున్నారు. ఒక్కో ట్యాంకర్‌కు రూ.2,000 వెచ్చిస్తున్నారు. కానీ ఇవన్నీ వృథా ప్రయత్నాలేనని.. నీటి వసతి ఉంటే ఇబ్బంది లేదు కానీ, లేదంటే ఇలాంటి బెట్ట పరిస్థితుల్లో పత్తి గింజలు నాటకపోవడమే ఉత్తమమని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

60 మి.మీ వర్షం కురిస్తేనే నాటాలి..

మరో 15 రోజుల వరకు పత్తి గింజలు నాటుకోవచ్చు. ఆలోగా సరిపడా వర్షం రాకపోతే ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడమే మంచిది. ఒకటి, రెండు తేలికపాటి వర్షాలు కురవగానే తొందరపడి పత్తి గింజలు నాటొద్దు. 60మి.మీ వర్షం ఉంటేనే పత్తి గింజలు మొలకెత్తుతాయి. పులకపోస్తే గింజ మొలకెత్తడానికి సరిపడా పదును ఉండదు. గింజల విషయంలో ఒకటే రకం కాకుండా రెండు, మూడు రకాలు నాటితే ఉత్తమం. వర్షాధారంగా సాగు చేస్తే త్వరగా పూతకొచ్చేవి, నీటి వసతైతే మధ్యస్థంగా, ఆలస్యంగా పూత, కాతకు వచ్చే రకాలను ఎంచుకోవాలి. బీటీ విత్తనాలైతే 3-2 లేదా 4-2 అడుగుల అచ్చులు చేయాలి. తేలిక నేలల్లో అధిక సాంద్రత పత్తిని 10-5 సెం.మీ దూరంలో నాటాలి. పత్తి గింజలు విత్తిన 48 గంటల్లో తేమ ఉన్నప్పుడు పెండిమిథాలిన్ ఎకరానికి 1.2 గ్రాములు పిచికారీ చేయాలి.



- డాక్టర్ జే. హేమంత్‌కుమార్, వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్.

రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ నీరజకు అరుదైన గుర్తింపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం వీసీ డాక్టర్ నీరజా ప్రభాకర్‌కు అరుదైన గుర్తింపు లభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని వేదగిరిలోని భారతీయ ఆయిల్‌పామ్ పరిశోధన సంస్థ రీసెర్చ్ అడ్వైజరీ కమిటీకి చైర్మెన్‌గా కేంద్ర వ్యవసాయ పరిశోధన మండలి నియమించింది. ఈ సందర్భంగా నీరజా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలమైందని పేర్కొన్నారు.

ప్రాజెక్టుల వల్ల పెరిగిన సాగునీరు అందుబాటులో ఉన్నదున ఆయిల్‌పామ్ సాగు చేయాలని రైతులను కోరారు.

భూస్వామ్య పాలకులపై తిరగబడిన దొడ్డి కొమురయ్య

శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాశ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భూస్వామ్య పాలకులపై దొడ్డి కొమురయ్య తిరగబడ్డారని శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాశ్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ...ఆంధ్ర మహాసభలో చురుకైన నాయకుడిగా ఎదిగిన తీరు ఆయన నాయకత్వ లక్షణానికి అద్దం పడుతున్నదని పేర్కొన్నారు. ఆయన పోరాట పటిమను గుర్తించి అనేక మంది ప్రజలు సంఘటితం అవుతున్న నేపథ్యంలో ఆనాటి రజాకార్లు స్థానికంగా ఉండే భూస్వాముల సహకారంతో ఆయన్ను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యెగ్గే మల్లేష్, బీఆర్ఎస్ఎల్పీ కార్యదర్శి రమేష్ రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహచార్యులు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో హక్కుల సాధన కోసం పోరాటం

ఏఐకేఎస్ సీనియర్ నాయకులు సారంపల్లి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని ఏఐకేఎస్ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సారంపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న భూ పోరాటాలు, ఇండ్ల స్థలాల పోరాటాలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. నేటికి తెలంగాణలో 88 వేల ఎకరాల సీలింగ్ భూములు భూస్వాముల చేతుల్లోనే ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్‌రాములులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో

దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో మరో భూ పోరాటానికి సంసిద్ధం కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సభను



మంగళవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీపీఎస్‌కే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ నాటి రజాకార్లకు మించిన వారు ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్నారని ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు తెలిపారు. ఈ క్రమంలో మతోన్మాద నియంతృత్వానికి చరమగీతం పాడాలని సూచించారు. టీపీఎస్‌కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని తెలిపారు. పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంచారని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ సభ్యులు బుచ్చి రెడ్డి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

అనిల్ అంబానీకి స్విస్‌లో నిధులు..!

పన్ను చెల్లింపుల్లో ఎగవేత

ఫెమా నిబంధనల ఉల్లంఘన

ఈడీ అధికారుల విచారణ



ముంబయి : రిలయన్స్ ఏడీఏ గ్రూపు అధినేత అనిల్ అంబానీ అక్రమంగా స్విస్ బ్యాంక్‌ల్లో సొమ్ము దాచుకున్నట్టు ఆరోపణలు వస్తోన్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం ఈడీ అధికారుల ముందు అనిల్ అంబానీ హాజరు కాగా.. మంగళవారం ఆయన సతీమణి భార్య టీనా అంబానీని అధికారులు విచారించారు. విదేశీ మారకపు చట్టాల (ఫెమా) ఉల్లంఘన ఆరోపణలపై వారిని ప్రశ్నించినట్టు ఈడీ అధికారులు తెలిపారు. స్విస్ బ్యాంక్ ఖాతాల్లో రూ.814 కోట్లు ఉండగా.. వాటికి రూ.420 కోట్లు పన్ను చెల్లించలేదంటూ 2021లో ఆదాయపు పన్ను అధికారులు నోటీసులు జారీ చేశారు. ఐటీ అధికారులు జారీ చేసిన నోటీసులను సవాలు చేస్తూ అనిల్ అంబానీ బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. అనిల్ అంబానీకి ఊరట కల్పిస్తూ ఎటువంటి బలవంతపు చర్య తీసుకోవద్దని ఆదాయపు పన్ను శాఖను ఆదేశించింది. తాజాగా, ఈ కేసులకు సంబంధించి అనిల్ అంబానీ, భార్య టీనా అంబానీలు ఇడి విచారణకు హాజరయ్యారు. ఇరువురిని వేరువేరుగా ముంబయిలోని బల్లార్డ్ ఎస్టేట్ ఏరియాలో ఉన్న ఇడి ఆఫీసు బల్లార్డ్ ఎస్టేట్ ఏరియాలో ఉన్న ఇడి కార్యాలయం విచారించింది. ఇద్దరి వాంగ్మూలాన్ని రికార్డ్ చేశారు. అనిల్‌పై ఫెమా చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని సమాచారం. ఈ వారంలో మరోమారు వారి ఇరువురు విచారణకు హాజరు కావాలని ఇడి నోటీసులు జారీ చేసింది. 2020లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అనిల్ అంబానీతో పాటు యస్ బ్యాంక్ ప్రమోటర్ రాణా కపూర్‌లపై మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసులో భాగంగా విచారణకు హాజరైన ఆయనను ఇడి ప్రశ్నలు కురిపించగా.. అనిల్ అంబానీ దంపతులపై ఇడి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారే వేచి చూడాలి.

ట్విట్టర్‌కు పోటీగా మెటా 'థ్రెడ్స్'

వాషింగ్టన్ : ట్విట్టర్‌కు పోటీగా ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా కొత్త యాప్‌ను తీసుకువస్తోంది. థ్రెడ్స్ పేరుతో దీన్ని ఆవిష్కరించనున్నట్లు రిపోర్ట్‌లు వస్తోన్నాయి. కొత్త యాప్‌ను గురువారమే అధికారికంగా అందుబాటులోకి తేనుందని సమాచారం. ట్విట్టర్ తరహా ఫీచర్లు ఇందులోనూ ఉంటాయని తెలుస్తోంది. థ్రెడ్స్ యాప్‌ను వివిధ సెలబ్రిటీలతో ప్రచారం చేయడానికి కసరత్తు మొదలయ్యిందని సమాచారం.

బంధన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్ విడుదల

ముంబయి : బంధన్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా ఒపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్ బంధన్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఫండ్‌ను విడుదల చేసింది. ఇది పెట్టుబడిదారులకు ఆర్థిక సేవల రంగంలో విస్తృతావకాశాలు కల్పిస్తుందని ఆ సంస్థ తెలిపింది. కొత్త ఫండ్ ఆఫర్ జులై 10న తెరుబడుతుందని.. జులై 24న ముగుస్తుందని తెలిపింది. పెట్టుబడి లైసెన్స్ పొందిన మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు, ఆన్‌లైన్ ఆర్థిక ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా ఈఫండ్‌ను ఎంచుకోవచ్చని పేర్కొంది.

కొత్త ఫీచర్లతో కియా సెల్టోస్ వచ్చేసింది..

న్యూఢిల్లీ : కియా ఇండియా మార్కెట్లోకి సరికొత్త ఫీచర్లతో కియా సెల్టోస్‌ను విడుదల చేసింది. దీనికి జులై14 నుంచి బుకింగ్స్‌ను తెరుస్తున్న ట్లు వెల్లడించింది. మంగళవారం నూతన సెల్టోస్‌ను కియా ఇండియా ఎండి, సిఇఒ టాక్ జిన్ పార్క్, చీఫ్ సేల్స్ అండ్ బిజినెస్ ఆఫీసర్ మ్యుంగ్ సిక్ సోన్ లాంచనంగా ఆవిష్కరించారు. ఎనిమిది రంగుల్లో దీన్ని విడుదల చేసింది. ఫేస్ లిఫ్ట్ న్యూ 1.5-లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో అందుబాటులోకి తెస్తోంది.



సెన్సెక్స్ పరుగుల హోరు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలతో నూతన రికార్డ్‌లను నమోదు చేస్తున్నాయి. మంగళవారం సెషన్‌లోనూ కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 274 పాయింట్లు లేదా 0.42 శాతం పెరిగి 65,479కి చేరింది. ఇంట్రాడేలో ఏకంగా 500 పాయింట్ల మేర పెరిగి 65,672 మార్క్‌ను తాకింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 66.45 పాయింట్లు లాభపడి 19,389 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత మదుపరుల కొనుగోళ్ల మద్దతు సూచీల లాభాలకు దోహదం చేశాయి. సెన్సెక్స్-30లో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

హోటళ్ల ఆదాయంలో 20% వృద్ధి : ఓయో

న్యూఢిల్లీ : ప్రముఖ హాస్పిటాలిటీ అగ్రిగేటర్ ఓయో ప్రారంభించిన యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లో చేరిన హోటల్ యాజమానుల ఆదాయంలో 20 శాతం వృద్ధి చోటు చేసుకుందని ఆ సంస్థ తెలిపింది. హోటళ్లను విస్తరించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా 100 కంటే ఎక్కువ మొదటి తరం హోటళ్లకు మద్దతుగా ఈ ఏడాది డిసెంబర్ ముగింపు నాటికి 1000 హెూటళ్లను జోడించనున్నన్నట్లు తెలిపింది. ఇందులో ఇప్పటికే ఓయో 30 హోటల్ యజమానులు కొత్తగా 250 హోటళ్లకు మద్దతును అందించారని పేర్కొంది. ఢిల్లీలో ఈ ప్రోగ్రామ్‌లో ఎక్కువ మంది హోటల్ యజమానులు భాగస్వామ్యం కాగా.. తర్వాత హైదరాబాద్, బెంగళూరు నిలిచాయని తెలిపింది.

పిన్‌కోడ్ యాప్‌తో కిరాణా సరుకుల ఆర్డర్

హైదరాబాద్ : ఒఎన్‌డిసి అభివృద్ధి చేసిన లోకల్ షాపింగ్ యాప్ పిన్‌కోడ్‌లో స్థానిక దుకాణాలు, రెస్టారెంట్లన్నిటి నుండి కిరాణా సరకులు, ఆహార పదార్థాలను ఆర్డర్ చేయవచ్చని తెలిపింది. తమ ఈ సేవలు హైదరాబాద్ మహానగరంలోనూ అందుబాటులోకి వచ్చాయని ఆ సంస్థ వెల్లడించింది. ప్యారడైజ్ బిర్యానీ, బెహ్రూజ్ బిర్యానీ, రాయలసీమ రుచులు, పిజ్జా హట్ లాంటి విఖ్యాత స్థానిక బ్రాండ్లు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. రిఫండ్లు, ఆకర్షణీయ డిస్కౌంట్లు, నిరంతరాయ షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని తెలిపింది.

జెఎన్ఎఎఫ్ఎయులో యుఎక్స్ సర్టిఫికెట్ ప్రోగ్రామ్

హైదరాబాద్ : జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ (జెఎన్ఎఎఫ్ఎయు), స్టార్టప్ సంస్థ డిజైన్ గురు వ్యవస్థాపకులు ప్రవీణ్ ఇందూరి రూపొందించిన యూజర్ ఎక్స్‌పీరియన్స్ (యుఎక్స్) సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌ను జెఎన్ఎఎఫ్ఎయులో అందించనున్నారు. ఇందుకోసం ఇరు సంస్థల ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. మంగళవారం మాసబ్ ట్యాంక్‌లోని జెఎన్ఎఎఫ్ఎయు క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ యూనివర్శిటీ పూర్వ విద్యార్థి అయినా ప్రవీణ్ మాట్లాడుతూ.. ఇది మూడు నెలల వారాంతపు ఆఫ్‌లైన్ కోర్సు అని తెలిపారు. ఇది హైబ్రిడ్ ప్రోగ్రామ్ అన్నారు. విద్యార్థులు, వృత్తి నిపుణులు, డిజైన్ ఔత్సాహికులు ప్రవేశం పొందవచ్చున్నారు. "ఈ కోర్సు డిజైనర్‌లను అనుభవ రూపకర్తలుగా మారుస్తుంది. యుఎక్స్ డిజైన్ అనేది మానవ సృజనాత్మకత ఉత్పత్తులను రూపొందించే ప్రక్రియ." అని జెఎన్ఎఎఫ్ఎయు వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ ఎన్ కవితా దర్యాణి రావు అన్నారు.

నీవో వెన్నుపోటుదారుడివి
కాంగ్రెస్‌కు నీతులు చెబుతావా?

కేకేపై టీపీసీసీ ఉపాధ్యక్షులు వినోద్‌రెడ్డి ఫైర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'నీవో వెన్నుపోటుదారుడివి.కాంగ్రెస్‌కు వెన్నుపోటు పోడిచావు.మా పార్టీకే నీతులు చెబుతావా?' అంటూ టీపీసీసీ ఉపాధ్యక్షులు జి వినోద్‌రెడ్డి బీఆర్ఎస్ ఎంపీ కే కేశవరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై తప్పుడు వ్యాఖ్యలు చేసిన కేశవరావు వెంటనే ఆయనకు క్షమాపణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో గాంధీభవన్‌లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాహుల్‌గాంధీని విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలని డిమాండ్ చేశారు. కేకే ప్రత్యక్ష ఎన్నికల్లో ఏనాడూ గెలవని కేశవరావును కాంగ్రెస్ మంత్రిగా, ఎంపీగా చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సాగు చట్టాలకు పూర్తిగా మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్...ఆ తర్వాత వాటిని వ్యతిరేకించిందని గుర్తు చేశారు. బుధవారం నుంచి రాష్ట్రంలో యువ పోరాట యాత్ర కొనసాగనుందని పేర్కొన్నారు.

కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరాకైనా నీళ్లించ్చారా? అయోధ్యరెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టు గురించి గొప్పలు చెప్పుతున్న సీఎం కేసీఆర్... దాని ద్వారా ఒక్క ఎకరాకైనా నీళ్లించ్చారా? అని టీపీసీసీ అధికార ప్రతినిధి అయోధ్యరెడ్డి సీఎంకేసీఆర్‌ను ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటయ్యేనాటికి రాష్ట్రంలో 19.3 లక్షల విద్యుత్ కనెక్షన్‌లు ఉంటే.. ఇప్పుడు 27.49 లక్షల కనెక్షన్లకు పెరిగాయన్నారు. నిజంగా కాళేశ్వరం ఉపయోగపడితే రైతులు బోర్లు వేసుకోవాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు.

2009-14లో తెలంగాణ భవన్‌కు టెలిఫోన్ బిల్ చెల్లించకపోతే కనెక్షన్లు కట్ చేశారనీ, ఉద్యోగులకు జీతాలు ఇయ్యక నిరసనలు తెలిపారని గుర్తు చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ రూ. 1200 కోట్ల ఆస్తులెలా వచ్చాయని చెప్పారు. కాళేశ్వరం సీఎం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం అని చెబుతున్న బీజేపీ నేతలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఆ ప్రాజెక్టు అవినీతిపై ఆధారాలతోసహా కేంద్రానికి ఇచ్చినా చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు.

ఓర్వలేకనే రాహుల్‌పై విమర్శలు: బొజ్జ సంధ్యా రెడ్డి

దేశంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి బొజ్జ సంధ్యారెడ్డి చెప్పారు. రాహుల్‌గాంధీ గురించి మాట్లాడే అర్హత మంత్రి హరీశ్‌రావుకు లేదన్నారు. రాహుల్ కుటుంబం త్యాగాల కుటుంబం అని గుర్తు చేశారు.

ఆరోగ్యంగానే ఉన్నా..: ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

తాను ఆరోగ్యంగానే ఉన్నాననీ, అందుకు సంబంధించి వస్తున్న వార్తలన్నీ అవాస్తవమని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. తన ఆరోగ్యంపై ఆర్టీవీ ఛానల్ తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇప్పటికే బంజారాహిల్స్ పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. రేటింగ్స్ కోసం ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తూ...జనాన్ని ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.

బడిబాటలో ఆర్భాటమే తప్ప ఆచరణ లేదు : చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడిబాటలో ఆర్భాటమే తప్ప ఆచరణ లేదని టీపీసీసీ ఉపాధ్యక్షులు చామలకిరణ్‌కుమార్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో అధికార ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, గౌరీ సతీష్, కృష్ణ తేజ, సంధ్యారెడ్డి, వచన్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్లు పెరిగాయని చెప్పారు. చాలా పాఠశాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేరని చెప్పారు. ప్రయివేటు విద్యా సంస్థలకు ప్రభుత్వం మద్దతు ఇస్తోందన్నారు. హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖలో 40వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

కేసీఆర్ అహంకారాన్ని దించడం
బీజేపీతోనే సాధ్యం

బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి ధన్యవాదాలు : ఈటల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేసీఆర్ అహంకారాన్ని దించడం బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ తెలంగాణ ఎన్నికల వ్యవహారాల కమిటీ చైర్మెన్ ఈటల రాజేందర్ అన్నారు. తనకు ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించిన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, అధ్యక్షులు జేపీ నడ్డా, తరుణ్‌చుగ్, సునీల్ బన్సల్, బండి సంజయ్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజల అంతరంగం, కేసీఆర్ ఎత్తుగడలు, లోపాలు తెలిసిన వ్యక్తిననీ, రాష్ట్రంలో బీజేపీ బలోపేతం కోసం కృషి చేస్తానని చెప్పారు. పార్టీలో నేతల మధ్య విబేధాలు లేవని చెప్పారు. తాను నేతలందర్నీ కలుపుకుని ముందుకు సాగుతామని చెప్పారు.

కిషన్‌రెడ్డి అందరికీ అమోదయోగ్యమైన నేత :ఎంపీ అర్వింద్

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అందరికీ అమోదయోగ్యమైన నేత అని ఎంపీ డి.అర్వింద్ అన్నారు. బండి అగ్రెసివ్ నాయకుడనీ, ఆయన నేతృత్వంలో పార్టీ వేగంగా ముందుకెళ్లిందని చెప్పారు. తమ మధ్య విభేదాలు లేవనీ, కలిసి పనిచేస్తామని చెప్పారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో గ్రూప్ తగాదాలు లేకుండా సమన్వయం చేసుకుంటామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య అవగాహన అనేది ప్రచారం మాత్రమే అని కొట్టిపడేశారు. కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి కాంగ్రెస్ నేతలను కలవడంలో తప్పేముందని ప్రశ్నించారు. తాను కూడా ఢిల్లీలో అనేక మంది కాంగ్రెస్ నేతలను కలుస్తుంటానని తెలిపారు. అంతమాత్రనా పార్టీ మారిపోతున్నట్టా? అని ప్రశ్నించారు. పార్టీకి అధ్యక్షుడిగా విస్తృత సేవలందించిన బండి సంజయ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కవిత లిక్కర్ కేసు గురించి మీడియా అడగ్గా...కవిత అంటే ఎందుకంత కోపం? అని ఎదురు ప్రశ్నించారు.

సెంథిల్ బాలాజీ అరెస్టు చట్టబద్ధతపై
చీలిన మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు

చెన్నై : మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ భార్య వేసిన హెబియస్ కార్పస్ పిటిషన్ (హెచ్‌సిపి)పై మద్రాసు హైకోర్టు మంగళవారం విభజన తీర్పునిచ్చింది. గత నెల 14న ఇడి అధికారులు మంత్రిని అరెస్టు చేశారు. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీ కింద ఆయన ప్రైవేట్ ఆస్పత్రిలో వున్నారు. మంత్రి సతీమణి వేసిన పిటిషన్‌ను విచారణకు అనుమతించాలని న్యాయమూర్తుల్లో ఒకరైన జస్టిస్ జె.నిషా బాను పేర్కొన్నారు. మంత్రిని అరెస్టు చేయడానికి ముందు అనుసరించాల్సిన చట్టపరమైన పద్ధతులు అనుసరించడంలో ఇడి విఫలమైనందున వెంటనే ఆయనను విడుదల చేయాలంటూ జూన్ 14నే సెషన్స్ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసినా ఇప్పటివరకు జ్యుడీషియల్ రిమాండ్‌లోనే వుంచినందున ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టవచ్చని పేర్కొన్నారు. సెషన్ న్యాయమూర్తి ఆదేశాల కారణంగా మంత్రిని కస్టడీలో ఇంటరాగేట్ చేయడానికి ఇడికి అధికారం లేదని న్యాయమూర్తి బాను పేర్కొన్నారు.

ఇక మరోవైపు జస్టిస్ డి.భారత చక్రవర్తి మాట్లాడుతూ, హెబియస్ కార్పస్ పిటిషన్‌తో విభేదించి తోసిపుచ్చారు. దీనిపై విచారణ చేపట్టలేమన్నారు. సంపూర్ణ చట్టవిరుద్ధమైన కేసుల్లో లేదా పూర్తిగా మనస్సు పెట్టకపోవడం లేదా వారి పరిధిలో లేకపోవడం లేదా ప్రాథమిక హక్కులు పూర్తిగా ఉల్లంఘించబడిన కేసుల్లో మినహా హెచ్‌సిపి విచారణయోగ్యం కాదని జస్టిస్ చక్రవర్తి పేర్కొన్నారు. ప్రస్తుత విషయంలో, అసాధారణ అధికారాలను వినియోగించడానికి గానూ పిటిషనర్ పైన పేర్కొన్నటువంటి ఏ ఒక్క కారణాన్ని కోర్టుకు విన్నవించలేదన్నారు. అందువల్ల ఈ పిటిషన్‌ను తోసిపుచ్చాలని పేర్కొన్నారు.



పైగా మంత్రిని ఆ రాత్రి చేర్చిన తమిళనాడు ప్రభుత్వ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నుండి కావేరీ ఆస్పత్రికి తరలించాల్సిందిగా జూన్ 15న తాను, జస్టిస్ బాను ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఒక్క నిముషం కూడా మంత్రిని విచారించలేకపోయినందున మరో పది రోజులు లేదా డిశ్చార్జ్ అయ్యే లోపు ఏది ముందు వస్తే అది కొనసాగించాలని జస్టిస్ చక్రవర్తి ఆదేశించారు. ఒకవేళ అవసరమనుకుంటే జైలు ఆస్పత్రిలో చేరాలన్నారు. ఈ నేపథ్యంలో మూడో న్యాయమూర్తి ఈ కేసును విచారించాల్సి వుంది.

ఫ్రాన్స్ సంఘటన మరువక ముందే
దక్షిణాఫ్రికాలో పోలీసుల దుశ్చర్య

కారు నుండి లాగి మరీ వ్యక్తులపై పిడిగుద్దులు

- బయటకు వచ్చిన వీడియోపై ప్రజల ఆగ్రహం

కేప్‌టౌన్ : కారును ఆపనందుకు టీనేజర్‌ను కాల్చి చంపిన ఫ్రాన్స్ పోలీసుల దుశ్చర్యను, అక్కడి ప్రజల ఆగ్రహావేశాలను ఇంకా మరువక ముందే దక్షిణాఫ్రికాలో కూడా అటువంటి ఘటనే చోటు చేసుకుంది. సివిల్ దుస్తుల్లో వచ్చిన సాయుధులైన పోలీసు అధికారులు కారు నుంచి ఓ వ్యక్తిని బయటకు లాగి, ఆ వ్యక్తి తలపై, శరీరంపై పిడిగుద్దులు గుద్దుతున్న వీడియో ఒకటి బయటకు వచ్చింది. తన్నులు తిన్న ఆ వ్యక్తి వెల్లకిలా, చలనరహితంగా పడివున్నట్టు కనిపిస్తోంది. మరో వ్యక్తిపై కూడా పోలీసు అధికారులు చేయి చేసుకోవడం ఆ వీడియోలో కనిపిస్తోంది. పోలీసులు తంతుంటే తలపై చేతులు అడ్డు పెట్టుకుని కాపాడేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యం కనిపిస్తోంది. ఈ వీడియో చూసిన దక్షిణాఫ్రికా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు కిరాతకంగా వ్యవహరించడం వల్ల ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళనలు వెలిబుచ్చారు. దక్షిణాఫ్రికా డిప్యూటీ అధ్యక్షుడు పాల్ మషటిలె భద్రతా బృందానికి చెందినవారే ఆ పోలీసు అధికారులని, ఈ ఘటన జోహాన్నెస్‌బర్గ్‌లో జరిగిందని ఆయన కార్యాలయం మంగళవారం తెలిపింది. దక్షిణాఫ్రికాలోని పోలీసు రక్షణ దళాన్ని 'బ్లూ లైట్ బ్రిగేడ్'గా పిలుస్తారు. అనవసరంగా బల ప్రయోగానికి దిగుతారనే అప్రదిష్ట వారిపై వుంది. అనవసర బల ప్రయోగాన్ని ముఖ్యంగా నిరాయుధులైన పౌరులపై బల ప్రదర్శనను ఉపాధ్యక్షుడు తీవ్రంగా అసహ్యించుకుంటారని ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ సంఘటనకు సంబంధం లేని వ్యక్తి మరో కారులో నుండి ఈ వీడియో తీసి ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ఆ సంఘటన జరిగిన వెంటనే ఆ పోలీసు అధికారులు రెండు నల్ల కారుల్లో అక్కడ నుండి వెళ్ళిపోయారు. ఆ పక్కనే రోడ్డుపై మరో వ్యక్తి పడివుండడం కూడా కనిపిస్తోంది. అయితే ఆ వ్యక్తిని కూడా తన్నారా లేదా అనేది తెలియడం లేదు. ఈ సంఘటనపై ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో జాతీయ పోలీసు ప్రతినిధి బ్రిగేడియర్ అథ్లెండా మాథె ఒక ప్రకటన చేస్తూ, సంబంధిత పోలీసు అధికారులను గుర్తించి, వారిపై అంతర్గత విచారణ జరిపి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సంఘటనలోని బాధితులను కూడా పోలీసులు గుర్తించారని చెప్పారు.



మరో మూడు ఎన్‌జీవోల ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సుల రద్దు

న్యూఢిల్లీ : తనకు గిట్టని ప్రభుత్వేతర సంస్థ (ఎన్‌జిఒ)లపై మోడీ ప్రభుత్వం ఈడి, ఐటిలతో దాడులు చేయించడంతోబాటు విదేశీ నిధుల (నియంత్రణ) చట్టం (ఎఫ్‌సిఆర్‌ఎ)ను కూడా ఒక సాధనంగా ప్రయోగిస్తున్నది. బిజెపి, ఆరెస్సెస్‌ల ఆదేశాలకు తలొగ్గని సంస్థలపై పగబట్టినట్టు వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వం తాజాగా మరో మూడు ఎన్‌జిఒల ఎఫ్‌సిఆర్‌ఎ లైసెన్సులను రద్దు చేసింది. ఇడి, సిబిఐ, ఐటిల మాదిరిగానే ఎఫ్‌సిఆర్‌ఎను కూడా మోడీ ప్రభుత్వం పెద్దయెత్తున దుర్వినియోగపరుస్తున్నదని విమర్శలొస్తున్నాయి. ఎఫ్‌సిఆర్‌ఎ లైసెన్సులు రద్దయిన,లేదా లైసెన్సు పునరుద్ధరించని ఎన్‌జిఒల జాబితా భారీగా పెరుగుతోంది. మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన 2019 తరువాత నుంచి మూడేళ్లలో 1,811 సంస్థల లైసెన్సులు రద్దయ్యాయి. మొత్తంగా గత 10 ఏళ్లలో 20,600 ఎన్‌జిఒలు ఎఫ్‌సిఆర్‌ఎ లైసెన్సులను కోల్పోయాయి.

ఢిల్లీలోని యంగ్ ఉమెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ (వైడబ్ల్యుసిఎ)తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న సిఎన్‌ఐ శిశు సంగోపన్ గృహ, ప్రోగ్రామ్ ఫర్ సోషల్ యాక్షన్ (పిఎస్‌ఎ) అనే మూడు ఎన్‌జిఓలు తమ ఎఫ్‌ఆర్‌సిఎ అనుమతులును కోల్పోయాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జూన్ చివరిలో జరిపిన సమీక్షలో వీటి అనుమతులను రద్దు చేసింది. ఈ ఎన్‌జిఓలు చిన్నారులు, మహిళలు సంక్షేమం కోసం పాటుపడడంతోబాటు, బాలికలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా పోరాడుతున్నాయి. ఎఫ్‌సిఆర్‌ఎలోని సెక్షన్ 16(1), సెక్షన్ 12(4)(బి)లను సాకుగా చూపుతూ, వీటి అనుమతులు రద్దు చేశారు. నిజానికి ఈ సెక్షన్లు తీవ్రమైనవి కావు. అనుమతుల కోసం సకాలంలో దరఖాస్తు చేయాలని ఈ సెక్షన్లు చెబుతున్నాయి. వీటిని చూపి హోం శాఖ అనుమతులు రద్దు చేసింది. అయితే తాము సకాలంలోనే దరఖాస్తులు చేసామని మూడు సంస్థలు చెబుతున్నాయి.

శాన్‌ఫ్రాన్సిస్కోలో భారత్ కాన్సులేట్‌పై దాడి
ఖండించిన అమెరికా

న్యూయార్క్ : శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ కార్యాలయాన్ని ధ్వంసం చేయడాన్ని, పైగా ఆ కార్యాలయానికి నిప్పంటించడానికి జరిగిన ప్రయత్నాన్ని అమెరికా తీవ్రంగా ఖండించింది. అమెరికాలోని విదేశీ దౌత్యవేత్తలపై లేదా దౌత్య కార్యాలయాలపై విధ్వంసం లేదా హింసకు పాల్పడడమనేది క్రిమినల్ నేరమని విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ 3వ తేదీన ట్వీట్ చేశారు. ఖలిస్తాన్ మద్దతుదారులు ఈ నెల 2వ తేదీన ట్విటర్‌లో ఈ వీడియో పోస్ట్ చేశారు. కెనడాలోని భారత దౌత్యవేత్తలను బెదిరిస్తూ ఖలిస్తాన్ పోస్టర్లు వెలియడంతో కెనడా హై కమిషనర్‌కు విదేశాంగ మంత్రిత్వ శాఖ సమన్లు పంపింది. "హింస హింసను పుట్టిస్తుంది అన్న మాటలతో వున్న ఆ వీడియోలో కెనడాకి చెందిన ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్ (కెటిఎఫ్) చీఫ్ హర్‌దీప్ సింగ్ నిజార్ మృతికి సంబంధించిన వ్యాసాలను కూడా ప్రదర్శించారు. గత నెల్లోనే కెనడాలో గురుద్వారా వెలుపల నిజార్‌ను కాల్చి చంపారు. ఆదివారం తెల్లవారు జామున 1.30-2.30గంటల మధ్య భారత కాన్సులేట్ కార్యాలయానికి నిప్పంటించారని అమెరికాలో దక్షిణాసియా బ్రాడ్‌కాస్ట్ టివి నెట్‌వర్క్‌కి చెందిన దియా టివి పేర్కొంది. వెంటనే శాన్‌ఫ్రాన్సిస్కో అధికారులు మంటలను ఆర్పివేశారని, ఎవరూ గాయపడలేదని, నష్టం పరిమితంగానే వుందని తెలిపారు.

సమైక్యతతోనే సవాళ్ళను ఎదుర్కొనగలం !

షాంఘై సదస్సును ప్రారంభిస్తూ ప్రధాని మోడీ పిలుపు

- తీవ్రవాదానికి మద్దతిచ్చే దేశాలను విమర్శించడంలో వెనుకాడరాదని వ్యాఖ్య



న్యూఢిల్లీ : ప్రపంచంలోని అన్ని దేశాలకు ఆహారం, ఇంధనం, ఎరువుల సంక్షోభమనేది పెద్ద సవాలుగా మారిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అలాగే అనేక వివాదాలు, ఉద్రిక్తతలు, అంటువ్యాధులతో దేశాలన్నీ సతమతమవుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమైక్యంగా కృషి జరగాల్సి వుందని మోడీ పేర్కొన్నారు.

షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) వీడియో సమావేశాన్ని మంగళవారం ప్రారంభిస్తూ మోడీ ప్రారంభోపన్యాసం చేశారు. కొన్ని దేశాలు తమ విధాన ఆయుధంగా సరిహద్దు ఆవలి తీవ్రవాదాన్ని ఉపయోగిస్తున్నాయని, అటువంటి వారిని విమర్శించడంలో ఎస్‌సిఓ వెనుకాడరాదని పేర్కొన్నారు. తీవ్రవాదాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొనడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని అన్నారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వింటుండగానే మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇతర నేతలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతికి తీవ్రవాదమనేది ఒక ముప్పుగా మారిందని మోడీ పేర్కొన్నారు. తీవ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చబడుతున్నాయని, ఈ సమస్యను ఎదుర్కొనడానికి పరస్పర సహకారాన్ని విస్తరించాలని పిలుపిచ్చారు. "ఏ రూపంలో నైనా లేదా ఏ వ్యక్తీకరణలోనైనా తీవ్రవాదం వుండొచ్చునని, ఆ తీవ్రవాదానికి వ్యతిరేకంగా మనం పోరాడాల్సి వుందని మోడీ పేర్కొన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌కి సంబంధించి భారత్ ఆందోళనలు, ఆకాంక్షలు చాలా ఎస్‌సిఓ దేశాల మాదిరిగానే వున్నాయని అన్నారు.

శాంతికి, అభివృద్ధికి కీలక వేదిక

యురేసియా అభివృద్ధికి, శాంతికి, సంక్షేమానికి కీలకమైన వేదికగా ఎస్‌సిఓ ఆవిర్భవించిందని ప్రధాని పేర్కొన్నారు. ఈ ప్రాంతం (యురేసియా)తో భారత్‌కు గల వేలాది ఏళ్ల నాటి సాంస్కృతిక, ప్రజా సంబంధాలు మన భాగస్వామ్య వారసత్వానికి సజీవ సాక్ష్యంగా వున్నాయన్నారు. మన బహుముఖ సహకారాన్ని మరింత కొత్త ఎత్తులకు తీసుకెళ్ళేందుకు ఎస్‌సిఓ అధ్యక్షురాలిగా భారత్ నిలకడగా కృషి చేస్తుందని మోడీ చెప్పారు. ఎస్‌సిఓలో సంస్కరణలు తీసుకురావాలని, ఆధునీకరించాలన్న ప్రతిపాదనకు భారత్ మద్దతిస్తుందని చెప్పారు. ఇరాన్ కొత్త సభ్యురాలిగా ఎస్‌సిఓ కుటుంబంలోకి చేరుతున్నందుకు సంతోషంగా వుందన్నారు.

భారత్, చైనా, రష్యా, పాకిస్తాన్, కజకస్తాన్, కిర్గిస్తాన్, తజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్‌లు సభ్య దేశాలుగా గల ఎస్‌సిఓ ప్రభావవంతమైన ఆర్థిక, భద్రతా విభాగంగా వుంది. అతిపెద్ద ప్రాంతీయ అంతర్జాతీయ సంస్థల్లో ఒకటిగా వుంది. గతేడాది సెప్టెంబరు 16న సమర్‌ఖండ్ సదస్సులో ఎస్‌సిఓ అధ్యక్ష బాధ్యతలను భారత్ చేపట్టింది. ఎస్‌సిఓ సంస్థలైన సెక్రటేరియట్, ఎస్‌సిఓ రాట్స్ (ప్రాంతీయ తీవ్రవాద వ్యతిరేక వ్యవస్థ) ల అధినేతలు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. 'భద్రత కలిగిన ఎస్‌సిఓ దిశగా' అన్న అంశం ఈ సదస్సు ప్రధానాంశంగా వుంది.

ముగిసిన 320ఏళ్ళ నాటి
వియన్నా దిన పత్రిక ప్రయాణం



బెర్లిన్ : ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన వార్తాపత్రికల్లో ఒకటైన, వియన్నా నుండి వెలువడే వియనర్ జీటుంగ్ దినపత్రిక మూడు శతాబ్దాలకు పైగా సాగిన ప్రయాణాన్ని ముగిస్తోంది. ఈ నెల 7వ తేదీ నుండి రోజువారీ ముద్రణను నిలిపివేస్తోంది. 1703 ఆగస్టు 8న మొదటిసారిగా ఈ పత్రిక వెలువడింది. వినెరిస్చెస్ డైరియం పేరుతో మొదటిసారిగా ఈ పత్రిక ప్రచురితమైంది. ఎలాంటి కవితాత్మక భాషను ఉపయోగించకుండానే సరళంగా వార్తలను ఇవ్వడం ఆరంభించింది. "320ఏళ్ళు, 12మంది అధ్యక్షులు, 10మంది చక్రవర్తులు, రెండు రిపబ్లిక్‌లు, ఒక వార్తాపత్రిక" అని తుది ప్రింట్ ఎడిషన్‌లోని మొదటి పేజీ పేర్కొంది. ఆస్ట్రియన్ ప్రభుత్వానికి చెందిన ఈ పత్రిక సంపాదకీయ బాధ్యతల పరంగా స్వతంత్రంగా వ్యవహరించేది. ప్రింట్ ఎడిషన్‌లో కమర్షియల్ రిజిస్ట్రీకి మార్పులను ప్రచురించేందుకు కంపెనీలు చెల్లించాల్సిన అవసరాన్ని ఇటీవల ఒక చట్టంలో తొలగించారు. ఆ తర్వాత రెవిన్యూ బాగా తగ్గిపోవడంతో పత్రిక ఇబ్బందులు పడింది. దేశీయ, విదేశీ, సాంస్కృతిక, వాణిజ్య వార్తలను ఇస్తూ, విస్తృతంగా వ్యాసాలు ప్రచురించే ఈ పత్రిక క్వాలిటీ బాగుంటుందనే పేరు వచ్చింది. అయితే నిధుల ఇబ్బందులతో 63 ఉద్యోగాల్లో కోత పెట్టింది. మూడింట రెండు వంతుల మంది తగ్గించి సంపాదక వర్గ సిబ్బందిని 20కి పరిమితం చేసింది. అయితే ఆన్‌లైన్‌లో పత్రిక కొనసాగుతుంది. అలాగే నెలవారీ ప్రింట్ ఎడిషన్ తీసుకురావాలని భావిస్తోంది.

ఆడపిల్ల పుట్టిందని అమ్మకానికి పెట్టిన తండ్రి

- పోలీసుల చొరవతో తల్లి ఒడికి చేరిన చిన్నారి



నవతెలంగాణ- వెల్గటూర్

మూడోసారీ ఆడపిల్ల పుట్టిందనే కోపం, డబ్బుపై ఉన్న దురాశతో కన్నతండ్రే పసికందును విక్రయించాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో మంగళవారం వెలుగుజూసింది. వివరాల్లోకి వెళితే.. గుల్లకోట గ్రామానికి చెందిన జంగిలి జ్యోతి, లక్ష్మణ్ దంపతులకు మూడు నెలల కిందట మూడో సంతానంగా ఆడపిల్ల జన్మించింది. అప్పటికే వీరికి ఇద్దరు ఆడపిల్లలున్నారు. లక్ష్మణ్‌కు ఎలాగైనా డబ్బు సంపాదించాలనే దురాశ ఉండేంది. అతడి అత్యాశకు అతని తల్లి కూడా తోడైంది. వారిద్దరు కలిసి మూడో బిడ్డను అమ్మాలని నిర్ణయించుకున్నారు. ఓ ఆస్పత్రిలో ఆర్గనైజర్‌గా పనిచేసే లక్ష్మణ్ తన మూడో కూతురిని విక్రయించేందుకు జమ్మికుంటకు చెందిన ఓ వ్యక్తితో రహస్య ఒప్పందం చేసుకున్నాడు. రోజు మాదిరిగానే జ్యోతి ఇద్దరు పిల్లలకు స్నానం చేయిస్తుండగా, మూడో బిడ్డను లక్ష్మణ్ కారులో తీసుకెళ్లిపోయాడు. గమనించిన పెద్ద కూతురు.. చెల్లిని ఎవరో తీసుకెళ్లిపోతున్నారని తల్లికి చెప్పింది. జ్యోతి బయటకు వచ్చి కారును వెంబడించే ప్రయత్నం చేయగా.. వేగంగా వెళ్లిపోయింది. అప్పటికే భర్త డబ్బు తెచ్చుకుని ఇంట్లో దాచేసుకున్నాడు. ఈ విషయం గురించి ఎవరికీ చెప్పొద్దంటూ జ్యోతిని గదిలో బంధించాడు. విషయం ఈ నోట.. ఆనోట పాకి జ్యోతి తల్లిదండ్రులకు చేరింది. దీంతో పుట్టింటి వారు జ్యోతిని తీసుకుని వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. కన్న తండ్రే చిన్నారిని విక్రయించిన విషయాన్ని పోలీసులకు తెలిపారు. తక్షణమే స్పందించి పోలీసులు పాపను కొనుగోలు చేసిన వారి నుంచి రక్షించి అదే రాత్రి జ్యోతికి అప్పగించారు. మంగళవారం భార్యాభర్తను, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు పిలిచి పోలీసులు విచారించారు. ఈ ఘటనపై ఇంకా కేసు నమోదు కాలేదని సమాచారం.

సీబీఐ ధృవీకరించినట్టు లోక్‌సభ సచివాలయం బులెటిన్ విడుదల

న్యూఢిల్లీ : వైఎస్ వివేకానంద హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అరెస్ట్‌పై లోక్‌సభ సచివాలయం స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు మంగళవారం లోక్‌సభ సచివాలయం బులెటిన్ విడుదల చేసింది. అవినాష్ అరెస్ట్ నిజమేనని ఇటీవలే సచివాలయానికి రాసిన లేఖలో సీబీఐ ధ్రువీకరించింది. దీంతో అధికారికంగా ప్రకటన వచ్చేసింది. అరెస్ట్‌కు సంబంధించిన సమాచారం సోమవారం నాడు అందినట్లు సచివాలయం బులెటిన్‌లో పేర్కొంది. అవినాష్‌ను జూన్-03న అరెస్ట్ చేసి వెంటనే విడుదల చేసినట్లు సిబిఐ లేఖలో పేర్కొందని బులెటిన్‌లో లోక్‌సభ సచివాలయం పేర్కొంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973లోని సెక్షన్‌లు 36, 41 కింద 3 జూన్ 2023న 12:15 గంటలకు కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డిని అధికారికంగా అరెస్టు చేసినట్లు సిబిఐ తెలిపిందని లోక్‌సభ సచివాలయం తెలిపింది. అంతకుముందు తెలంగాణ హైకోర్టు 31 మే 2023 నాటి ఉత్తర్వుల ప్రకారం ముందస్తు బెయిల్ మంజూరు చేసిందని, అరెస్టు చేసినట్లయితే, రూ.5 లక్షల బాండు, వ్యక్తిగత పూచీకత్తుతో బెయిల్‌పై విడుదల చేయాలని ఆదేశించిందని సీబీఐ తెలిపినట్టు పేర్కొంది. తదనుగుణంగా 03 జూన్ 2023న అరెస్టు చేసిన తరువాత, హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా అవినాష్ రెడ్డి వెంటనే అదే రోజు బెయిల్‌పై విడుదలయ్యారని సీబీఐ పేర్కొందని లోక్‌సభ సచివాలయం బులెటిన్ లో పేర్కొంది.

పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వంగవీటి

- బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పేదల హృదయాల్లో వంగవీటి మోహనరంగ చిరస్థాయిగా నిలిచిపోయారని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఏపీ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం రంగ 76వ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రంగ అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా నిలచి వారి సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారని చెప్పారు. కొన్ని దుష్ట శక్తులు ప్రజల నుంచి ఆయనకు వస్తున్న ఆదరణ, రాజకీయ ఎదుగదలను చూసి ఓర్వలేక అత్యంత పాశవికంగా హత్య చేశాయని విమర్శించారు. ఆ హత్యపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడ్డ విజయవాడ జిల్లాకు రంగా పేరు పెట్టకుండా వైసీపీ ప్రభుత్వం ఆయన్ను నిర్లక్ష్యం చేసిందన్నారు. రంగ పట్ల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరించిన తీరు వివక్షతకు నిదర్శనమని ఆరోపించారు. కేవలం ఎన్నికల సమయంలో రంగ జపం చేస్తూ కాపుల ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్న టీడీపీ, వైసీపీల కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రంగ ఆశయ సాధనకు కేసీఆర్ సారథ్యంలో కులమతాలకతీతంగా బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం కార్పొరేటర్ శేషగిరిరావు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

భూ సంస్కరణలు అమలు చేయాలి

- రైతు స్వరాజ్యవేదిక సెమినార్‌లో వక్తలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో భూసంస్కరణలు అమలు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో ఆన్‌లైన్లో మంగళవారం 'తెలంగాణ భూసమస్యలు' అనే అంశంపై చర్చా గోష్టి నిర్వహించింది. ఈ సందర్భంగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డి. నర్సింహారెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ టి. గోపాల్ రావు మాట్లాడుతూ భూముల సంస్కరణ విషయంలో దేశానికి పశ్చిమ బెంగాల్‌లో ఆదర్శంగా నిలుస్తోందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా భూ పంపిణీ జరిగింది కానీ అది ఆశించిన స్థాయిలో జరగలేదన్నారు. ఇచ్చిన భూములు ఆ పేద ప్రజల చేతుల్లో ఉన్నదీ లేనిదీ ప్రభుత్వం పర్యవేక్షణ చేయటం లేదని విమర్శించారు. ప్రభుత్వానికి ఎప్పుడు భూమి అవసరం ఉన్నా...వెంటనే అసైన్డ్ భూములు తీసుకుంటోందని విమర్శించారు. దీంతో ఆ కుటుంబాలకు జీవన భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రైతుల హక్కుల వేదిక నేత ఉష సీతాలక్ష్మి మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం అమలు చేయాలని డిమాండ్‌చేశారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి వారి భూమి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పంట రుణాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భూములను రీ సర్వే చేయాలనీ, ధరణి సమస్యలు పరిష్కరించాలని న్యాయవాది సునీల్ కోరారు. కౌలు రైతులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. 2011 భూ అధీకృత సాగుదారుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని విస్సా కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. కన్నెగంటి రవి, ఆశాలత సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

వచ్చే మూడ్రోజులు భారీ వర్షాలు!

- పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే మూడ్రోజులు భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయనీ, ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వానలు పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికను జారీ చేసింది. ఆ జాబితాలో ఆదిలాబాద్, కొమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, కామారెడ్డి, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, ములుగు, జిల్లాలున్నాయి. మంగళవారం రాత్రి 12 గంటల వరకు రాష్ట్రంలో 453 ప్రాంతాల్లో వర్షం పడింది. 18 ప్రాంతాల్లో భారీ, 200 ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. హన్మకొండ జిల్లా దామెరలో అత్యధికంగా 11.2 సెంటీమీటర్ల వాన పడింది. పెద్దపల్లి, హన్మకొండ, మంచిర్యాల్, భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్, ఖమ్మం, నిర్మల్, మహబూబాబాద్, వరంగల్, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం కురిసినట్టు తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ తెలిపింది.

సెమీకండక్టర్ల సాంకేతికత యుద్ధంలో చైనా ప్రతీకారం



బీజింగ్: సెమీకండక్టర్ల తయారీలో సాంకేతికతను అభివృద్ధి చేయ టంపై అమెరికా ప్రోత్సాహంతో తనపైన విధించిన ఆంక్షలను చైనా తట్టుకుని నిలబడటమే కాకుండా.. ఎలక్ట్రానిక్ చిప్‌ల తయారీలో ఉపయోగించే అరుదైన మౌలిక ముడిసరుకుల ఎగుమతులపై తానే నియంత్రణ విధించింది. చైనీస్ వాణిజ్య మంత్రిత్వ శాఖ విధించిన ఎగుమతి నియంత్రణలు ఆగస్టు 1వ తేదీనుంచి అమలులోకి వస్తాయి. కంప్యూటర్ చిప్స్ తయారీ లోను, సోలార్ ప్యానల్స్, అధునాతన రాడార్లలో వాడే పరికరాలవంటి అనేక ఉత్పత్తుల తయారీలోను వాడే గ్యాల్లియం, జర్మేనియం అనే అరుదైన లోహాల ఎగుమతుల పై ఈ నియంత్రణలు ఉంటాయి. జాతీయ భద్రతకు సంబంధించిన సమస్యల కారణంగా ఈ లోహాలను, వీటితో ఉత్పత్తి అయ్యే ఉత్పత్తులను ఎగుమతి చెయ్యాలంటే ఎగుమతిదారులు "ప్రత్యేక అనుమతి" తీసుకోవలసి ఉంటుందని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.

గ్యాల్లియం ఉత్పత్తిలో ప్రపంచంలో చైనాదే అగ్రస్థానం. అలాగే జర్మే నియంకు సంబంధించి చైనా ప్రధాన ఎగుమతిదారు. ఈ రెండు లోహాలను అత్యంత అవసరమైన ముడిసరుకులుగా యూరోపియన్ యూనియన్ ప్రకటించింది. అంటే ఐరోపా ఆర్థిక వ్యవస్థకు ఈ లోహాలు కీలకమైనవిగా యూరోపియన్ యూనియన్ భావిస్తున్నది. అమెరికా జియొలాజికల్ సర్వేని అనుసరించి 1987నుంచి అమెరికా గ్యాల్లియంను ఉత్పత్తి చేయలేదు. 2018-2021 మధ్యకాలంలో అమెరికా దిగుమతి చేసుకున్న గ్యాల్లియంలో 53శాతం చైనా నుంచి దిగుమతి చేసుకుంది. ఎలక్ట్రానిక్ చిప్స్ తయారీకి, కృత్రిమ మేధకు అవసరమైన సాంకేతికత ను చైనా అభివృద్ధి చేయకుండా అడ్డుకట్టవేయటానికి అమెరికా ప్రోద్బలంతో చిప్స్ తయారీకి ఉపయోగించే లితోగ్రఫీ మెషినరీని చైనాకు ఎగుమతి చేయకుండా డచ్ ప్రభుత్వం ఇటీవల ఆంక్షలు విధించింది. ఈ నేపథ్యంలో చైనా ఈ లోహాల ఎగుమతులపైన నియంత్రణలను విధించింది. డచ్ ప్రభు త్వ చర్య గర్హనీయమైనదని, అమెరికా "ప్రపంచాధిపత్యాన్ని" కొనసాగిం చటం కోసం ఇతర దేశాలపైన వత్తిడితెచ్చి ఇటువంటి పనులను చేయిస్తు న్నదని చైనా విమర్శించింది. ప్రపంచ సెమికండక్టర్ సరఫరా గొలుసులో స్థిరత్వం కొనసాగాలంటే ఎగుమతి నియంత్రణలు ఉండకూడదని చైనా హితవు పలుకుతోంది. రెండు ముడి లోహాల ఎగుమతులపై చైనా విధించిన నియంత్రణలు ఎలక్ట్రానిక్ చిప్స్ తయారీకోసం అస్తిత్వంలోవున్న సరఫరా గొలుసులో స్థిరత్వంపైన హెచ్చరికగా భావించాలి. అమెరికా, దాని మిత్రదేశాలు చైనా పైన విధించిన ఆంక్షలకు ప్రతీకారంగా చైనా అరుదైన రెండు లోహాల ఎగుమతులపై నియంత్రణలను విధించింది. అంతేకాదు అధునాతన ఎలక్ట్రానిక్ చిప్స్ తయారీలోను, వాటి తయారీకి ఉపయోగించే లితోగ్రఫీ మెషినరీ తయారీలోను ఈ మధ్యకాలంలో చైనా గణనీయమైన విజయాలను సాధించింది. దానితో చైనాపైన ఆంక్షలను విధించిన అమెరికాలోనే సెమి కండక్టర్ పరిశ్రమలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

ఉక్రెయిన్ నాటోలో చేరకుండా రష్యా అడ్డుకుంటుంది : మెద్వెదేవ్



మాస్కో: రష్యా భద్రతా సమస్యలను గౌరవించాలని నాటోను రష్యా డిమాండ్ చేస్తోందేతప్ప అమెరికా నాయకత్వంలోని సైనిక కూటమిని నిలువరించే ఉద్దేశంగానీ, సామర్థ్యంగానీ రష్యాకు లేవని మాజీ రష్యా అధ్యక్షుడు, ప్రస్తుతం రష్యన్ జాతీయ భద్రతా కౌన్సిల్ ఉపాధ్యక్షుడుగావున్న డిమిత్రీ మెద్వెదేవ్ అన్నాడు. ఉక్రెయిన్ నాటోలో చేరటం విషయంలో రష్యా అంచనాలు తారుమారై ఫిన్లాండ్, స్వీడెన్ దేశాలు నాటోలో చేరటానికి సంసిద్ధమవటానికి దారితీసిందనే వాదనను ఆదివారం ఆయన రాసిన వ్యాసంలో తిప్పికొట్టాడు. ఈ రెండు దేశాలు ఎప్పటినుంచో నాటో కూటమితో చెలిమిలో ఉన్నాయనేది అందరికీ తెలిసిందేనని మెద్వెదేవ్ రాశాడు.

గతంలో తమ దేశంలో అంతర్భాగంగా ఉండి, తమతో సరిహద్దు సమస్యలున్న దేశాలను నాటో కూటమిలోకి ఆహ్వానించవద్దని రష్యా కోరుతోంది. సాయుధ ఘర్షణలోవున్న దేశం నాటోలో చేరజాలదనే నియమం ఉన్నందున ఉక్రెయిన్‌ను నాటోలో చేరకుండా ఏవిధంగానైనా రష్యా నిరోధిస్తుందని, ఎందుకంటే ఉక్రెయిన్‌తో రష్యాకు శాశ్వత సాయుధ సంఘర్షణ ఉంటుందని ఆయన హెచ్చరించాడు. యావత్ ప్రపంచంపైన పశ్చిమ దేశాలు ఆధిపత్యాన్ని చలాయిస్తున్నాయనీ, ఈ ఆధిపత్యాన్ని నిలుపుకోవటం కోసం ఈ దేశాలు యుద్ధాలకు దిగుతున్నాయని మెద్వెదేవ్ తన వ్యాసంలో పేర్కొన్నాడు. ఈ సంఘర్షణలు దశాబ్దాలుగా కొనసాగు తాయని చెప్పటానికి ప్రవక్త కానక్కరలేదని ఆయన అన్నాడు.

హకీంపేటలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు

సీఎం, గవర్నర్ స్వాగతం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో రాష్ట్ర ద్రౌపది ముర్ముకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మంగళవారం స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ వెంట మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, చామకూర మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్, మేడ్చల్ కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్, ఎంపీ జోగినపల్లి సంతోశ్‌కుమార్, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నవీన్, శంభీపూర్ రాజు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

సెప్టెంబర్ 14న పోస్టల్ పెన్షన్ అదాలత్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పోస్టల్ శాఖలో పెన్షనర్ల సమస్యలు పరిష్కరించేందుకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెప్టెంబర్ 14న పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు ఆ శాఖ మంగళవారంనాడొక పత్రికా ప్రకటనలో పేర్కొంది. సమస్యలు ఉన్న పెన్షనర్లు ఆగస్టు 16వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు పంపాలని కోరారు. ఇతర వివరాలకు హైదరాబాద్ ఆబిడ్స్‌లోని ప్రధాన తపాలా కార్యాలయం అసిస్టెంట్ అక్కౌంట్స్ ఆఫీసర్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

రాహుల్ గాంధీపై బలవంతపు చర్యలొద్దు

జార్ఖండ్ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

రాంచీ : మోడీ ఇంటి పేరు కేసులో తదుపరి నోటీసులు ఇచ్చేవరకూ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీపై ఎలాంటి బలవంతపు చర్యలూ తీసుకోవద్దని జార్ఖండ్ హైకోర్టు మంగళవారం ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు 16కి వాయిదా వేసింది. 2018లో ప్రధానమంత్రి మోడీ ఇంటిపేరుపై, అప్పటి బిజెపి అధ్యక్షులపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై రాంచీ సివిల్ కోర్టుతో సహా, జార్ఖండ్‌లోని వివిధ కోర్టుల్లో బిజెపి నాయకులు పిటీషన్లు వేశారు. వీటిపై జార్ఖండ్ హైకోర్టు విచారణ జరుపుతోంది. ఇందులో భాగంగానే జార్ఖండ్ హైకోర్టు మంగళవారం ఈ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.

కాగా, మరోవైపు 2019 సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోడీ ఇంటి పేరుపై చేసిన వ్యాఖ్యలకు గానూ రాహుల్ గాంధీపై గుజరాత్‌లో కేసు నమోదయింది. ఈ కేసులో సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్షను కూడా విధించింది. దీంతో రాహుల్ తన లోక్‌సభ సభ్యత్వాన్ని కూడా కోల్పోయారు. సూరత్ కోర్టు తీర్పుపై గుజరాత్ హైకోర్టును రాహుల్ ఆశ్రయించారు. ప్రస్తుతం విచారణ జరుగుతోంది.

జోషిమఠ్ తరువాత.. ఉత్తరకాశీలో మరో గ్రామంలో పగుళ్లు !

ఉత్తరకాశీ : జోషిమఠ్ తరువాత ఉత్తరకాశీలో మరొక గ్రామంలో విస్తృతంగా భూమి బీటలు వారడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. మస్తారి గ్రామంలో రోడ్లకు, అనేక ఇళ్ల గోడలకు పగుళ్లు కనిపించడంతో ప్రజల్లో ఆందోళన నెలకుంది. ఈ ఏడాది ప్రారంభంలో ఉత్తరకాశీ జిల్లాలోని జోషిమఠ్‌లో భూమి బీటలు వారడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వేలాది మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం అదే రీతిలో మస్తారి గ్రామంలో పరిస్థితులు నెలకొనడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నిరంతరం కొండచరియలు విరిగిపడుతున్నా అధికారులు తమ గ్రామంపై దృష్టి పెట్టడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

నన్ను తొలగించే హక్కు 'వారికి' లేదు : జయంత్ పాటిల్

ముంబయి : తనను పదవి నుండి తొలగించే హక్కు అజిత్ పవార్ బృందానికి లేదని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) మహారాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ మంగళవారం పేర్కొన్నారు. ఎన్‌సిపి ఎమ్మెల్యేలందరూ (మొత్తం 53 మంది) ఆ పార్టీ చీఫ్ శరద్‌పవార్‌తోనే ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అజిత్ పవార్ బృందానిది "నోషనలిస్ట్" (అప్రమాణమైన) పార్టీ అని, వారికి తనను తొలగించే హక్కులేదని స్పష్టం చేశారు. వారిపై చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యేలందరూ తమతోనే ఉన్నారని, త్వరలోనే ఆ విషయం మీకు తెలుస్తుందని అజిత్‌పవార్‌నుద్దేశించి అన్నారు. జయంత్ పాటిల్ స్థానంలో మహారాష్ట్ర ఎన్‌సిపి అధ్యక్షుడిగా సునీల్ తట్కరేని అజిత్ పవార్ బృందం సోమవారం నియమించిన సంగతి తెలిసిందే. అలాగే జయంత్ పాటిల్, జితేంద్ర అవద్‌లను శాసనసభ సభ్యత్వానికి అనర్హులుగా ప్రకటించాలని మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌ను కోరింది. తమకు 40 మంది ఎన్‌సిపి ఎమ్మెల్యేల మద్దతు ఉందని అజిత్ పవార్ బృందం రాజ్‌భవన్‌కి ఓ లేఖను కూడా సమర్పించింది.

ఏక్‌నాథ్ షిండే అనర్హతపై స్పీకర్ జ్యాపం

సుప్రీంను ఆశ్రయించిన ఉద్ధవ్ థాకరే గ్రూపు

న్యూఢిల్లీ : మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై అనర్హత వేటు ప్రక్రియను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకర్ జాప్యం చేస్తున్నారంటూ ఉద్ధవ్ థాకరే గ్రూపు మంగళవారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్‌సిపి రెండుగా చీలి అజిత్ పవార్ గ్రూపు షిండే ప్రభుత్వంలో చేరిన సమయంలో థాకరే గ్రూపు ఈ పిటీషన్ వేసింది. స్పీకర్ తన రాజకీయ సంబంధాలకు అతీతంగా వ్యవహరిస్తూ, తన విధులను నిర్వహించాల్సి వుందని, కానీ ఇక్కడ స్పీకర్ నార్వేకర్ ప్రవర్తన రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ (ఫిరాయింపుల నిరోధక చట్టం) ను ఉల్లంఘిస్తోందని అని ఉద్ధవ్ థాకరే గ్రూపు తన పిటీషన్‌లో సుప్రీంకోర్టుకు తెలిపింది. 'నేరం చేసిన సభ్యులపై దాఖలు చేసిన అనర్హత పిటీషన్లను త్వరగా, గడువులోగా పరిష్కరించాలని స్పీకర్‌ను ఆదేశించాలని, లేదా ప్రత్యామ్నాయంగా అనర్హత పిటీషన్లపై సుప్రీంకోర్టే స్వయంగా నిర్ణయం తీసుకోవాలి' అని శివసేన (యుబిటి) నాయకులు సునీల్ ప్రభు దాఖలు చేసిన 406 పేజీల పిటీషన్‌లో కోరారు. ఈ సందర్భంగా 2020లో కౌషమ్ మేఘాచంద్ర సింగ్ వర్సెస్ మణిపూర్ లెజిస్లేటివ్ అసెంబ్లీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్ధవ్ గ్రూపు తరపు న్యాయవాదులు గుర్తు చేశారు. అనర్హత పిటీషన్లను దాఖలు చేసిన తేదీ నుంచి మూడు నెలలలోపు నిర్ణయించాలని అప్పట్లో తీర్పు ఇచ్చింది. అలాగే ఈ ఏడాది మే 11న థాకరే-షిండే వివాదం కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇస్తూ స్పీకర్ నార్వేకర్‌పై విశ్వాసం ఉంచిందని, అనర్హత పిటీషన్లపై స్పీకర్ సరైన నిర్ణయం తీసుకుంటారని తెలిపిందని థాకరే గ్రూపు గుర్తు చేసింది.



నీట్‌పై ఉచిత మెంటార్‌షిప్ టెస్ట్ సిరీస్

- పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్-2024)కు సిద్ధమవుతున్న రెండు తెలుగు రాష్ట్రాల్లోని బాలబాలికల కోసం ఉచిత మెంటార్‌షిప్ టెస్ట్ సిరీస్‌ను అందించనున్నట్టు మెటామైండ్ అకాడమి ప్రకటించింది. అందుకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి చామకూర మల్లారెడ్డి ఆవిష్కరించారు. జాతీయ స్థాయిలో జరిగే ఈ పరీక్షలో తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులు అధిక సంఖ్యలో విజయం సాధించాలంటే లక్ష్యంతో మొదటిసారిగా మెంటార్‌షిప్ టెస్ట్ సిరీస్ విధానాన్ని ప్రవేశపెడుతున్నామని మెటామైండ్ అకాడమి డైరెక్టర్ మనోజ్‌కుమార్ తెలిపారు. బైపీసీ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాద్‌లోని దోమల్‌గూడ వద్ద రామకృష్ణ మఠం పక్కన మెటామైండ్ అకాడమిలో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

ఎల్.రమణ తండ్రి గంగారామ్ మృతికి సీఎం సంతాపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి అయిన ఎల్.గంగారామ్(92) మృతి చెందడం పట్ల సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు సీఎంఓ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రముఖ వ్యాపార వేత్తగా జగిత్యాల వాసులకు సుపరితులైన ఎల్.జి.రాం ప్రజలకు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు.

ఐఏఎస్‌ల బదిలీలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్‌గా పనిచేస్తున్న లోకేష్‌కుమార్‌ను చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ (సీఈఓ) కార్యాలయంలో అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా నియమించారు. ఆర్థికశాఖ కార్యదర్శిగా పనిచేస్తున్న డీ రొనాల్డ్‌రాస్‌ను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సర్ఫరాజ్ అహ్మద్‌ను కూడా సీఈఓ కార్యాలయంలో జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న మహ్మద్ ముషార్రఫ్ అలీ ఫారూఖీని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ డైరెక్టర్‌గా నియమించారు.

గూడు..గోడు..!



నవతెలంగాణ- ఆదిలాబాద్
ప్రాంతీయ ప్రతినిధి, ఆసిఫాబాద్

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలు చేపట్టకపోవడం.. డబుల్ బెడ్ ఇండ్లూ పంపిణీ చేయకపోవడంతో అనేక ఏండ్ల నుంచి సొంత గూడు లేక నిరుపేదలు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం గృహలక్ష్మీ పథకంలో భాగంగా ఇంటి స్థలం ఉన్న వారికి నిర్మాణం కోసం రూ.3లక్షలు అందజేస్తామని ప్రకటించింది. ఈ నెల నుంచే దరఖాస్తులు స్వీకరిస్తామని అప్పట్లో స్పష్టం చేసింది. తాజాగా ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం కోసం ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. సొంతిళ్లు లేని నిరుపేదలను ప్రామాణికంగా తీసుకొని అందజేయాలని సంకల్పించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక్కో నియోజకవర్గానికి 3వేల ఇండ్ల చొప్పున అందజేయాలని భావిస్తోంది. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.3లక్షల చొప్పున మూడు విడతల్లో అందజేస్తామని స్పష్టం చేసింది. బేస్‌మెంట్, రూఫ్‌లెవల్, పూర్తయిన తర్వాత అందజేస్తారు. అయితే, మూడు లక్షలతో ఇంటి నిర్మాణం ఎలా సాధ్యమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు ఇవ్వాలని సీపీఐ(ఎం), తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక డిమాండ్ చేస్తున్నాయి. ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున పోరాటం చేస్తున్నాయి.

కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ

ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయకపోవడంతో లబ్దిదారులు అయోమయానికి గురవుతున్నారు. తాజాగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు వందలాది మంది నిరుపేద మహిళలు తరలివచ్చారు. అక్కడి సిబ్బంది గేట్లు మూసివేసి లోపలికి రానీయకుండా అడ్డుకోవడం చర్చనీయాంశమైంది. నాయకులు, నిరుపేదలు అక్కడే బైటాయించడంతో స్పందించిన కలెక్టర్ వారి దరఖాస్తులు తీసుకొని రసీదులు అందించారు. ప్రభుత్వం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తుందా.. ప్రజాప్రతినిధుల ద్వారా తీసుకుంటుందా అనేదానిపై అధికారవర్గాల్లోనూ స్పష్టత లేదు.

విడుదల కాని గృహలక్ష్మిపథకం మార్గదర్శకాలు

- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న లబ్దిదారులు
- స్పష్టతనివ్వని అధికారులు
- సొంతింటి నిర్మాణం కోసం నిరుపేదల ఎదురుచూపులు
- కొనసాగుతున్న తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యపోరాట వేదిక ఉద్యమం

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకం మార్గదర్శకాలు ఇంకా విడుదల లేదు. ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తామని జీఓ విడుదల చేసిన ప్రభుత్వం.. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు మాత్రం రూపొందించడం లేదు. జులైలో దరఖాస్తులు స్వీకరిస్తామని స్పష్టం చేయడంతో లబ్దిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామాల నుంచి మహిళలు పెద్దఎత్తున కలెక్టర్ కార్యాలయానికి తరలివస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఇంకా మార్గదర్శకాలు రాకపోవడంతో అధికారులు దరఖాస్తులు తీసుకోవడం లేదు. ఈ విషయం తెలియక గ్రామాల నుంచి నిరుపేదలు కలెక్టరేట్లకు వచ్చి నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల విడుదలలో జాప్యం చేయడం మూలంగా నిరుపేదలు ఇబ్బందులు పడాల్సివస్తోంది.



పూరి గుడిసెలో నివాసముంటున్నాం

మాకు సొంత ఇల్లు లేదు. పూరి గుడిసెలోనే నివాసముంటున్నాం. ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని తెలియడంతో దరఖాస్తు చేసేందుకు కలెక్టరేట్‌కు వెళ్లాను. ప్రభుత్వం మాలాంటి పేదలకు ఇల్లు కేటాయించి నీడ కల్పించాలని కోరుతున్నాం.

-పద్మ రాజవేణి,
ఖమాన, వాంకిడి మండలం

వారం రోజుల్లో మార్గదర్శకాలు : బసవేశ్వర్, గృహనిర్మాణశాఖ నోడల్ అధికారి

ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. కానీ పూర్తిస్థాయి మార్గదర్శకాలు విడుదల చేయలేదు. అక్కడ్నుంచి ఆదేశాలు రాగానే వాటి ప్రకారం దరఖాస్తుల ప్రక్రియపై చర్యలు తీసుకుంటాం. వారం రోజుల్లో మార్గదర్శకాలు వచ్చే అవకాశం ఉంది.